بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 8

సంచిక : 20-21

వార్షిక చందా 600/-రూ॥

**18-25 మే 2023 క్రీ, శ. 27 షవ్వాల్, 04 జుల్ ఖాయిద 1444 హి,ఖ.**

**18-25 హిజ్రత్ 1402 హి, శ.**


**పవిత్ర ఖుర్ఆన్ బోధనలు**

وَعَدَ اللّٰہُ الَّذِیۡنَ اٰمَنُوۡا مِنۡکُمۡ وَعَمِلُوا الصّٰلِحٰتِ لَیَسۡتَخۡلِفَنَّہُمۡ فِی الۡاَرۡضِ کَمَا اسۡتَخۡلَفَ الَّذِیۡنَ مِنۡ قَبۡلِہِمۡ

అనువాదం: మీలో విశ్వాసము నవలంభించి సత్కార్యముల చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృడ వాగ్దానము చేసి యున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధి కారులుగా (ఖలీఫా) చేసినట్లు వారిని తప్పక భూమిపై అతడు ఉత్తరాధి కారులుగా చేయును.

( అన్నూర్: 56)

**అహ్మదియ్యా వార్తలు**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

# ఖిలాఫత్ సంచిక....

**మీరు రెండవ శక్తిని చూడటము కూడ అనివార్యము. దాని రాక మీ కొరకు చాలా ఉత్తమమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయదినము వరకుండునది. నేను అల్లాహ్ వైపు నుండి శరీర అకృతి దాల్చిన ఒకదైవ శక్తిని. నా తరువాత మరి కొందరు అవతరింతురు. వారు ద్వితీయ శక్తిని ప్రదర్శింతురు.**

**సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశము:**

కనుక ఓ ప్రియులారా! ఆది నుండి అల్లాహ్ పద్ధతి ఇదే. విరోధులు రెండు అసత్యానందములను నశింపజేయుటకు అల్లాహ్ రెండు శక్తులను ప్రదర్శిస్తాడు. కావున అల్లాహ్ తన ప్రాచీన పద్ధతిని విడిచి పెట్టుట అసాధ్యము. అందువలన నేను మీ ముందు ప్రస్తావించిన విషయము గూర్చి మీరు దు:ఖించకుడు. మీ హృదయాలు కలత చెందరాడు. ఎందుకనగా మీరు రెండవ శక్తిని చూడటము కూడ అనివార్యము. దాని రాక మీ కొరకు చాలా ఉత్తమమైనది. ఎందుకనగా అది శాశ్వతమైనది. ప్రళయదినము వరకుండునది. నేను వెళ్ళు వరకు ఆ రెండవ శక్తి వెలువడదు. నేను వెళ్లిన తరువాత ఆ ద్వితియ సృష్టిని మీ కొరకు పంపిస్తాడు. అది ఎల్లప్పడు మీతో ఉండును. ఈ దైవ వాగ్దానము బరాహీనే అహ్మదియ్యాలో గలదు. ఆ వాగ్దానము నాకు సంబంధించినది కాదు, మీకు సంబంధించిన వాగ్దానమది. నేను నీ అనుయాయులు గల ఈ సంఘాన్ని ప్రళయ దినము వరకు ఇతరులపై ఆధిక్యత ప్రసాదిస్తానని అల్లాహ్ నుడివెను. కావున మీ పై నా ఎడబాటు దినము తప్పక వచ్చును. ఆ తరువాత శాశ్వత వాగ్దాన దినము వెలువడును. మన అల్లాహ్ సత్యవాగ్దానములు చేయువాడు, విశ్వాసవంతుడు మరియు సత్యమైన అల్లాహ్. అతడు అన్ని వాగ్దానములను నెరవేర్చును. ఇవి ప్రపంచ అంతిమ దినములు. ఎన్నో ఆపదలు సంభవించును సమయమిది అయినను దేవుడు చేసిన వాగ్దానములన్నియు పూర్తి అయ్యే వరకు ఈ ప్రపంచము వుండును. నేను అల్లాహ్ వైపు నుండి ఒక శక్తి రూపములో అవతరించాను. మరియు నేను అల్లాహ్ వైపు నుండి శరీర అకృతి దాల్చిన ఒకదైవ శక్తిని. నా తరువాత మరి కొందరు అవతరింతురు. వారు ద్వితీయ శక్తిని ప్రదర్శింతురు. కావున మీరందరు అల్లాహ్ ద్వితీయ శక్తి కొరకు ఏకమై ప్రార్థనలు చేయండి. అదే విధముగా ప్రతి ఒక్క సత్పురుషుల సమాజం ప్రతీ దేశంలో ఏకమై దుఆలు చేయండి. తద్వారా ద్వితీయ శక్తి ఆకాశం నుండి అవతరించును మరియు మీ అల్లాహ్ సర్వశక్తివంతుడు అని నిరూపించబడును. మీ మరణాలు సమీపంలో ఉన్నాయని భావించుకొనుము. ఆ సమయం ఎప్పడు వచ్చునో మీరు గుర్తేరుగరు.

అదే విధముగా పవిత్ర ఆత్మను కల్గియున్న జమాఅత్ మహోన్నతుడు నా నామముపై నా తరువాత ప్రజల నుండి బైఅత్ తీసుకోవలెను. ఈ భూమండలపు విభిన్న దిక్కులలో జీవనం కొనసాగిస్తున్న ఆత్మలన్నింటిని , అవి యూరప్‌కు చెందినవే అయినను, ఆసియాకు చెందినవే అయినను పుణ్య స్వభావం కల్గియున్న వారందరిని ఏకేశ్వర ఆరాధనపై స్థిరపర్చి, తన దాసులందరిని ఒకే ధర్మములో మమేకం చేయాలని అల్లాహ్ తాలా ఆశిస్తున్నాడు. అల్లాహ్ ఉద్దేశం కూడ ఇదే. ఇందుకోసమే నేను ఈ ప్రపంచానికి పంపబడ్డాను. కావున మీరు మృదుస్వభావంతో, ఉత్తమ సుగుణాలతో మరియు దుఆలు చేస్తూ ఈ లక్ష్యాన్ని అనుసరించుడు. అల్లాహ్ నుండి పరిశుద్ధాత్మను పొంది ఒకరు నిలబడనంత వరకు మీరందరు నా తరువాత కలిసి మెలసి పనిచేయండి.''

(అల్ వసియ్యత్)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## విషయ సూచిక


| ఆంశం: | పుట |
|---|---|
| **బైఅత్ నిబంధనలు** | **01** |
| **సంపాదకీయం** | **02** |
| **జుమా ప్రసంగం** | **03** |
| **ఖిలాఫత్ సురక్షితమైన కోట.** | **10** |
| **ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్‌తోనే ముస్లిముల ఐక్యత, ప్రపంచ శాంతి స్థాపన సాధ్యమగును** | **14** |
| **హజ్రత్ అమీరుల్ మువిునీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ దుఆ ఆమోదము గురించి విశ్వాసభరిత సంఘటనలు, దుఆల గురించి హుజూరె అన్వర్ పిలుపులు, ఉపదేశములు** | **18** |
| **పిల్లల శిక్షణ, తల్లుల బాధ్యతలు, దైవ ప్రేమ, నమాజ్, తిలావత్, ఖిలాఫత్ అభిమానము, ఉన్నత సద్గుణములు** | **22** |


لَا اِلٰهَ اِلَّا اللّٰهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ

"مَنْ خَرَجَ مِنَ الْجَمَاعَةِ قَیْدَ شِبْرٍ
فَقَدْ خَلَعَ رِبْقَةَ الْاِسْلَامِ مِنْ عُنُقِهٖ" (حدیث)

جو شخص جماعت سے تھوڑا سا بھی الگ ہوا اُس نے گویا اسلام سے گلو خلاصی کرا لی

మన ప్రియతమ నాయకులు సయ్యిదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఈ ముహమ్మదియ్య సమాజంలో చివరి కాలంలో ఇమాం మహ్దీ మరియు మసీహ్ మౌవూద్ అవతరించెదరు అని భవిష్యవాణి చేశారు. హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణుల ప్రకారం ఈ కాలపు సంఘసంస్కర్తను, మసీహ్ మరియు మహ్దీని తానే అని వాగ్దానం చేశారు. అంతేగాకా వారు చాయ ప్రవక్తగా కూడ వాగ్దానం చేశారు. ఈ క్రమంలోనే వారు (అ) ఇందులో నా ప్రమేయం ఏమియులేదు. ఇవన్నియు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం వలనే లభించాయి అని తెలిపారు. చాయ ప్రవక్త అర్థమేమనగా, ఇందులో తనదంటూ ఏమియు ఉండదు. సర్వం అనుసరించబడే ప్రవక్తదేఉంటుంది. మన అహ్మదియ్యేతర ముస్లిం సోదరులు కూడ హజ్రత్ ఈసా అలైహిస్సలాం ఆకాశం నుండి అవతరించినప్పుడు వారు కూడ ఒక చాయ ప్రవక్తగానే కొనసాగుతారు అని విశ్వసించుతారు. ఈ విధముగా చూసినచో ఒక చాయ ప్రవక్త అవతరించునని వారు కూడ నమ్ముచున్నట్లుగా మనకు తెలుస్తుంది. కాని సమస్య ఏమిటనగా ఖుర్ఆన్ మజీద్ మాత్రం అనేక చోట్ల వారు మృతి చెందారు అని ప్రకటిస్తుంది. కావున ఏ ఈసా అవతరించును అని భవిష్యవాణి చేయడమైనదో ఆ ఈసా నిజానికి ఈ సమాజంలో నుండి అవతరించవలసి యున్నది. కాని ఆ అవతరించు వ్యక్తి మసీహ్ నాస్రీ గుణగణాలతో అవతరించును కావున వారికి మసీహ్ అని నామకరణం చేయడమైనది. హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మరియు మహ్దీయే మౌవూద్ పరమపదించిన తరువాత 1908 నుండి అహ్మదియ్య జమాఅత్‌లో ఖిలాఫత్ వ్యవస్థ ప్రారంభమైనది. ఈ ఖిలాఫత్ ను గూర్చి కూడ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నుండే భవిష్యవాణి చేశారు. ఈ క్రమంలోనే ఒక పెద్ద కథనములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లాం యొక్క వివిధ దశలను గూర్చి ప్రస్తావించిన తరువాత సుమ్మ తకూను ఖిలాఫతున్ అలా మిన్‌హాజిన్నుబువ్వతి అని తెలిపారు. అనగా మరల ప్రవక్తుత్వ విధానంలో ఖిలాఫత్ వ్యవస్థ కొనసాగుతుంది. ఆ తరువాత హుజూర్ (స) మౌనం వహించారు. ఆ తరువాత మరెలాంటి కాలంను గూర్చి ప్రస్తావించలేదు. దీని ద్వారా తెలియున దేమనగా ఈ ప్రవక్తుత్వ విధానంలో కొనసాగునట్టి ఖిలాఫత్ వ్యవస్థ ప్రళయ దినము వరకు కొనసాగుతుంది. మొత్తానికి అహ్మదియ్య జమాఅతులో ఈ ఖిలాఫత్ 115 సంవత్సరాల నుండి కొనసాగుచున్నది. ఈ ఖిలాఫతు యొక్క సత్య నిదర్శనం కోసం ఈ ఒక్క ఆధారం సరిపోతుంది. అనగా ముసల్మానుల ఖిలాఫత్ అంతరించిపోయింది. ముసల్మానులలో ఖలీఫాగా కొనసాగాలనుకున్న వారు అంతరించి పోయారు. కాని నిజమైన ఖిలాఫత్ 115 సంవత్సరాలుగా ఎలాంటి విభేదాలు లేకుండా సుస్థిరముగా కొనసాగుతూనే ఉన్నది. ఈ వైభవం రోజు రోజుకు అభివృద్ధి చెందుతూనే ఉన్నది. దీనిని అంతమొందించాలని భావించిన వారే అంతమైపోయారు. కాని దీనిని అంతం చేయలేక పోయారు. భవిష్యత్తులో కూడ అంతం కాదు.

అల్లాహ్ తాలా అన్నూర్ అధ్యాయంలో ముహమ్మదియ్య సమాజంలో ఖిలాఫత్ వ్యవస్థ స్థాఫించబడును అని వాగ్దానం చేశాడు. ఈ క్రమంలోనే అల్లాహ్ ఇలా తెల్పినాడు.

وَعَدَ اللّٰهُ الَّذِیْنَ اٰمَنُوْا مِنْکُمْ وَعَمِلُوا الصّٰلِحٰتِ لَیَسْتَخْلِفَنَّهُمْ فِی الْاَرْضِ کَمَا اسْتَخْلَفَ الَّذِیْنَ مِنْ قَبْلِهِمْ ۪ وَلَیُمَکِّنَنَّ لَهُمْ دِیْنَهُمُ الَّذِی ارْتَضٰی لَهُمْ وَلَیُبَدِّلَنَّهُمْ مِّنْ بَعْدِ خَوْفِهِمْ اَمْنًا ؕ یَعْبُدُوْنَنِیْ لَا یُشْرِکُوْنَ بِیْ شَیْـًٔا ؕ وَمَنْ کَفَرَ بَعْدَ ذٰلِکَ فَاُولٰٓئِکَ هُمُ الْفٰسِقُوْنَ ﴿۵۶﴾

అనువాదం: మీలో విశ్వాసము అవలంభించి, సత్కార్యములు చేయువారితో అల్లాహ్ ఇట్లు ధృడ వాగ్దానము చేసి యున్నాడు. వారికి పూర్వమున్న వారిలో నుండి ఉత్తరాధికారులుగా (ఖలీఫా) చేసినట్లు వారిని తప్పక భూమిపై అతడు ఉత్తరాధికారులుగా చేయును. వారి కొరకు అల్లాహ్ వారి ధర్మముగా ఎన్నుకొని దానిని తప్పక వైభవము నోసంగెను. వారి భయస్థితి తరువాత తప్పక వారిని శాంతియుత స్థితిలో మార్చి వేయును. వారు నన్ను ఆరాధింతురు. నాతో ఎవడిని భాగస్వామిగా చేయరు. దీని తరువాత కూడ ఎవడేని కృతఘ్నుత తెలిపినచో వీరే అవిధేయత తెలుపువారు. (అన్నూర్ :56)

ఇక్కడ మిన్‌హుం అనే పదానికి అనుచర వర్గమే అని ఎవరుకూడ భావించ కూడదు. వారిలో వాగ్దానం మేరకు ఖిలాఫత్ స్థాపించబడింది. వాస్తవమేమనగా అనుచర వర్గాన్ని ఆధారం చేసుకొని మొత్తం ముహమ్మదియ్య సమాజాన్ని ఉద్దేశించడమైనది. ముహమ్మదియ్య సమాజంలో శాశ్వితమైన ఖిలాఫత్ కొనసాగు వాగ్దానం గలదు. కావున అతడు తన వాగ్దానం ప్రకారం ముహ్మదియ్య సమాజంలో శాశ్విత ఖిలాఫత్‌ను స్థాపించాడు. పైన తెల్పిన విధముగానే. అల్ హందు లిల్లాహ్ అలా జాలిక్. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు.

" మిన్‌కుం అనే పదంను అభివర్ణిస్తూ, ఇందులో అనుచరులను ఉద్దేశించడం జరిగింది కావున ఈ ఖిలాఫత్ వ్యవస్థ కూడ అనుచరుల వరకే పరిమితం అని వాదించడం మూర్ఖత్వం అనబడుతుంది. ఒకవేళ ఈ విధముగానే ఖుర్ఆన్‌ను విశ్లేషించు కుంటూ వెళ్ళినచో యూదులను మించి అడుగులు వేసినవారగుదురు. ఇక్కడ గమణించవలసిన విషయమేమనగా, మిన్‌కుం అనే పదం ఖుర్ఆన్ కరీంలో సుమారు 82 చోట్ల వచ్చింది. ఒకటి రెండు చోట్ల ఏదో ప్రత్యేకతగా ప్రస్తావించిన దానిని మినహాయించినచో, మిగిలిన చోట్ల మిన్‌కుం అనే పద ప్రస్తావన యొక్క అర్ధం ప్రళయ కాలం వరకు వచ్చునట్టి ముసల్మానులను ఉద్దేశించి అని స్పష్టముగా తెలుస్తుంది. "

(షహాదతుల్ ఖుర్ఆన్, రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 331)

ముహ్మదియ్య సమాజంలో శాశ్విత ఖిలాఫత్‌ను గూర్చి శుభవార్తను అందిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు:

" ఏ మానవునికి కూడ శాశ్వితమైన జీవితం లేదు కావున, ప్రపంచం మొత్తం మీద అత్యున్నత మరియు ప్రాధాన్యత కల్గినటు వంటి ఉనికి ఉన్న ప్రవక్తలకు ప్రతిచాయ రూపంలో ప్రళయదినం వరకు పరంపరను కొనసాగించాలని అల్లాహ్ తాలా సంకల్పించాడు. కావున ఈ ఉద్దేశంతోనే అల్లాహ్ తాలా ఖిలాఫత్‌ను ఎంచుకున్నాడు. తద్వారా ప్రపంచం ఎన్నడు, ఏ కాలంలో కూడ ప్రవక్తుత్వ శుభముల నుండి దూరం ఉండకూడదని భావించాడు. కావున ఎవరైతే ఖిలాఫత్‌ను 30 సంవత్సరాల వరకు పరిమితముగా భావిస్తారో వారు తమ అజ్ఞానం వలన ఖిలాఫత్ స్థాపన యొక్క ముఖ్యోద్దేశాన్ని అర్ధం చేసుకోలేక పోతున్నారు. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిన తరువాత కేవలం 30 సంవత్సరాల వరకే ప్రవక్తుత్వ శుభములను ఖలీఫాల రూపంలో తప్పకుండా కొనసాగించాలని, ఆ తరువాత ప్రపంచం నాశనమైనా కూడ కాని, తనకు ఏమి పట్టనట్లు ఉండాలని అల్లాహ్ ఏనాడు సంకల్పించుకోలేదు. ఈ విషయాన్ని కూడ వారు గమణించలేక పోతున్నారు. "

(షహాదతుల్ ఖుర్ఆన్ , రూహాని ఖజాయిన్ సంపుటి 6, పుట 353)

పైన తెల్పినట్లుగా అహ్మదియ్య జమాఅతులో గత 115 సంవత్సరాలుగా ఖిలాఫత్ వ్యయస్థ కొనసాగుతుంది. ఈ ఖిలాఫత్‌తోనే, ఈ జమాఅత్‌తోనే ముడి పడి యుండాలని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గట్టిగా చెప్పారు. దీని నుండి దూరంగా ఉండడం మూర్ఖత్వపు మరణం పొందడమే అవుతుంది.

( 8వ పేజిలో...)

# జుమా ప్రసంగము

గత జుమా ప్రసంగంలో ఖుర్ఆన్ వైభవము మరియు ప్రాధాన్యతను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలను ప్రస్తావించాను. కావున నేడు కూడ ఆ ప్రస్తావనను కొనసాగిస్తాను.

"ఇస్లాం చాలా శుభప్రదమైన మరియు దైవత్వంను కల్గినటు వంటి ధర్మము. ఒకవేళ ఏ వ్యక్తి అయినా ఇస్లాంను స్వచ్ఛతతో అనుసరించినచో మరియు అల్లాహ్ తాలా యొక్క పవిత్రమైన ఖుర్ఆన్ గ్రంథములో పేర్కొనబడిన బోధనలకు, మార్గదర్శకాలకు, హితోపదేశాలకు అనుగుణముగా నడుచుకున్నచో అట్టి వ్యక్తి ఈ ప్రపంచంలోనే దేవున్ని చూస్తాడు"

"..... కేవలం కల్పితాలపై దృష్టిని కేంద్రీకరించి, సృష్టికర్త యొక్క అవసరాన్ని గుర్తించడం, అతని ఉనికి పట్ల ఖచ్చితమైన సమాచారాన్ని పొందకపోవడం అనేవి పరిపూర్ణముగా దేవున్ని గుర్తించడానికి సరిపోవు. "

ఖుర్ఆన్ షరీఫ్ ఎంతో విజ్ఞతను కల్గిన గ్రంథము. ఆ గ్రంథము ఆధ్యాత్మిక ఔషద నిబంధనలను స్పష్టముగా అనగా ఆధ్యాత్మిక ఔషదములుగా పేర్కొనబడే ధార్మిక సూత్రాలతో శారీర ఔషద నిబంధనలను జోడించింది. ఈ అనుబంధం ద్వారా వందలాది వాస్తవాలు, సత్యాలు తెరుచుకొనుటకు ద్వారం వలే ఎంతో విశిష్ఠతను కల్గియున్నది.

మొత్తానికి ఖుర్ఆన్ షరీఫ్ యొక్క అత్యంత శక్తులలో ఒక శక్తి ఏమిటనగా, దానిని అనుసరించువారికి మహత్యములు మరియు అద్భుతాలు ఇవ్వబడును. ఎంతగా లభించుననగా ప్రపంచీకులు ఎవరు కూడ వారితో పోటి పడలేరు.

మొత్తానికి ఈ అంశం కొనసాగుతుంది. ఈ అంశంను గూర్చిన మరికొన్ని ఉపదేశాలున్నాయి. సమయ సందర్భాలను అనుసరించి ప్రస్తావించుతాను. అల్లాహ్ తాలా మనకు ఖుర్ఆన్ కరీం యొక్క సరైన బోధనలకు అనుగుణముగా నడుచుకునే భాగ్యాన్ని కల్పించుగాకా!

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 10 ఫిబ్రవరి 2022, (10 తబ్లీఘ్ 1402 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيْكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

గత జుమా ప్రసంగంలో ఖుర్ఆన్ వైభవము మరియు ప్రాధాన్యతను గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలను ప్రస్తావించాను. కావున నేడు కూడ ఆ ప్రస్తావనను కొనసాగిస్తాను.

మల్కా విక్టోరియా డైమాండ్ జూబ్లీ సందర్భమును పురస్కరించుకొని హుజూర్ (అ)ఖుర్ఆన్ కరీం విశిష్టతలు మరియు ప్రాధాన్యతను గూర్చి తెల్పుచూ తోహఫ ఖైసరియాను రచించారు. అందులో వారు (అ) యువరాణికి ఇస్లాం సందేశాన్ని అందించారు. ఇస్లాంను గూర్చి ప్రచారం చేశారు. అందులో లిఖిస్తూ ఇలా పేర్కొన్నారు: " ఖుర్ఆన్ అత్యంత సూక్ష్మవిజ్ఞానముతో నిండియున్నది. ప్రతి అంశంలో ఇంజీల్‌కు భిన్నముగా నిజమైన సత్కార్యమును నేర్పించుటకు ముందంజలో ఉన్నది. ప్రత్యేకించి స్వచ్ఛమైన మరియు ఎన్నటికి మార్పు చెందని దేవున్ని చూపించు దీపము ఖుర్ఆన్ చేతిలోనే ఉన్నది. ఒకవేళ ఆ ఖుర్ఆన్ ఈ ప్రపంచానికి రానిచో మానవ ఆరాధనల సంఖ్య ఏ స్థాయికి చేరేదో దేవునికే తెలిసి ఉండేది. కావున కృతజ్ఞత స్థానమేమిటనగా, ప్రపంచం నుండి కరుమరుగైన ఏకేశ్వర ఆరాధన మరల స్థాపించబడింది."

(తోహఫ ఖైసరియా, రూహాని ఖజాయిన్ సంపుటి 12, పుట 282)

ఆ కాలంలో ఇంతటి ధైర్యాన్ని ప్రదర్శించి భారతదేశ రాజ్యాధిపతికి ఈ సందేశాన్ని ఇచ్చింది, ఇస్లాం ప్రచారాన్ని చేసింది ఎవరు?.

నాడు ఇస్లాం మరియు ఖుర్ఆన్ వైభవాన్ని వ్యక్తపర్చుటకు ధైర్యంలేని వారే నేడు మనలను గూర్చి నవూజుబిల్లాహ్ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం లేదా అహ్మదియ్య జమాఅత్ ఖుర్ఆన్‌ను అవమానపరుస్తున్నారు అని ఆరోపణలు చేస్తున్నారు. ముస్లిమేతరులు ఇలాంటి వారి నడవడికను చూసి ఇస్లాం పట్ల ఎంతగా వ్యతిరేకతను ప్రదర్శిస్తున్నారనగా, ఖుర్ఆన్ వైభవాన్ని రద్దు చేయలేక వారి మనోరంజనం కోసం ఖుర్ఆన్ ప్రతులను కాల్చివేస్తున్నారు. ఇలా వారి ఆవేశాన్ని తీర్చుకుంటున్నారు. స్వీడాన్‌లో ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. స్కెండే మరియు నార్వే లాంటి దేశాలలో ఇలాంటి చెదురు ముదురు ఘటనలు చోటు చేసుకుంటు ఉంటాయి. గతంలో కూడ చోటు చేసుకున్నాయి.

ఒకవేళ ముసల్మానులు నేటికాలపు ఇమాంను విశ్వసించినచో మరియు ఖుర్ఆన్ బోధనలను అర్థం చేసుకొని వాటికి అనుగుణముగా నడుచుకున్నచో ముస్లిమేతరులు ఎన్నడు కూడ ఇలా ఖుర్ఆన్‌ను అవమానించుటకు సహసించేవారు కాదు.

అల్లాహ్ తాలాయే వారికి వివేకాన్ని ప్రసాదించుగాకా!.

కేవలం ఖుర్ఆన్ కరీంయే నేడు మార్గదర్శమునకు ఆధారము అనేఅంశాన్ని ప్రస్తావించుతూ మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు: "ఇస్లాం చాలా శుభప్రదమైన మరియు దైవత్వంను కల్గినటు వంటి ధర్మము. ఒకవేళ ఏ వ్యక్తి అయినా ఇస్లాంను స్వచ్ఛతతో అనుసరించినచో మరియు అల్లాహ్ తాలా యొక్క పవిత్రమైన ఖుర్ఆన్ గ్రంథములో పేర్కొనబడిన బోధనలకు, మార్గదర్శకాలకు, హితోపదేశాలకు అనుగుణముగా నడుచుకున్నచో అట్టి వ్యక్తి ఈ ప్రపంచంలోనే దేవున్ని చూస్తాడు"

పరలోకమును దేవున్ని చూడాలనుకున్నచో ఏవిధముగా చూడగలము? అని ప్రజలు ప్రశ్నిస్తుంటారు.

హుజూర్ (అ) ఇలా తెలిపారు. ఖుర్ఆన్ కరీం బోధనలకు అనుగుణముగా నడుచుకున్నచో ఈ ప్రపంచంలోనే దేవున్ని చూడవచ్చును. "ప్రాపంచిక దృష్ట్యా వేలాది పరదాలలో ఉన్నటు వంటి ఆ అల్లాహ్‌ను గుర్తించుటకు ఖుర్ఆన్ బోధనలు గాకుండా మరే మార్గం లేదు. ఖుర్ఆన్ షరీఫ్ జ్ఞానపరంగా, ఆకాశ సంకేతాల పరంగా ఎంతో సులువైన, సౌకర్యవంతమైన విధానంలో అల్లాహ్‌ను గూర్చిన మార్గ దర్శకం చేస్తుంది. "

దాని బోధనలకు అనుగుణముగా నడుచుకున్నచో అల్లాహ్ ఉనికిని తెలియజేయు విధముగా ఎన్నో సంకేతాలు బహిర్గతం అవుతుంటాయి. ఇలా తెలిపారు: " అందులో ఒక శుభము మరియుశక్తి వంతమైన ఆయిస్కాంతత్వపు శక్తి గలదు. ఆ శక్తి దేవున్ని అన్వేషించువారిని దేవుని వైపు ఆకర్శించును. తేజస్సును, మనశ్శాంతిని, సంతృప్తిని అనుగ్రహిస్తుంది. ఖుర్ఆన్ షరీఫ్‌ను స్వచ్ఛముగా విశ్వసించు వారు తత్వవేత్తల వలే ఈ క్రమబద్ధమైన ప్రపంచాన్ని చూసినచో దీనిని సృష్టించు వాడు ఒకడు ఉండాలని అని ఆలోచనను వ్యక్తపర్చకుండా ఒక దివ్య దృష్టిని పొంది, ఒక పవిత్ర నేత్రమును పొంది, నమ్మకమనే కన్నులతో ప్రపంచాన్ని చూస్తూ

నిజానికి దీనికి ఒక సృష్టికర్త ఉన్నాడు అని ఖచ్చితముగా చెప్పగలడు. అంతేగాకా పవిత్ర ఖుర్ఆన్ గ్రంథము నుండి తేజస్సును పొందువారు ఒక సాధారణ వ్యక్తి వలే ఏకేశ్వరుడైన అల్లాహ్ ఉన్నాడని అంచాన ప్రాయంగా చెప్పకుండా అంధాకారం నుండి చేతిని పట్టుకొని బయటికి తెచ్చునట్టి వందలాది ప్రకాశించు సంకేతాలతో ఉనికి పరంగా, సుగుణాలపరంగా అల్లాహ్‌కు సమానులు మరెవ్వరు లేరు అని చాటిచెప్పగలడు. అంతేగాకా ఆచరణాత్మకముగా కూడ అతడు ప్రపంచానికి చూపిస్తాడు. అతడు అల్లాహ్‌ను కూడ ఆ స్థాయిలోనే విశ్వసించుతాడు. దైవ ఏకత్వపు వైభవము కూడ అతని మనస్సులో అంతే స్థాయిలో లీనమైపోతుంది. ఫలితముగా అతడు అల్లాహ్ సంకల్పాల ముందు ప్రపంచం మొత్తాన్ని ఒక చనిపోయి కీటకంగా, అప్రయోజనంగా, అంతమొందునదిగా భావిస్తాడు. " (బరాహీనే అహ్మదియ్య, భాగం 5, రూహానీ ఖజాయిన్ సంపుటి 21, పుట 25-26)

మరల ఖుర్ఆన్ కరీంలో విజ్ఞానం, వ్యవహారశైలిల సంపూర్ణ మార్గదర్శకాల నుగూర్చి తెల్పుచూ హుజూర్ (అ) ఇలా అన్నారు. " ఖుర్ఆన్ కరీంలో విజ్ఞాన, వ్యవహారిక సంపూర్ణ మార్గదర్శకాలున్నాయనే విషయాన్ని కూడ గుర్తుంచుకొనుము. " సంపూర్ణమైన విజ్ఞానమును ప్రసాదించడం జరిగింది. ఆచరణాత్మకమైన విధనాలను తెల్పడం జరిగింది. ఈ క్రమంలోనే ఇలా తెలిపారు. "ఇహ్దినస్సిరాత్ (ఫాతిహా :6) లో సంపూర్ణ విజ్ఞానంను గూర్చి సూచన ప్రాయంగా తెల్పడమైనది. " అనగా ఖుర్ఆన్ కరీం ఎంతటి సంపూర్ణమైన బోధనలను కల్గియున్నదనగా ఆ బోధనలు మాత్రమే సరైన మార్గదర్శకాన్ని చేయగలవు. మరియు " సంపూర్ణమైన ఆచరణను గూర్చి సిరాతల్లజీన అన్అంత అలైహిం (ఫాతిహా:7)లో తెల్పడమైనది. అనగా సంపూర్ణమైన, పరిపూర్ణమైన ఫలితాలు చేకూరును గాకా!. " ఆచరణాత్మక అభివృద్ధి కొరకు అనుగ్రహంను పొందిన వారి మార్గంపై నడిపించమని దుఆను నేర్పించడం జరిగింది. ఈ దైవానుగ్రహంలను పొందువారు ఎవరు అనే ఆంశంను గూర్చి నేను గత జుమా ప్రసంగంలోనే తెలిపాను. ప్రవక్తలు, సత్యవంతులు, అమరులు, సంస్కర్తలు. అంతేగాకా వారి ఉదాహరణలు కూడ అందుబాటులో ఉన్నాయి. అదే విధముగా నేటి కాలంలో కూడ మార్గదర్శకంను పొందిన వారు, అల్లాహ్ తాలా తన అనుగ్రహాలతో సత్కరించిన వారు ఉన్నారు. ఇలా తెలిపారు. " ఏ విధముగానైతే ఒక మొక్కను నాటినప్పుడు, అది పూర్తి స్థాయిలో పెరిగి పెద్దది కానంత వరకు ఆ మొక్కకు పూలు, ఫలములు రాకుండ ఉంటాయో అదే విధముగా ఏదేని మార్గదర్శకం పరిపూర్ణ స్థాయిలో ఫలితాలను వెల్లడించదో అప్పటి వరకు అది ఒక నిర్జీవ దర్శకంగానే చెప్పుకోవచ్చును. దానిలో ఎలాంటి అభివృద్ధికి చెందిన శక్తి సామర్థ్యములు ఉండవు. ఒకవేళ ఎవరికైన వేదాలను మార్గదర్శకాలను పరిపూర్ణ స్థాయిలో ఆచరించినచో వారు శాశ్వితమైన మోక్షమును లేదా ముక్తిని పొందుతారనే నమ్మకమే వారికి ఉండదు. క్రిములు కీటకాలుగా జన్మించడం మొదలు శాశ్వితమైన జీవనాన్ని పొందువాడైనచో అట్టి మార్గదర్శకానితో ఏం ప్రయోజనం?. కాని ఖుర్ఆన్ షరీఫ్ ఎంత అద్భుతమైన మార్గదర్శకంను చూపుతుందనగా దానిని అనుసరించువారు అత్యున్నత స్థాయికి చెందిన మహత్యములు సాధించుకుంటారు. మరియు అల్లాహ్ తాలాతో ఒక స్వచ్ఛమైన అనుబంధాన్ని ఏర్పర్చుకుంటారు.

అలా చివరికి అతని సత్కార్యములు ఖుర్ఆన్ మార్గదర్శకాలకు అనుగుణముగా మారుతాయి. అప్పుడు అవి ఖుర్ఆన్ షరీఫ్‌లో పేర్కొనబడినట్లుగా ఒక పవిత్రమైన వృక్షమును పోలినట్లుగా ఉండును. అది పెరుగును. విరబూచును, ఫలించును. ఒక ప్రత్యేకమైన మాధుర్యం, అభిరుచి వాటిలో ఏర్పడును. "

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 188-189, ఎడిషన్ 1984)

మరల ఇలా తెలిపారు. " ఖుర్ఆన్ మజీద్ ఒక గొప్ప పవిత్రమైన గ్రంథము. చాలా విపత్కరమైన అలజడులు మరియు విశ్వాస, ఆచరణాత్మకమైన అసంఖ్యామైన తప్పులునెలకొన్న సమయంలో ఈ గ్రంథము ఈ ప్రపంచంలో అవతరించినది. ఈ ఆంశంను గూర్చియే వైభవోపేతుడైన అల్లాహ్ జహరల్ ఫసాదు ఫిల్ బర్రి వల్ బహ్రి (అర్రోమ్:42) అనగా ప్రజలందరు గ్రంథాన్ని పొందినవారు, గ్రంథాన్ని పొందనివారు అందరికందరు తప్పుడు విశ్వాసాలలో మునిగిపోయారు. ప్రపంచం అతి పెద్ద విపత్తులో చిక్కుకున్నది అని సూచించాడు. మొత్తానికి అలాంటి కాలంలో అల్లాహ్ తాలా అన్ని రకాల అసత్య విశ్వాసాలను ఖండించడం కోసం ఖుర్ఆన్ మజీద్ వంటి సంపూర్ణమైన గ్రంథమును మన మార్గదర్శకం కోసం అవతరింపజేశాడు. అందులో అన్ని మతాలకు చెందిన అసత్య విశ్వాసాలను ఖండించడమైనది. .... మరియు ప్రత్యేకించి ఫాతిహా లో ఐదు వేళలలో ప్రతి నమాజులోని ప్రతి రకాతులో చదువబడే సూక్తిలో అన్ని మతాలను గూర్చి సూచన ప్రాయంగా తెల్పడమైనది. అల్లాహ్ తాలా తెల్పుచున్నాడు. అల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్ (ఫాతిహా:2) అనగా సకల లోకాల సృష్టికర్తకే సకల సంకీర్తనలు. అర్రహ్మాన్ అతడు ఆచరణ రహితముగానే సృష్టించువాడు. అనగా ఏ సత్కార్యము చేయకున్నను అనుగ్రహించువాడు. " అతని కరుణ గుణం పనిచేస్తుంది. " అర్రహీం" తలపెట్టు కార్యములకు ఫలములను అందించువాడు. " ఏ పని చేసిన అందుకు అనుగుణమైన ఫలితాన్ని అనుగ్రహిస్తాడు. దుఆలు చేసినచో ఆమోదిస్తాడు. " మాలిక్ యౌమిద్దీన్ " (ఫాతిహా :4) సత్కరించు, శిక్షించు దినములకు అధిపతి. " ఈ లోకంలో కూడ సత్కరించబడుతారు, శిక్షించబడుతారు. మరియు పరలోకంలో కూడ " ఈ నాలుగు సద్గుణాలలో ప్రపంచంలో ఉన్నటు వంటి వర్గాలన్నింటిని గూర్చి పేర్కొనడం జరిగింది. " (మల్ఫూజాత్ సంపుటి 10, పుట 31-32, ఎడిషన్ 1984)

కావున ఇకపై ఒకవేళ మానవుడు 5 సమయాలలో దీనిని పఠించినచో చాలా విజ్ఞానంను పొందవచ్చును.

మరల ఖుర్ఆన్ ఒక మహత్యం అని తెల్పుచూ హుజూర్ (అ) ఇలా తెలిపారు: " మాహత్యం యొక్క వాస్తవికత ఏమిటనగా ప్రత్యర్థి అందుకు సమానమైన ఉదాహరణను ప్రవేశపెట్టలేకపోవునట్టి మహాద్భుతాన్ని మహత్యం అంటారు. " ఎలాంటి ఉదాహరణను ప్రవేశపెట్టలేక పోవడం. " అది చూడడానికి మానవ శక్తి సామర్థ్యములకు లోనైనట్లుగా కనిపించిన కూడ అనగా ఖుర్ఆన్ షరీఫ్ యొక్క మహత్యం. దానిని అరబ్ దేశంలోని ప్రజలందరి ముందు ప్రవేశపెట్టడం జరిగింది. చూడడానికి అది మానవుని శక్తి సామర్థ్యములకు లోనై ఉన్నట్లు కనిపించిన కూడ అందుకు ప్రతిని ప్రవేశపెట్టుటకు అరబ్ ప్రజలందరు వెనకడుగు వేశారు. కావున మహత్యపు వాస్తవికతను తెలుసుకొనుటకు ఖుర్ఆన్ షరీఫ్ వాక్యములు ఎంతో తేజోవంతమైన ఉదాహరణగా చెప్పవచ్చును. చూడడానికి అది కూడ ఒక వాక్య సంకలనముగానే కనిపిస్తుంది. మానవుని వాక్యములను పోలినట్లు ఉంటుంది. కాని అది దాని ఉపన్యాస విశ్లేషణ పరంగా, మాధుర్యపరంగా, స్వచ్ఛత పరంగా, విభిన్న పదజాలముల పరంగా, అన్ని చోట్ల సత్యము మరియు వివేకమును సమానంగా క్రమబద్ధముగా పొందుపర్చుడం జరిగింది. అదే విధముగా స్పష్టమైన ఆధారాల పరంగా ప్రపంచపు విభిన్న ఆధారాలపై ఆధికత్యను చాటింది. అంతేగాకా ఎంతో గొప్ప భవిష్యవాణుల పరంగా చూసిన కూడ సమాధానమే లేని గొప్ప మహత్యంల నిలిచింది. 1300ల సంవత్సరాలు గడిచిన కూడ నేటికి ఏ వ్యతిరేకుడు అందుకు పోటిగా నిలువలేక పోయాడు. అలా పోటికి నిలబడుటకు మరెవ్వరికి కూడ శక్తి లేదు. ఖుర్ఆన్ షరీఫ్‌కు అన్ని ప్రాపంచిక గ్రంథాల కంటే చాలా ప్రత్యేక ప్రాధాన్యత గలదు. అనగా అది మహత్యములు గల భవిష్యవాణులను అత్యున్నత స్థాయికి చెందిన విశ్లేషణలు మరియు అనర్గళములను కల్గి సత్యము మరియు వివేకములతో నిండి ప్రస్తావించుతున్నది. మొత్తానికి మహత్యముల అసలైన, ముఖ్యమైన ఉద్దేశమేమనగా సత్యము, అసత్యము, నిజాయితి అన్యాయముల మధ్య ఒక స్పష్టమైన వ్యత్యాసంను చూపిస్తుంది. ఇలాంటి స్పష్టమైన ఆంశనముకే మహత్యము లేదా సంకేతములు అని నామకరణం చేయడమైనది. సంకేతము కూడ చాలా ముఖ్యమై ఆంశం. అది లేకుండా అల్లాహ్ తాలా ఉనికిపై పూర్తి స్థాయిలో నమ్మకం కలుగదు. పూర్తి నమ్మకం వలన లభించు ప్రతిఫలములు కూడ లభించవు. ఇక్కడ స్పష్టముగా తెల్పునదేమనగా ఒక మతము యొక్క అసలైన నిజాయితి అల్లాహ్ తాలా యొక్క ఉనికిని గుర్తించడంతోనే ముడిపడి యున్నది.

సత్య ధర్మమునకు ఉండవలసిన ముఖ్యమైన మరియు ప్రత్యేకమైన సుగుణాలే మనగా, దానిలో అల్లాహ్ తాలా ఉనికిపై ఖచ్చితమైన, నమ్మకమైన ఆధారాలను ప్రవేశపెట్టునట్టి ఆధారాలు లభిస్తాయి. ఆ ధర్మము తనలో ఎంతటి బలమైన శక్తిని కల్గియుంటుందనగా తనను అనుసరించు వారికి అల్లాహ్ తాలాతో కరచాలనం చేయిస్తుంది. "

అల్లాహ్ తాలాతో అలాంటి అనుబంధాన్ని ఏర్పర్చుతుంది. "..... కేవలం కల్పితాలపై దృష్టిని కేంద్రీకరించి, సృష్టికర్త యొక్క అవసరాన్ని గుర్తించడం, అతని ఉనికి పట్ల ఖచ్చితమైన సమాచారాన్ని పొందకపోవడం అనేవి పరిపూర్ణముగా దేవున్ని గుర్తించడానికి సరిపోవు. " ఒక సృష్టి కర్త ఉన్నాడు అని గుర్తించడం, గుర్తించినంత మాత్రమున సరిపోదు.

" కేవలం ఈ ఆలోచనలకే పరిమితమై ఉన్నవారు అల్లాహ్ తాలాతో స్వచ్ఛమైన అనుబంధాన్ని ఏర్పర్చుకోలేరు. అంతేగాకా తన మనస్సును ఉద్వేగానికి గురికాకుండా కాపాడుకోలేరు. " ఒకరు ఉన్నారు అనే విషయాన్ని తెలుసుకోవడం వలన మనస్సు పవిత్రం కాలజాలదు. అల్లాహ్ తాలాతో అనుబంధము ఏర్పడదు. " దాని ద్వారా కేవలం ఈ ప్రణాళిక బద్ధమైన సృష్టిని, వ్యవస్థను చూసినచో దీనిని సృష్టించిన వాడు ఒకడు ఉండాలి అనే భావన మాత్రమే కల్గుతుంది కాని సృష్టి కర్త ఉన్నాడు అనే

ఖచ్చితత్వం కలుగదు. " అనగా ప్రపంచములో మరియు విశ్వంలో మనకు కనిపించు వాటిని చూసినచో వీటిని సృష్టించువాడు ఒకడు ఉన్నాడు అని తెలుస్తుంది. కాని మనకు పూర్తి పరిజ్ఞానం కావలెను. అతడు ఎవరు? అనే విజ్ఞానం కావలెను. మనం ఆరాధిస్తున్న దేవుడు ఉన్నాడు. ఆ దేవునితో సత్సంబంధాలు కూడ కొనసాగించ వచ్చును. ఆ తరువాత అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణముగా నడుచుకొనుటకు శ్రద్ధ కల్గుతుంది. అప్పుడే మానవుడు తన అంతరంగికమును సంస్కరించుకొనుటకు ప్రయత్నించుటకు శ్రద్ధను చూపును.

ఇలా తెలిపారు : కేవలం అవసరాన్ని గుర్తించడం ఒక ఊహాగానము మాత్రమే. అది కన్నులతో చూసిన దానికి సమానంగా నిలువలేదు. అంతేగాకా కన్నులతో చూసిన దాని వలే ఉత్తమ ఫలితములను సృష్టించలేదు. " ఒక దానిని ఊహించుకోవడం, కన్నులతో చూడడం రెండింటిలో వ్యత్యాసం గలదు. " కావున ఏ మతము అయితే మానవున్ని దేవుడు 'ఉండాలి ' అనే విషయం వరకే తీసుకవచ్చి వదిలి పెడుతుందో అట్టి మతాన్ని ఆచరించడం వలన ఎలాంటి ప్రయోజనం చేకూరదు. కావున నిజానికి ఇలాంటి మతాన్ని ఒక నిర్జీవ మతముగానే చెప్పుకోవచ్చును. ఇలాంటి మతం వలన ఒక పవిత్రమైన మార్పు కల్గుతుందని నమ్ముకోవడం వ్యర్థమనే చెప్పుకోవచ్చును. ఒక మత సత్యత కొరకు కేవలం వివేకవంతమైన ఆలోచనలు సత్య నిదర్శనాలుగా నిలువలేవు. ఒక మోసగాడు ఇలాంటి వాటిని రూపొందించలేదని మనం చెప్పలేము. ఒక విధముగా చెప్పదలచినచో ఇది కూడ వివేకంతో కూడినటు వంటి ఒక సాధారణ చెలిమకు చెందిన ఏరుగా చెప్పవచ్చును. " కేవలం వివేకంతో వాదించగలము. లేదా విజ్ఞతతో చాలా పెద్ద ఆధారాన్ని చూపవచ్చును. కాని ఎప్పటి వరకైతే అల్లాహ్ తాలా సుగుణాలను గూర్చి మానవుడు తెలుసుకోడో, వాటి నుండి ప్రయోజనాన్ని పొందలేడో అప్పటి వరకు అంతటితోనే సరిపోదు.

మరల ఇలా తెలిపారు. " ఒక గ్రంథములో లిఖించబడిన వివేక వంతమైన విషయాలు నిజానికి దైవవాణి ద్వారా లిఖించబడ్డాయా? లేక ఇతర దైవ గ్రంథాల నుండి దొంగిలించబడి లిఖించబడ్డాయా? అనే విషయాన్ని ఎవరు తీర్మాణించగలరు. ఒకవేళ అవి దొంగిలించబడకున్నా కూడ దేవుని అస్థిత్వంపై అవి ఎప్పుడు ఖచ్చితమైన ఆధారాలుగా పేర్కొనబడుతాయి. ఈ వివేకంతో కూడిన విషయాలు ఖచ్చితముగా అల్లాహ్ వాక్యములే అని ఒక సత్యాన్వేషకుడికి ఎప్పుడు పూర్తి స్థాయిలో సంతృప్తిని కల్గించగలవు. ఆ విషయాలన్ని తప్పులే లేని స్వచ్ఛమైనవి అనే సంతృప్తిని ఎప్పుడు కల్గించగలవు. " అనగా అవి కూడ సంకేతాలు. అవి కూడ అల్లాహ్ వైపుకు తీసుకవెళ్ళుతాయి అని, అన్ని రకాల లోపాల నుండి పవిత్రమైనవి అని. " మొత్తానికి ఒక ధర్మము కేవలం వివేకం లేదా తత్వంతో అనుసంధానమై దానిని తన సత్యతగా పేర్కొన్నచో మరియు ఆకాశ సంకేతాలను, సృష్టి ధర్మ అంశాలను ప్రదర్శించకుండా ఉన్నచో అట్టి ధర్మము మోసపూరిత ధర్మము లేదా ద్రోహపూరిత ధర్మముగా చెప్పుకోవచ్చును. వారు అంధాకారంలో మరణిస్తారు. మొత్తానికి కేవలం వివేకంతో కూడిన ఆధారాలతో అల్లాహ్ తాలా యొక్క ఉనికి ఖచ్చితముగా ఉన్నదని నిరూపించ లేము. ఒకవేళ ఆయా ఆధారాలతో ఒక ధర్మము సత్యమని నిరూపించబడినప్పటికి కూడ. ఎప్పటి వరకైతే ఒక ధర్మము ఈ అంశానికి బాధ్యతను వహించదో అనగా దేవుని అస్థిత్వాన్ని ఖచ్చితముగా నిరూపించి చూపదో అప్పటి వరకు ఆ ధర్మమునకు ఎలాంటి ప్రాధాన్యత ఉండదు. ఇలాంటి ధర్మాలకు ముగ్దులగువారు దురదృష్ట వంతులు. ఏ మార్గం ద్వారనైతే మానవుడు దేవున్ని ప్రసన్నం చేసుకోగలడో ఆ మార్గం వరకు మానవుని వివేకంను చేరవేయలేని ప్రతి మతము తన నొసటిపై శపగ్రస్త మచ్చను కల్గియుంటుంది. " (బరాహీనే అహ్మదియ్య, భాగం 5, రూహాని ఖజాయిన్ సంపుటి 21, పుట 59-61).

కావున ఈ స్థాయిని మానవుడు పొందుటకు ఎల్లవేళల ప్రయత్నించ వలెను.

దేవున్ని గుర్తుపట్టవలెను. సంకేతాలను ద్వారా గుర్తుపట్టవలెను. స్వీయ సత్సంబంధాల ద్వారా గుర్తుపట్టవలెను. కేవలం వివేకపూరిత ఆధారాలతో కాదు. అప్పుడే అల్లాహ్ తాలా యొక్క వాస్తవికత మానవునిపై తెరుచుకుంటుంది.

అల్లాహ్ తాలా అనుగ్రహం వలన అహ్మదియ్య జమాఅత్ ఇలాంటి ఎన్నో ఉదాహరణలకు నిదర్శనం. ఇతర మతాల వారికే గాకుండా నాస్తికులకు కూడ దేవుని అస్థిత్వం పట్లనమ్మకాన్ని కల్పిస్తుంది. వివేకపూరిత ఆధారాలను ఇవ్వడం జరిగింది. ఆ తరువాత సంకేతాలను చూపించినప్పుడు, ఘటనలను వివరించినప్పుడు వారు ధర్మమును కూడ విశ్వసించారు. ఇస్లాంను స్వీకరించారు. ఇక్కడి పాశ్చాత్య దేశాలలో ఇలాంటి వారు ఉన్నారు.

ఉదాహరణకు బెల్జియం దేశానికి చెందిన ఒక బెల్జియం మిత్రుడు ఉన్నాడు. అతడు నాస్తికుడు. ఇండోనేషియన్ ప్రాంతానికి చెందిన వాడు. ఆ తరువాత బెల్జియం వచ్చాడు. అక్కడే స్థిరనివాసాన్ని ఏర్పర్చుకున్నాడు. అతడు బైఅత్ చేశారు. అతడే నాకు స్వయముగా ఈ విషయాన్ని తెలిపాడు. నేను దేవున్ని అస్థిత్వాన్ని వివేకంతో గాకుండా బహిర్గతమైన ఘటనల ఆధారముగా, సంకేతాల ఆధారముగా అంగీకరించినప్పుడు అహ్మదియ్యత్ మరియు నిజమైన ఇస్లాంను స్వీకరించడం తప్ప మరో చాన్స్‌యే నాకు లేకుండెను. మరల ఇలా తెలిపారు. ఈ మార్గంను నాకు అహ్మదియ్యత్ చూపించినది కావున అందుకే నేను అహ్మదియ్య ముసల్మానుడిని అయ్యాను.

మరల ఖుర్‌ఆన్ కరీం ఇది ధర్మనిష్టాపరులకు మార్గదర్శకం అని వాగ్దానం చేస్తుంది.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ అంశమును గూర్చి ఇలా తెల్పినారు. " ఈ సూక్తులలో దాగియున్న వివేక ఆంతర్యం ఏమిటనగా, అల్లాహ్ తాలా ఇలా తెల్పుచున్నాడు. అలీఫ్ లామ్ మీమ్. జాలికల్ కితాబు లా రైబ ఫీహి హుదన్ లిల్ ముత్తఖీన్ (బఖ్రాహ్: 2-3) అనగా ఈ గ్రంథము దైవజ్ఞానంతో అవతరించినది. ఈ విద్య మూర్ఖత్వము, తప్పుల నుండి పవిత్రమైనది. " అజ్ఞానం మరియు మర్చిపోవడం వంటివి లేని విద్య. " అందుకే ఈ గ్రంథము అన్ని రకాల సంకోచాలు, సంశయాల నుండి పవిత్రముగా ఉన్నది. దైవ జ్ఞానం మానవుని పరిపూర్ణతకు తనలో ఒక సంపూర్ణశక్తిని కల్గియుంటుంది కావున ఈ గ్రంథము ధర్మనిష్టాపరుల కొరకు ఒక సంపూర్ణమైన మార్గదర్శము. వారిని ఆ స్థాయి వరకు చేర్చుతుంది. అది మానవ స్వభావం యొక్క అభ్యుదయానికి చివరి స్థానం. మరియు " మరల మార్గదర్శనం పొందునట్టి ధర్మనిష్టాపరులు ఎవరు? అనే విషయాన్ని ప్రస్తావించుతూ ఇలా తెలిపారు. "అల్లాహ్ తాలా ఈ సూక్తులలో ఇలా తెల్పుచున్నాడు. ఎవరైతే రూపరహిత దైవాన్ని విశ్వసించుతారో, నమాజులను సల్పుతారో, తమ ధనములో నుండి కొంత ధనమును అల్లాహ్ మార్గంలో ఖర్చు చేస్తారో , ఖుర్‌ఆన్ షరీఫ్ మరియు గత పూర్వ గ్రంథాలను విశ్వసించుతారో వారే మార్గదర్శనంను పొందువారు, వారే మోక్షమును పొందువారు. "

(హఖీఖతుల్ వహీ, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 136-137)

ఇది ధర్మనిష్టాపరుల వివరణ.

మరల ఖుర్‌ఆన్ సంపూర్ణ ధర్మము అని తెల్పుచూ హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు: నిరూపించబడిన సత్యమేమనగా, ఖుర్‌ఆన్ షరీఫ్ సంపూర్ణ ధర్మ హక్కును నెరవేర్చింది. ఈ విషయాన్ని స్వయముగా ఇలా తెల్పింది. అల్ యౌమ అక్‌మల్తు లకుం దీనకుం వ అత్‌మమ్తు అలైకుం నిఅమతి వ రజీతు లకుముల్ ఇస్‌లామ దీనన్ ( అల్ మాయిదా:4) అనగా నేడు నేను మీ ధర్మమును మీ కోసం సంపూర్ణం చేశాను. మరియు నా అనుగ్రహాలను మీపై పరిసమాప్తం చేశాను. నేను మీ కోసం ఇస్లాంను ధర్మముగా నిర్ధారించి సంతోషిస్తున్నాను. కావున ఖుర్‌ఆన్ షరీఫ్ తరువాత మరే గ్రంథానికి పాదం మోపే అవకాశం లేదు. ఎందుకనగా మానవ అవసరాలన్నింటిని ఖుర్‌ఆన్ షరీఫ్‌లో ప్రస్తావించడం జరిగింది. ఇకపై కేవలం దైవ సంభాషణల పరంపరల ద్వారమే మిగిలి యున్నది. అది కూడ స్వయముగా కాదు. నిజమైన, పవిత్రమైన సంభాషణలు స్పష్టముగా, బహిర్గతముగా దైవ సహాయక రూపంలో తనలో ఒదిగించుకున్నది. అంతేగాకా అనేక ఆంతర్య అంశాలతో కూడి యున్నది. అవి మనస్సును పవిత్రం చేసుకున్న తరువాత, ఖుర్‌ఆన్ షరీఫ్‌ను అనుసరించిన తరువాత, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అభిమానించిన తరువాతయే లభించును. "

(చష్మయే మాఅరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 80)

మన వ్యతిరేకులు ఇలాంటి విజ్ఞానవంతమైన విషయాలను వినుటకు సిద్ధముగా లేకపోవడం చాలా విచారకరం. పైగా మనం ఖుర్‌ఆన్ షరీఫ్‌లో మార్పులు చేర్పులు చేస్తున్నామని మనపై ఆరోపణలు చేస్తుంటారు.

ఖుర్‌ఆన్ షరీఫ్ ఆధ్యాత్మిక ఔషదము అనే అంశాన్ని గూర్చి హుజూర్ (అ) తమ పుస్తకం చష్మయే మాఅరుఫత్‌లో ఈ విధముగా పేర్కొన్నారు. " ఖుర్‌ఆన్ షరీఫ్ ఎంతో విజ్ఞతను కల్గిన గ్రంథము. ఆ గ్రంథము ఆధ్యాత్మిక ఔషద నిబంధనలను స్పష్టముగా అనగా ఆధ్యాత్మిక ఔషదములుగా పేర్కొనబడే ధార్మిక సూత్రాలతో శారీర ఔషద నిబంధనలను జోడించింది. " దానికి అనుగుణముగా పేర్కొన్నది. " ఈ అనుబంధం ద్వారా వందలాది వాస్తవాలు, సత్యాలు తెరుచుకొనుటకు ద్వారం వలే ఎంతో విశిష్టతను కల్గియున్నది. కావున శరీర ఔషద స్పష్టమైన విది విధానాలను దృష్టియందుంచుకొనిఖుర్‌ఆన్ కరీం ప్రస్తావించిన నిబంధనలను పరిశీలించు వ్యక్తియే ఖుర్‌ఆన్ షరీఫ్‌కు స్వచ్ఛమైన, సంపూర్ణమైన విశ్లేషణలు చేయగలడు. " మరల

ఇలా తెలిపారు. "ఒకసారి నాకు కొన్ని పరిశోధనాత్మకమైన మరియు ప్రముఖ వైద్యరంగ నిపుణుల వైద్య గ్రంథాలను దైవ స్వప్నంలో చూపిండం జరిగింది. " అల్లాహ్ తాలా స్వయముగా మార్గదర్శనం చేస్తున్నాడు. కొంత మంది వైద్యుల పుస్తకాలను దైవ స్వప్నంలో చూపిండం జరిగింది. " ఆ గ్రంథాలు శారీరక వైద్య విధానాలను, విజ్ఞాన సూత్రాలను, ముఖ్య పద్ధతులను గూర్చిన అంశాలపై చర్చించబడ్డాయి. అనేక శీర్షికలు గలవు. " వీటిని గూర్చి అందులో గలవు. "వాటిలో వైద్య మేధావులైన ఖర్షీ గారి పుస్తకము కూడ గలదు. " వాటిలో ఖుర్షీ అనే వైద్యుని పుస్తకం కూడ గలదు. " దానిని గూర్చి ఇదే ఖుర్‌ఆన్ విశ్లేషణ అని సూచించడం జరిగింది. దీని ద్వారా తెలియునదేమనగా శారీక విజ్ఞానము మరియు ధార్మిక విజ్ఞానమునకు ఒక గాఢమైన అనుబంధము గలదు. అతి సూక్ష్మ సంబంధాలు గలవు. ఒకటి మరొక దానిని బలపర్చుతాయి. నేను ఆ వైద్య పుస్తకాలను అధ్యాయనం చేస్తూఖుర్‌ఆన్ షరీఫ్‌ను పరిశీలించగా అత్యంత ఆశ్చర్యకరమైన శారీర వైద్య విధానాలను గూర్చి ఎంతో స్పష్టముగా వివరముగా ఖుర్‌ఆన్ షరీఫ్‌లో పొందుపర్చినట్లుగా గ్రహించాను. "

(చష్మయే మాఅరుఫత్, రూహానీ ఖజాయిన్ సంపుటి 23, పుట 102-103)

అనగా శారీరక మరియు ఆధ్యాత్మిక వైద్యానికి కూడ ఖుర్‌ఆన్ షరీఫ్ నుండే సరైన సహాయం లభిస్తుంది. ఈ అంశంను గూర్చి పరిశోదించుటకు, విజ్ఞానాన్ని పొందుటకు, నేటి కాలపు ఇమాం బోధనలను తప్పకుండా తెలుసుకోవాలి. వారి లిటరేచర్‌ను తప్పకుండా చదవాలి.

అల్లాహ్ తాలాతో అనుబంధాన్ని ఏర్పర్చుకోవడానికి గల ముఖ్య మార్గం ఖుర్‌ఆన్ షరీఫ్‌యే అనే విషయాన్ని తెల్పుచూ ఇలా పేర్కొన్నారు:

వారు (అ) ఇలా తెల్పుచున్నారు. "మానవుడు నిరాకారపదైవాన్ని తన శక్తి సామర్థ్యంతో గుర్తించడం అసాధ్యమనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. అతడే స్వయముగా తన సంకేతాల ద్వారా గుర్తించబడును. అల్లాహ్ తాలా నుండియే ప్రత్యేక అనుబంధపు మార్గం తెరుచుకోనంత వరకు మానవుడు అల్లాహ్ తాలాతో స్వచ్ఛమైన అనుబంధాన్ని ఎన్నడు ఏర్పర్చుకోలేడు. సర్వశక్తివంతుడైన అల్లాహ్ వైపు నుండి ఒక తేజస్సు మనస్సులో ప్రవేశించనంత వరకు మానవుడు మనస్సు యొక్క మలినాల నుండి ఏ మాత్రం పవిత్రుడు కాలేడు. చూడండి! ఇందుకు నేను ఒక సాక్ష్యాన్ని ప్రవేశపెట్టుచున్నాను. ఖుర్‌ఆన్ కరీంను అనుసరించడం వలన లభించునట్టి అనుబంధం మరే గ్రంథాల ద్వారా లభించదు. వాటిలో జీవాత్మయే లేదు. ఆ నిజమైన అభిమానుడి ముఖమును చూపించునట్టి గ్రంథము ఆకాశం క్రింద కేవలం ఒకే ఒక గ్రంథము గలదు. అనగా ఖుర్‌ఆన్ షరీఫ్. "

(హఖీఖతుల్ వహి, రూహానీ ఖజాయిన్ సంపుటి 22, పుట 2)

కావున ఖుర్‌ఆన్ కరీం ఆదేశాలకు అనుగుణముగా నడుచుకున్నప్పుడే దేవుని ముఖమును చూడగలము.

అహ్మదీయులమైన మనం కూడ ఆలోచించ దగిన విషయమిది. మనలో ఎంత మంది ఖుర్‌ఆన్ కరీం బోధనలకు అనుగుణముగా నడుచుకుంటున్నారు. శ్రద్ధగా పరిశీలిస్తున్నారు, ఇందుకోసం మనం కూడ పూర్తి స్థాయిలో ప్రయత్నం చేయాలి. అల్లాహ్ తాలా ఇందుకు మనకు భాగ్యంను కల్పించుగాకా!.

మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు. "నా మరియు నా కంటే పూర్వం గతించిన సత్పుర్షుల ప్రత్యక్ష మరియు వ్యక్తిగత అనుభవమేమనగా ఖుర్‌ఆన్ షరీఫ్ మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ను స్వచ్ఛమైన మనస్సుతో నిజాయితిగా, స్వచ్ఛతతో అనుసరించినచో నెమ్మది నెమ్మదిగా ఏకేశ్వరుడైన అల్లాహ్ అభిమానం మనస్సులో చోటు చేసుకుంటుంది. దైవగ్రంథము ఆధ్యాత్మిక శక్తి మానవ ఆత్మకు ఒక తేజస్సును అనుగ్రహిస్తుంది. తద్వారా వారి కన్నులు తెరుచుకుంటాయి. ఫలితముగా పరలోక మహత్యములు కూడ వారికి కనిపిస్తుంటాయి. కావున అనాటి నుండి అతనికి దేవుడు ఉన్నాడు అని నమ్మశక్యముగా తెలుస్తుంది. ఆ తరువాత ఆ నమ్మకం అభివృద్ధి చెందుతూ నమ్మశక్య పరిజ్ఞానం నుండి ప్రత్యక్ష పరిజ్ఞానం వరకు చేరుకుంటుంది. ఆ తరువాత ప్రత్యక్ష పరిజ్ఞానం నుండి సత్య పరిజ్ఞానం వరకు చేరుకుంటుంది. కావున ఎవరైతే ఖుర్‌ఆన్ షరీఫ్ మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించిన వ్యక్తికి అంతకు ముందు మనో పవిత్రత ఉండదు. పైగా అతడు రకరకాల పాపాములలో చిక్కుకుంటాడు. ఆ తరువాత దేవుని దయానుగ్రహాలు అతన్ని తట్టి లేపుతాయి. ఆ తరువాత మహత్యముల ద్వారాఅతని విశ్వాసానికి బలాన్ని చేకూర్చడం జరుగుతుంది. ఖుర్‌ఆన్ షరీఫ్‌లో ఈ అంశంను గూర్చి వాగ్దానం గలదు. లహుముల్ బుష్రా ఫిల్ హయాతిద్దునియా (యూనుస్: 65) అనగా విశ్వాసులకు దేవుని వైపు నుండి శుభవార్తలు లభిస్తుంటాయి. అదే విధముగా అతడు కూడ తన అస్థిత్వంను గూర్చి అనేక రకాల శుభవార్తలను పొందుతుంటాడు. ఆయా శుభవార్తల ద్వారా అతని విశ్వాసం పటిష్టమైన కొద్దిఅతడు పాపాముల నుండి దూరమై సత్కార్యములను ఆచరించుట వైపు శ్రద్ధను చూపుతాడు."

(చష్మయే మాఅరుఫత్, రూహానీ ఖజాయిన్ సంపుటి 23, పుట 423-424)

ఇస్లాం గొప్పదనంను గూర్చి ఆర్యసమాజీకుల సమావేశంలో చదివి వినిపించిన అంశంలో ఖుర్‌ఆన్ షరీఫ్ యొక్క ప్రత్యేక విశిష్టతను గూర్చిన ప్రస్తావన గలదు. వారు (అ) ఇలా తెలిపారు. "ఆ ప్రత్యేక విశిష్టత ఏమిటనగా, దైవ గ్రంథాన్ని గుర్తించడం కోసం మనవ మేదస్సు ఆమోదించునట్టి ఆధారం కేవలం అల్లాహ్ తాలా యొక్క పవిత్ర గ్రంథము ఖుర్‌ఆన్ షరీఫ్‌లోనే మనకు కనిపిస్తుంది. నేటి కాలంలో దైవ గ్రంథములో ఉండవలసిన ప్రత్యేక సంకేతాలన్నియు ఇతర ధార్మిక గ్రంథాలలోఏ మాత్రం కనిపించవు. బహుశా పూర్వకాలంలో ఆ ప్రత్యేకతలు ఉండి ఉండవచ్చును. కాని నేడు మాత్రం ఆ మనకు కనిపించడం లేదు. నిజానికి ఇదికూడ ఒక ఆధారం. దీనిని గూర్చి మేము గతంలోకూడ లిఖించాము. వాటిని దైవగ్రంథాలుగానే భావిస్తాము. కాని అవి నిజానికి దైవ గ్రంథాలే అయినా కూడనేడు వాటి స్థితిని చూసినచో పూర్తిగా నిరుపయోగముగా ఉన్నాయి. పాడుబడిన రాజకోటల వలే ఉన్నాయి. సంపదలు, సైనిక శక్తి అన్నియు అక్కడి నుండి వెళ్ళిపోయినట్లున్నాయి."

మరల ప్రత్యేక విశిష్టతలను గూర్చి మిక్కిలి ఇలా ప్రస్తావించారు. " ఇప్పుడు నేను ఖుర్‌ఆన్ షరీఫ్ యొక్క ప్రత్యేక విశిష్టతలను గూర్చి అనగా మానవ శక్తి సామర్థ్యముల కంటే గొప్పవి వాటిని గూర్చి ఈ క్రింద పేర్కొంటున్నాను. " తెలిపారు. "ప్రథమ అంశమేమనగా ఇందులో ఒక బలమైన శక్తి గలదు. తనను అనుసరించు వారికి ఊహాగానాల లోకం నుండి సత్యవిజ్ఞాన లోకం వరకు చేర్చుతుంది. "

కేవలం ఊహాగానాలే గాకుండా నమ్మకం కూడ కల్గుతుంది. నమ్మశక్యమైన పరిజ్ఞానం లభిస్తుంది. "అదేమనగా ఎప్పుడైతే ఒక మానవుడు పరిపూర్ణ స్థాయిలో ఆ గ్రంథాన్ని అనుసరిస్తాడోఅప్పుడు దైవ శక్తిఉదాహరణలు మహత్యపురూపంలో అతనికి కనిపిస్తుంటాయి. దేవుడు అతనితో సంభాషిస్తుంటాడు. తన సంభాషణల ద్వారా గోప్యఅంశాలను గూర్చి అతనికి సమాచారంను అందిస్తాడు. నేను ఈ ఖుర్‌ఆన్ శుభములను గాథలుగా పేర్కొనడం లేదు. నాకు స్వయముగా చూపించిన వాటిని మహత్యపు రూపంలో మీ ముందు ప్రస్తావించుచాను. ఆ మహత్యములన్నియు సుమారు లక్షకుపైగా ఉన్నాయి. అల్లాహ్ తలా ఖుర్‌ఆన్ షరీఫ్‌లో ఈ విధముగా తెల్పుచున్నాడు. ఏ వ్యక్తి అయితే నా ఈ సూక్తులను అనుసరిస్తాడో అతడు ఈ గ్రంథములోని మహత్యములను విశ్వసించడమే గాకుండా అతనికి కూడ మహత్యములను ఇవ్వడం జరుగుతుంది. కావున నేను స్వయముగా ఆ మహత్యములను దైవ గ్రంథముల ప్రభావంల నుండి పొందాను. అవి మానవ శక్తిని మించినవి. కేవలం దేవుని చర్యలు మాత్రమే. భూమండలంపై వచ్చిన భూకంపాలు. ప్రపంచాన్ని మింగుతున్న తావూన్‌లు కూడ ఆయా మహత్యములలోనివే. వీటిని నాకు అనుగ్రహించడం జరిగింది. "

(చష్మయే మాఅరుఫత్, రూహానీ ఖజాయిన్ సంపుటి 23, పుట 402-403)

ఈ మహత్యములు నావి కావు, ఖుర్‌ఆన్ షరీఫ్‌వి. ఎందుకనగా నేను అతడు ఇచ్చిన శక్తితోనే, అతడు అనుగ్రహించిన ఆత్మతోనే పని చేస్తున్నాను. మరల ఇలా తెలిపారు.

" మొత్తానికి ఖుర్‌ఆన్ షరీఫ్ యొక్క అత్యంత శక్తులలో ఒక శక్తి ఏమిటనగా, దానిని అనుసరించువారికి మహత్యములు మరియు అద్భుతాలు ఇవ్వబడును. ఎంతగా లభించుననగా ప్రపంచీకులు ఎవరు కూడ వారితో పోటి పడలేరు.

ఈ క్రమంలోనే నేను ఈ వాగ్దానంపైనే స్థిరముగా ఉన్నాను. ఎలుగెత్తి చాటుతున్నాను. ఒకవేళ ప్రపంచంలోని వ్యతిరేకులందరు వారు తూర్పు వాసులైన, పశ్చిమ వాసులైనను అందరు ఒక మైదానంలో ఏకమై సంకేతాలు, మహత్యములలో నాతో పోటికి తలపడినచో నేను అల్లాహ్ తాలా అనుగ్రహం వలన, అతని భాగ్యము

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

వలన నేను అందరిపై విజయాన్ని సాధిస్తాను. ఈ విజయానికి కారణం నా ఆత్మకు ఇతరుల కంటె ఎక్కువ శక్తి ఉన్నదని అర్థం కాదు. ఇందుకు కారణం అల్లాహ్ తాలా తన పవిత్ర వాక్యములు ఖుర్ఆన్ షరీఫ్ యొక్క గొప్ప శక్తిని, మరియు అతని ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆధ్యాత్మిక శక్తిని అత్యంత గొప్పగా ప్రదర్శించాలని ఆశిస్తున్నాడు. అందుకే అతడు కేవలం తన అనుగ్రహంతోనే నాకు ఈ అవకాశాన్ని కల్పించాడు. ఇందులో నా ప్రావీణ్యత ఏమియు లేదు. నేను అతని వైభోపేతుడైన ప్రవక్తను మరియు అత్యంత శక్తివంతమైన గ్రంథమును అనుసరిస్తున్నాను. అతనిని అభిమానిస్తున్నాను. దేవుని వాక్యములైన ఖుర్ఆన్ షరీఫ్ దైవశక్తి సామర్థ్యములను కల్గియున్నది. నేను దానిని కూడ విశ్వసించుచున్నాను. ఖుర్ఆన్ షరీఫ్ యొక్క వాగ్దానం లహుముల్ బుష్రా ఫిల్ హయాతిద్దునియా (యూనూస్:65) అంతకు మించిన మరొక వాగ్దానం అయ్యదహుం బిరూహి మిన్‌హు (అల్ ముజాదిలతు: 23) మరొక వాగ్దానం యజ్‌అల్లకుం ఫుర్ఖానన్ (అన్ఫాల్: 30) ఈ వాగ్దానా ల మేరకు అల్లాహ్ తాలా ఈ వీటినన్నింటిని అతడు నాకు అనుగ్రహించాడు. ఈ సూక్తుల అనువాదం ఈ విధముగా గలదు. ఎవరైతే ఖుర్ఆన్ షరీఫ్‌ను విశ్వసించుతారోవారికి శుభవార్తలతో కూడిన స్వప్నాలు, దైవవాణులు అనుగ్రహించ బడును. అనగా అధిక సంఖ్యలో ఇవ్వబడును. లేనిచో ఒకటి రెండు స్వప్నాలు ఇతరులకు కూడ వస్తాయి. సత్యస్వప్నాలు వస్తాయి. కాని ఒక చుక్కకు ఒక నదితో పోటి సమంజసం కాదు. ఒక పైసకు ఒక ఖజానాకు ఏ మాత్రం పోటి ఉండదు. మరల ఇలా తెలిపారు. సంపూర్ణ స్థాయిలో అనుసరించువారికి పరిశుద్ధ ఆత్మ సహాయంను అందించును. అనగా వారి ఆలోచనలు, వివేకానికి అల్లాహ్ నుండి తేజస్సు లభించును. వారికి లభించే దివ్యదృష్టి చాలా తేటతెల్లగా కనిపిస్తుంది. వారి మాటలలో, వారి పనులలో ఒక ప్రభావం ఏర్పడుతుంది. వారి విశ్వాసం చాలా పటిష్టం చేయబడుతుంది. మరల ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా వారిలో మరియు ఇతరులలో ఒక ప్రత్యేకమైన వ్యత్యాసాన్ని చూపించును. అనగా వ్యతిరేకుల కంటే అతి ప్రధానమైనవివేకాలను వారికి అనుగ్రహించబడును. వ్యతిరేకుల కంటే వారికే మహత్యములను, అద్భుతాలాను వారికి ఇవ్వడం జరుగుతుంది. ఇతర జాతుల వారు ఈ విషయంలో ఓటమిని చూసేదరు. " ఇలా తెలిపారు. " కావున అనాధిగా అల్లాహ్ తాలా యొక్క వాగ్దానం నెరవేర్చుకుంటూ రావడాన్ని నేను చూస్తున్నాను. నేటి కాలంలోనే నేను ఇందుకు అతి పెద్ద నిదర్శనాన్ని. "

బహుశా! కొంత మంది ముసల్మానులైన ఈ విషయాన్ని అర్థం చేసుకున్నచో ఎంత బాగుండేది. మనకు కూడ ఈ విషయం పూర్తి స్థాయిలో అర్థమవును గాకా!. నేటి కాలంలో అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను సంకేతాలతో పంపించాడు. కావున ఆ సంకేతాల పరంపర నేటికి కొనసాగుతున్నది. అల్లాహ్ తాలా వాక్యములను సరిగా ఎవరు అనుసరించిన కూడ అల్లాహ్ తాలా వారికి ఎంతో కొంత మాధుర్యాన్ని రుచి చూపిస్తాడు.

మరల ఇలా తెలిపారు. " ఇక్కడ నేను ఖుర్ఆన్ షరీఫ్‌కు ఉన్నటు వంటి అత్యంత గొప్ప శక్తిని గూర్చి మీకు తెలియజేశాను. తనను అనుసరించు వారిపై తన ప్రభావాన్ని చూపుతుంది. కాని ఆ గ్రంథము ఇతర మహత్యములతో కూడ నిండి యున్నది. ఆ గ్రంథము ఇస్లాం అభివృద్ధిని, వైభవాన్ని, విజయాన్ని గూర్చి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మక్కాలోని అడువులలో ఒంటిరిగా తిరుగుచున్న కాలంలోనే శుభవార్తను అందించింది. వారితో కేవలం కొంత మంది పేద, బలహీన ముసల్మానులు కాకుండా మరెవ్వరు కూడ లేరు. ఎప్పుడైతే రోమన్ రాజ్యాధినేత ఖైసర్ ఈరానీయులతో ఓడిపోయాడో, ఈరానీయుల రాజ్యాధిపతి కిస్రా వారి సామ్రాజ్యంలో అధిక భాగాన్ని ఆధీనపర్చుకున్నాడో అప్పుడు కూడ ఖుర్ఆన్ షరీఫ్ భవిష్యవాణి రూపంలో 9 సంవత్సరాల సమయ కాలంలో మరల ఖైసర్ విజయాన్ని సాధిస్తాడు, ఈరాన్‌ను ఓడిస్తాడు అని తెల్పింది. చివరికి అలాగే జరిగింది. అదే విధముగా చంద్రుడు రెండు ముక్కలుగా కావడం వంటి వైభవమైన మహత్యము కూడ దేవుని హస్తము ద్వారా బహిర్గతమైనది. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వ్రేలు సైగతో చంద్రుడు రెండు ముక్కలు అయ్యాడు. ఈ అద్భుతాన్ని అవిశ్వాసులు కూడ చూశారు అని ఖుర్ఆన్ షరీఫ్‌లో పొందుపర్చియున్నది. "

(చష్మయే మాఅరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 409-411)

ఈ వివరణలన్నియు హుజూర్ (అ) పుస్తకము చష్మయే మాఅరుఫత్‌లో పేర్కొనబడ్డాయి. నేను వాటిని సంక్షిప్తముగా తెల్పుచున్నాను.

మరల చష్మయే మాఅరుఫత్‌లోనే ఖుర్ఆన్‌లో పేర్కొన్న విషయాలు నిజానికి భవిష్యవాణులు అని తెలిపారు.

హుజూర్ (అ) ఇలా తెలిపారు. "ఖుర్ఆన్ షరీఫ్‌లో పేర్కొనబడిన వాక్యము లన్నియు కేవలం గాథలు కావు. నిజానికి చూసినచో అవి అన్నియు భవిష్యవాణులు. గాథల రూపంలో పొందుపర్చబడ్డాయి. కాని తౌరాత్‌లో మాత్రం కేవలం కథలు మాత్రమే లిఖించబడ్డాయి. కాని ఖుర్ఆన్ షరీఫ్ మాత్రం ప్రతి కథను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఇస్లాం కోసం భవిష్యవాణుల రూపంలో పేర్కొన్నది. ఈ కథల రూపంలో ఉన్నటు వంటి భవిష్యవాణులు కూడ ఎంతో స్పష్టముగా పూర్తి గావించబడ్డాయి. మొత్తానికి ఖుర్ఆన్ షరీఫ్ వివేకం, విజ్ఞానతలతో కూడిన ఒక నది వంటింది. భవిష్యవాణులతో కూడిన ఒక సముద్రం. కావున ఖుర్ఆన్ షరీఫ్ కాదని ఏ వ్యక్తి కూడ అల్లాహ్ తాలాను పూర్తి స్థాయిలో విశ్వసించడం అనేది ఏ మాత్రం సరికాదు. ఎందుకనగా ఈ ప్రత్యేకత ఖుర్ఆన్ షరీఫ్‌కే యున్నది. దానిని పూర్తి స్థాయిలో అనుసరించడం వలన అల్లాహ్ తాలా మరియు మానవుని మధ్యలో ఉన్నటు వంటి పరదాలు అన్నియు దూరమైపోతాయి. ప్రతి ధర్మము వారు కేవలం ఒక కథగానే దైవ నామమును ఉచ్చరిస్తుంటారు. కాని ఖుర్ఆన్ షరీఫ్ మాత్రం ఆ ప్రియమైన అల్లాహ్ యొక్క ముఖమును చూపుతుంది. నమ్మకమనే తేజస్సును మానవుని మనస్సులోకి చేరునట్లు చేస్తుంది. ప్రపంచం మొత్తానికి కనిపించని ఆ దైవం కేవలం ఖుర్ఆన్ షరీఫ్ ద్వారనే కనిపించడం జరుగుతుంది. "

(చష్మయే మాఅరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 271-272)

వాస్తవరూపంలో ఖుర్ఆన్ కరీం బోధనలను అనుసరించుటకు ప్రయత్నించడమే నిబంధన.

మరల వారు (అ) ఇలా తెలిపారు. ఖుర్ఆన్ కరీం రెండు భాగాలలో విభజించబడి యున్నది. ఒక భాగం కథనాల రూపంలో మరొక భాగం ఆదేశాల రూపంలో. ఇలా తెలిపారు. " ఖుర్ఆన్ కరీం రెండు భాగాలలో విభజించబడి యున్నది. కొన్ని విషయాలు కథనాల రూపంలో ప్రస్తావించడం జరిగింది. మరికొన్ని విషయాలు మార్గదర్శకానికి కావలసిన ఆదేశాల రూపంలో ప్రస్తావించబడ్డాయి. ఏ ప్రజలైతే కథనాలు మరియు మార్గదర్శపు ఆదేశాల మధ్య వ్యత్యాసంను చూపరో, వారు చాలా కష్టాలను ఎదుర్కొవలసి ఉంటుంది. పైగా వారు ఖుర్ఆన్ కరీంలో విభేదాలున్నాయని నిరూపించుటకు ప్రయత్నిస్తారు. అలా వారు తమ వ్యవహారాల వలన ఖుర్ఆన్ కరీంను తమ స్వహస్తాలతో దూరం చేసుకున్న వారు అవుతారు. ఎందుకనగా ఖుర్ఆన్ షరీఫ్‌ను గూర్చి అల్లాహ్ తాలా ఈ విధముగా ఉపదేశించాడు. లౌ కాన మిన్ ఇంది ఘైరిల్లాహి ల వజదూ ఫీహి ఇఖ్తిలాఫన్ కసీరన్ (నిసా: 83) " అనగా ఒకవేళ అల్లాహ్ కాకుండా మరొకరి వైపు నుండి ఈ ఖుర్ఆన్ అవతరించినచో ఇందులో తప్పకుండా విభేదాలు ఉండడాన్ని చూసేవారు. ఇలా తెలిపారు. "కావున విభేదాలు లేకపోవడం ఈ గ్రంథము అల్లాహ్ తాలా వైపు నుండి అవతరించింది అనడానికి ఒక ఆధారంగా నిలిచింది. " విభేదాలు లేవు. అందుకే ఇది అల్లాహ్ తాలా వైపు నుండి అవతరించింది. " కాని వీరు కథనాలు మరియు మార్గదర్శకాల మధ్య తారతమ్యాలను గుర్తించేక పోవడం వలన విభేదాలను సృష్టించి దీనిని మిన్ ఇంది ఘైరిల్లాహిగా నిలుపుచున్నారు. వారి వివేకంపై విచారకరం!!!."

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 83, ఎడిషన్ 1984)

ముందుగా తెల్పినట్లుగానే ఆ కథనాలు కూడ భవిష్యవాణి రూపంలో గలవు. ఇక మిగిలినవి ఆదేశాలు. కావున ఎవరైన ఒకవేళ వాటిని కలగలిపి అర్థం చేసుకోవడానికి ప్రయత్నించిచో వారు తప్పుడు భావాలకు గురి అవుతారు. వారికి అర్థం చేసుకునే జ్ఞానమే లేదు. పైగా వారు ఉన్నటు వంటి విశ్లేషణలలో మార్పులు చేర్పులు చేసినట్లుగా నిందలు మోపుతుంటారు.

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| | |
|---|---|
| **అహాదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

ఖుర్ఆన్ కరీం యొక్క ఉన్నత స్థాయి ప్రత్యేకతలను గూర్చి తెల్పుచూ హుజూర్ (అ) ఇలా వివరించారు. " ఖుర్ఆన్ షరీఫ్ యొక్క విశిష్ట ప్రత్యేకతలలో దాని బోధనలు ఒక ప్రత్యేకతను కల్గియున్నాయి. ఎందుకనగా అవి మానవుని స్వభావం, మరియు మానవ సంస్కరణలకు పూర్తి అనుగుణముగా ఉన్నాయి. ఉదా॥ తౌరాత్ బోధనలను చూసినచో పన్నుకు బదులుగా పన్ను, కన్నుకు బదులుగా కన్ను అని బోధించింది. అదే విధముగా ఇంజీల్‌ను చూసినచో చెడును ఏ మాత్రం వ్యతిరేకించకుము. ఒకవేళ ఎవరైన నీ కుడి చెంపను పగల కొట్టినచో నీవు ఎడమ చెంపను చూపించుము అని బోధిస్తుంది. కాని ఖుర్ఆన్ షరీఫ్ మాత్రం జజాఉ సయ్యిఅతిన్ సయ్యిఅతున్ మిస్‌లుహా ఫమన్ అఫా వ అస్‌లహా ఫ అజ్‌రుహు అలల్లాహి (అష్షురాఅ: 41) అనగా చెడుకు అంతే పరిమితి గల చెడు. కాని ఎవరైతే తప్పు చేసిన వారిని క్షమించివేస్తారో, అనగా తప్పు చేసిన వ్యక్తితనను తాను సంస్కరించుకొనుటకు ప్రయత్నించినచో, ఇకపై అలాంటి తప్పులు చేయనని వాగ్దానం చేసినచో అతనిని శిక్షించడం కంటే క్షమించి వేయడం ఉత్తమం. లేనిచో శిక్షించడమే ఉత్తమం. ఎందుకనగా మానవ స్వభావాలు రకరకాలుగా ఉంటాయి. కొందరిని క్షమించి వేసిచో వారు మరల అలాంటి తప్పుడు పనులకు పాల్పడరు. వాటిని దూరంగా ఉంటారు. కాని కొందరు మాత్రం ఎలా ఉంటారు అనగా శిక్షనుండి బయటికి వచ్చిన కూడ మరల అలాంటి తప్పులే చేస్తుంటారు. కావున మానవ స్వభాలు భిన్నముగా ఉంటాయి కావున వారికి అనుగుణమైనట్లుగానే ఖుర్ఆన్ షరీఫ్ యొక్క ఈ బోధనలు ఉన్నాయి. ఇక ఇంజీల్ మరియు తౌరాత్ బోధనలను చూసినచో అవి ఏ మాత్రం పరిపూర్ణముగా లేవు. ఒక విధముగా చెప్పదలచినచోఆ బోధనలు మానవ వృక్షానికి చెందిన కొమ్మలలో ఒక కొమ్మను పోలి ఉన్నాయి. ఆ రెండు గ్రంథాల బోధనలు కొంత పరిమిత కాలానికి, కొంత పరిమిత జాతి వరకు మాత్రమే ఉన్నట్లుగా తెలుస్తుంది. కాని ఖుర్ఆన్ కరీం బోధనలు మాత్రం మానవులందరి స్వభావాలను దృష్టియందుంచుకున్నాయి. "

ఈ ఉదాహరణను నేను గతంలో కూడ అనగా గత జుమా ప్రసంగంలో కూడ ప్రస్తావించాను. కాని వేరే విధముగా తెలిపాను. ఇప్పుడు ఖుర్ఆన్ కరీం యొక్క సుగుణాల రీత్య ఈ ఉదాహరణను ఇక్కడ ప్రస్తావించడం జరుగుతుంది.

మరల ఇలా తెలిపారు. "ఇంజీల్ ఇలా ఆదేశిస్తున్నది. "ఈ ఆంశంను గూర్చి మరొక సారి ఇతర ఉదాహరణలను పేర్కొనుచున్నారు. కేవలం ఈ ఒక్క ఉదాహరణయే కాదు. ఇతర ఉదాహరణలను కూడ పేర్కొనుచున్నారు. ఉదాహరణకు ఇంజీల్‌లో ఈ విదమైన ఆదేశం గలదు. " నీవు పరాయి స్త్రీలను కామంతో చూడకుము. కాని ఖుర్ఆన్ షరీఫ్ మాత్రం నీవు అస్సలు చూడకుము అని ఆదేశిస్తుంది. " స్త్రీలను చూడకుము. " కామంతో గాని, కామరహితముగాని. ఇది ఏదో ఒక రోజు నికు నష్టాన్ని కల్గించును. " మేము చాలా మంచి ఉద్దేశంతోనే చూస్తున్నాము అని ప్రజలు అంటు ఉంటారు. మంచి ఉద్ధేశంతో కూడ చూడకూడదు. ఎందుకనగా నీకు నష్టం కల్గి అవకాశాలు అధికముగా గలవు. "ఒకవేళ చూడవలసి వచ్చినచో చూసి చూడనట్లుగా (కన్నులలో కన్నులు పెట్టి చూడకుండా) చూసి వదిలి వేయాలి. " అనగా అవసరం వచ్చినకూడ చూసి చూడనట్లుగానే చూడాలి. పూర్తిగా చూడవద్దు." ఒకవేళ చూడవలసి వచ్చిన చూపును కేంద్రీకరించవద్దు. మరల ఇలా తెలిపారు. "మీ భార్యలు వ్యభిచారం చేసినప్పుడు తప్ప మరెప్పుడుకూడ మీ భార్యలకు విడాకులు ఇవ్వద్దు అని ఇంజీల్ ఆదేశిస్తుంది. కాని ఖుర్ఆన్ షరీఫ్ మాత్రం విడాకులను కేవలం వ్యభిచారం వరకే పరిమితం చేయవద్దు. ఒకవేళ భార్య, భర్తల మధ్య శత్రుత్వం హద్దులు మీరుచున్నచో, అనుకూలంగా లేనిచో విడాకులు ఇవ్వవచ్చును అని ఆదేశిస్తుంది. ఉదా॥ ఆరోగ్యం సరిగా లేనిచో, ఒకవేళ వ్యభిచారం చేయకున్న కూడ వ్యభిచారంను ప్రోత్సహించు కార్యకలాపాలకు గురి అవుచున్నచో, పరపురుషులను కలుస్తున్నచో ఇలాంటి సందర్భాలన్నింటిలో భర్త అభిప్రాయానికి ప్రాధాన్యతను ఇస్తూ ఒకవేళ అతడు సబబుగా భావించినచో విడాకులు ఇవ్వవచ్చును. అయినా కూడ చాలా కఠినమైన ఆదేశాన్ని ఇచ్చింది. " ఇష్టమొచ్చినట్లు విడాకులు ఇవ్వకూడదు. మరల ఇలా తెలిపారు. "హెచ్చరించడం జరిగింది. చాలా కఠినముగా హెచ్చరించడం జరిగింది. విడాకులు ఇవ్వడంలో తొందరపడకుము. " పురుషులకు విడాకులు ఇచ్చే పూర్తి అధికారం ఉన్నది అనే ప్రశ్నకు కూడ సమాధానం ఇవ్వడం జరిగింది. కొందరు పురుషులు ఇలా ఆలోచిస్తారు. పైగా వెనకముందు ఆలోచించకుండానే విడాకులు ఇస్తారు. దౌర్జన్యం చేస్తారు. ఇలా తెలిపారు. ముందుగా ఇది సబబు కాదు, కాని తప్పని పరిస్థితులు ఎదురైనచో అప్పుడు కూడ సాధ్యమైనంత వరకు విడాకులు ఇవ్వడానికి వెనుకడుగు వేయుము. మరల ఇలా తెలిపారు. " దీని ద్వారా ఖుర్ఆన్ షరీఫ్ బోధనలు మానవ అవసరాలకు అనుగుణముగా ఉన్నాయి అని తెలుస్తుంది. ఈ బోధనలను వదిలి వేసినచో వారిలో ఏదో ఒక రోజున తప్పకుండా చెడు జనిస్తుంది. ఈ కారణం చేతనే కొన్ని యూరోపియన్ దేశాల ప్రభుత్వాలు విడాకుల చట్టాన్ని ఆమోదించాయి. "

(చష్మయే మఅరుఫత్, రూహాని ఖజాయిన్ సంపుటి 23, పుట 413-414)

ఇక చట్టంలో కూడ ఈ విషయాన్ని అనగా ఏ సబబు? అనే విషయాన్ని క్రోడికరించడం జరిగింది. చాలా వ్యాఖ్యాలలో ఏ కారణం చేత? ఎందుకు విడాకులు ఇస్తున్నావు? అని అడుగుతారు. ఎందుకు వేరుగా జీవించాలనుకుంటున్నారు?. అన్నింటికి ఆధారాలను చూపించవలసి ఉంటుంది. మొత్తానికి ఇలా తెలిపారు. సులువుగా తొందరగా విడాకులు ఇవ్వకూడదు. అందుకే వారు కూడ ఒక చట్టాన్ని తయారు చేసుకున్నారు. ప్రాపంచిక చట్టాలు రూపొందిస్తుంటారు. రద్ధు చేస్తుంటారు కూడ. వాటిలో ఇంకా మంచి మార్పులు తీసుకరావడానికి ఈ ప్రభుత్వాలు ప్రయత్నిస్తూనే ఉంటాయి. అయినా కూడ ఏదో ఒక లోపం ఉంటుంది. కాని దేవుడు తయారు చేసిన చట్టంలో ఎలాంటి లోపాలు ఉండవు. అవి మానవ స్వభావానికి అనుకూలంగా ఉంటాయి. కావున ఇక్కడ మరల గుర్తుచేయుచున్నాను. కేవలం పురుషులకే విడాకులు ఇచ్చే అధికారం లేదు. మహిళలు కూడ తమ ఇష్టా అయిష్టాలకు అనుగుణముగా, ఇతర కారణాల వలన విడాకులు తీసుకోవచ్చును. ఒకవేళ భర్తలో లోపాలున్నచో, లేక దౌర్జన్యం చేస్తున్నచో, అట్టి దౌర్జన్యాలు నిరూపించబడినచో అప్పుడు భర్తలు నిర్ధేశిత మెహ్ర్‌ను చెల్లించాలి. వాటితో పాటు ఇతర హక్కులను కూడ చెల్లించాలి. అంతేగాని మెహ్ర్‌ను చెల్లించవలసిన అవసరం లేదని ఆలోచించ కూడదు. కావున విడాకులు ఇచ్చే అధికారం కేవలం పురుషులకే ఉన్నదని ఏ యువతికి, ఏ భార్యకు కూడ ఆలోచనలు రాకూడదు. మహిళల హక్కుల ప్రస్తావన వచ్చినప్పుడు అప్పుడు పూర్తి స్థాయిలో వివరముగా ప్రస్తావించుతాను.

మొత్తానికి ఈ ఆంశం కొనసాగుతుంది. ఈ ఆంశంను గూర్చిన మరికొన్ని ఉపదేశాలున్నాయి. సమయ సందర్భాలను అనుసరించి ప్రస్తావించుతాను. అల్లాహ్ తాలా మనకు ఖుర్ఆన్ కరీం యొక్క సరైన బోధనలకు అనుగుణముగా నడుచుకునే భాగ్యాన్ని కల్పించుగాకా! (ఆమీన్).

---

| | |
|---|---|
| **వర్తమాన ఖలీఫా వాఖ్యములు** | **"అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. "**<br>**(జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018)** |

దుఆ ఆశించువారు: ***Darga sb, jamat AhmadiyyaVizag (A.P)***

(2వ పేజి తరువాత) రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముసల్మానులను ఒక జమాఅతుతో ముడి పడి యుంటూ జీవనాన్ని కొనసాగించండి అని గట్టిగా చెప్పినటువంటి అహదీసులన్నింటిని వారు ఆలోచించాలి. నేడు ప్రపంచంలో జమాఅతుగా పేర్కొనబడునట్లుగా కేవలం ఒకే ఒక జమాఅతు గలదు. అది కూడ అహ్మదియ్య జమాఅతు ఒక్కటే. కావున ముసల్మానులు ఈ జమాఅతుతో ముడిపడి ఉండవలసింది. జమాఅతు నుండి వేరుగా జీవినం కొనసాగించు, ఎలాంటి పర్యవేక్షకుడు లేని, ఎల్లప్పుడు భయాందోళనలో ఉండునట్టి మందల వలే ముసల్మానులు ఉండకూడదు. ఈ క్రమంలోనే ఇలాంటి కొన్ని హదీసులను ఇక్కడ ప్రస్తావించడం జరుగుతుంది. వీటిలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జమాఅతుతో ముడిపడి ఉండడం ఎంత అవసరమో తెలిపారు.

● عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: سَمِعْتُ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُوْلُ: مَنْ خَلَعَ يَدًا مِنْ طَاعَةٍ لَقِيَ اللهَ يَوْمَ الْقِيَامَةِ وَلَا حُجَّةَ لَهُ، وَمَنْ مَاتَ وَلَيْسَ فِيْ عُنُقِهِ بَيْعَةٌ مَاتَ مِيْتَةً جَاهِلِيَّةً، وَفِيْ رِوَايَةٍ: مَنْ مَاتَ وَهُوَ مُفَارِقٌ لِلْجَمَاعَةِ فَإِنَّهُ يَمُوْتُ مِيْتَةً جَاهِلِيَّةً۔ (مسلم کتاب الْإِمَارَةِ بَابُ الْأَمْرِ بِلُزُوْمِ الْجَمَاعَةِ عِنْدَ ظُهُوْرِ الْفِتَنِ، بحوالہ حدیقۃ الصالحین مصنفہ مکرم مولانا ملک سیف الرحمٰن صاحب مرحوم حدیث نمبر 631)

హజ్రత్ ఇబ్నే ఉమర్ రజియల్లాహ్ అన్‌హుమా ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను విన్నాను. ఎవరైతే అల్లాహ్ తాలా పట్ల విధేయతను చూపకుండా తన చేతిని వెనుకకు లాగుకుంటారో వారు అల్లాహ్ తాలా ముందు (ప్రళయ దినమున) ఎలాంటి ఆధారం, కారణం లేకుండానే (నిస్సహాయ స్థితిలో) నిలబడుతారు. ఏ వ్యక్తి అయితే ఆ కాలపు ఇమాం బైఅత్

చేయకుండా మృతి చెందుతాడో అతడు మూర్ఖత్వపు మరియు దుర్మార్గపు మరణంను పొందినవాడు అవుతాడు. మరొక కథనములో ఈ విధముగా గలదు. ఎవరైతే జమాఅతు నుండి దూరంగా ఉంటూ మరణిస్తారో, వర్తమాన ఇమాం బైఅత్ చేయకుండా, జమాఅతు తో దూరంగా ఉండడం ఈ రెండు నిజానికి ఒకటే విషయం క్రిందికి వస్తాయి.

● عَنِ ابْنِ عَبَّاسٍ رضی اللہ عنہ عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ : مَنْ رَاٰى مِنْ اَمِيْرِهٖ شَيْئًا يَكْرَهُهٗ فَلْيَصْبِرْ عَلَيْهِ فَإِنَّهٗ مَنْ فَارَقَ الْجَمَاعَةَ شِبْرًا فَيَمُوْتُ مِيْتَةً جَاهِلِيَّةً ـ
(بخاری کتاب الفِتَن بَابُ قَوْلِ النَّبِيِّ سَتَرَوْنَ بَعْدِيْ اُمُوْرًا ، بحوالہ حدیقۃ الصالحین حدیث نمبر 632)

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజియల్లాహ్ అన్హు ఇలా ఉల్లేఖించారు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఏ వ్యక్తి అయితే తన నాయకుడు లేదా అమీర్‌లో తనకు నచ్చని ఏదేని విషయాన్ని చూసినప్పుడు ఆ వ్యక్తి సహనంను పాటించవలెను. ఎందుకనగా ఏ వ్యక్తి అయితే జమాఅతు నుండి ఒక చేతిదూరం వెనుకడగు వేసిన అతడు మూర్ఖత్వపు మరణాన్ని పొందినవాడు అవుతాడు.

● عَنِ الْحَرْثِ الْاَشْعَرِيِّ رَضِيَ اللهُ عَنْهُ اَنَّ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ اِنَّ اللهَ عَزَّ وَ جَلَّ اَمَرَ يَحْيَى بْنَ زَكَرِيَّا عَلَيْهِمَا السَّلَامَ بِخَمْسِ كَلِمَاتٍ ........ وَاَنَا اٰمُرُكُمْ بِخَمْسٍ اَللهُ اَمَرَنِيْ بِهِنَّ ، بِالْجَمَاعَةِ وَالسَّمْعِ وَالطَّاعَةِ وَالْهِجْرَةِ وَالْجِهَادِ فِيْ سَبِيْلِ اللهِ فَاِنَّهٗ مَنْ خَرَجَ مِنَ الْجَمَاعَةِ قِيْدَ شِبْرٍ فَقَدْ خَلَعَ رِبْقَةَ الْاِسْلَامِ مِنْ عُنُقِهٖ اِلَّا اَنْ يَّرْجِعَ وَمَا دَعَا بِدَعْوَى الْجَاهِلِيَّةِ فَهُوَ مِنْ جِثَاءِ جَهَنَّمَ قَالُوْا يَا رَسُوْلَ اللهِ وَاِنْ صَامَ وَاِنْ صَلّٰى قَالَ وَاِنْ صَامَ وَاِنْ صَلّٰى وَزَعَمَ اَنَّهٗ مُسْلِمٌ فَادْعُوا الْمُسْلِمِيْنَ بِاَسْمَائِهِمْ بِمَا سَمَّاهُمُ اللهُ عَزَّوَجَلَّ اَلْمُسْلِمِيْنَ الْمُؤْمِنِيْنَ عِبَادَ اللهِ عَزَّوَجَلَّ ـ (مسند احمد جلد ۵ صفحہ ۱۳۰، صفحہ ۲۰۲ صفحہ ۳۴۴، بحوالہ حدیقۃ الصالحین حدیث نمبر 158)

హజ్రత్ హార్‌సి అష్‌అరి రజి ఇలా ఉల్లేఖించారు: ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా హజ్రత్ యాహయా బిన్ జకరియ్యా అలైహిస్సలాంకు 5 విషయాలను పాటించమని ఆదేశించాడు. ..... అల్లాహ్ తాలా వాటిని నాకు కూడ ఆదేశించాడు. కావున నేను కూడ మిమ్ములను ఆ 5 విషయాలను పాటించమని సూచిస్తున్నాను. (1) జమాఅతుతో ముడిపడి ఉండండి. (2) వర్తమాన ఇమాం ఆదేశాలను పాటించండి. (3)వర్తమాన ఇమాం పట్ల విధేయతను చూపండి. (4) ధర్మరక్షణ కోసం జన్మస్థలమును వీడవలసి వచ్చినచో వదిలివేయుము. (5) అల్లాహ్ మార్గములో జిహాద్ చేయుము. కావున ఏ వ్యక్తి అయితే జమాఅత్ నుండి కొద్దిగా దూరమైనకూడ నిజానికి అతడు ఇస్లాం నుండి దూరం అయినట్లుగా భావించ బడును. ఒకవేళ అతడు మరల జమాఅతు వ్యవస్థలో చేరినచో పర్వాలేదు. ఏ వ్యక్తి అయితే మూర్ఖత్వపు విషయాల వైపు ప్రజలను ఆహ్వానించునో అతడు నరకానికి ఇంధనంగా మారిపోతాడు. అప్పుడు అనుచరులు ఇలా విన్నవించుకున్నారు. ఓ అల్లాహ్ ప్రవక్తా!. ఒకవేళ ఆ వ్యక్తి నమాజులు చదువుతూ, ఉపవాసాలను పాటించినచో....., అందుకు హుజూర్ (స) ఆం అతడు నమాజులు చదువుతూ, ఉపవాసాలు పాటించినను తనకు తాను స్వచ్ఛమైన ముస్లింగా భావించిన కూడ (నరకానికి ఇంధనంగా మారిపోతాడు). కాని ఓ వైభవోపేతుడైన అల్లాహ్ దాసులారా! మీరు ఈ విషయాన్ని గుర్తుంచుకొనుము. (ఇలాంటి పరిస్థితులు ఉన్నా కూడ) ఎవరతై తమను తాము ముసల్మానులుగా ప్రకటించుకుంటారో మీరు కూడ వారిని ముసల్మానులుగానే పిలువండి. ఎందుకనగా అల్లాహ్ (నిర్ధారించడం కోసం) ఈ సమాజీకులకు ముసల్మానులు మరియు విశ్వాసులు అని నామకరణం చేశాడు. (కావున తప్పొప్పులను భారంను మీరు అల్లాహ్‌పై వేయండి)

మొత్తానికి పైన పేర్కొనబడిన హదీస్‌ల ద్వారా తెలియునదేమనగా, ఇమాంతో ముడిపడి యుండడం, జమాఅతుతో ముడిపడి యుండడంను గూర్చి మన ప్రియతమ నాయకులు సయ్యదినా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం చాలా గట్టిగా ఆదేశించారు. ఎంతగా అనగా ఒకవేళ నీకు అన్యాయం జరిగినా కూడ, నీపై దౌర్జన్యం జరిగినా కూడ నీవు జమాఅతుతోనే ముడిపడి యుండుము. అంతేగాని జమాఅతుతో దూరంగా ఉండకుము. అల్లాహ్ తాలా మన ముస్లిం సోదరులకు కూడ అహ్మదియ్య ఖిలాఫతుతో, అహ్మదియ్య జమాఅతుతో ముడిపడి ఉంటూ తమ జీవితాన్ని చక్కదిద్దుకొను భాగ్యాన్ని కల్పించు గాక!. ఆమీన్. ఈ అహదీసులు ఏదో ఒక కారణం చేత జమాఅతు నుండి దూరమై తమ జీవితాలను నాశనం చేసుకున్న అహ్మదీయులకు కూడ వర్తిస్తాయి. అల్లాహ్ తాలా మనలను ఎల్లప్పుడు జమాఅతు వ్యవస్థతో మమేకం చేస్తూ మనస్ఫూర్తిగా ఖిలాఫతు పట్ల వినయ విధేయతలను ప్రదర్శించు భాగ్యాన్ని కల్పించుగాకా! ఆమీన్.

**(మన్సూర్ అహ్మద్ మస్రూర్, సంపాదకులు బదర్ వార పత్రిక)**

(24వ పేజీ తరువాత)

ఈ శతాబ్దములో మీరు ముజద్దిద్ (సంస్కర్తలుగా) నియమించబడ్డారు. జాతిపరంగా మిమ్ములను ఖులఫా (ఉత్తరాధికారులు)గా పేర్కొనబడెను. మీరే భవిష్యత్తు కాలములలో పిల్లల శిక్షణ అవసరాలను పూర్తి చేయవలసి వున్నది. ఇదే పద్ధతితో మీరు రానున్న కాలములలో ఉత్తమ రీతిలో పిల్లలకు శిక్షణ అందించగలరు. అల్లాహ్ తఆలా మిమ్ములను ఇందుకు అనుగ్రహించుగాక!"

(ఉపన్యాసము స్త్రీల జల్స సాలానా ఇంగ్లాండ్ 27 జూలై 1991)

చివరలో నేను మన ప్రియమైన ఇమామ్ హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి ఒక పంక్తిని చదివి నా ఉపన్యాసమును ముగింతును. వారిట్లనిరి.

"ఓ అహ్మదీ తల్లులారా! హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహివ సల్లం ఆదేశమునకు సమాధానమిస్తు ఈ కాలపు ఇమామ్‌ను గుర్తించి అతని విధేయతకు శిరసావహించి, ప్రపంచ వ్యతిరేకతను మూటగట్టుకొని మేము ఎల్లప్పుడు ప్రాపంచికముపై ధర్మమునకు ప్రాధాన్యతనిస్తామని ప్రతిజ్ఞ చేసిన ఓ అదృష్టవంతులైన తల్లులారా! తమ తమ ఆత్మ పరిశీలన చేసుకోండి. ఈ ప్రతిజ్ఞ నుండి మీరు దూరము పోతున్నారేమోనని గమనించండి. మనము ప్రాపంచికముపై ధర్మమునకు ప్రాధాన్యతనిచ్చుట మన వరకు మాత్రమే పరిమితమైనదా లేక దానిని ముందకు కొనసాగిస్తున్నామా, మనము దానిని ముందుకు నడిపిస్తున్నామా, ఈ ప్రతిజ్ఞనను భావితరాలకు అందిస్తున్నామా! మన ఒడిలో పెరుగుతున్న పిల్లలు దయామయుని దాసులు, సత్యమూర్తులనబడుటకు అర్హులైనారా? అల్లాహ్ తఆలా మనకు అప్పగించిన న్యాసములు, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహివ సల్లం సమాజములో చేర్పించి, అల్లాహ్ తఆలా సన్నిధిలో కానుకగా అందించాలని అల్లాహ్ తఆలా మనకు కలిగించిన సంతానమును, మనకు అప్పగించిన న్యాసమును తీర్చిదిద్దినామా? మనము మన పిల్లలు ఉత్తమ సమాజము అనబడుటకు అర్హులైనామా? అవునని సమాధానమైనచో శుభాకాంక్షలు. లేనిచో ఇదంతా పొందుటకు మీరు తమను తాము సంస్కరించుకోవలెను. అవసరమున్న చోట తమ భర్తలను కూడ ధర్మము వైపు ఆకర్షితులుగా మార్చుకొనుటకు ప్రయత్నించవలెను. తమ గృహ పరిసరాలను కూడ పవిత్రముగా మార్చుకొని పుణ్య, పవిత్ర స్థితిని పుట్టించే విధంగా భార్యాభర్తల బంధమును సిద్ధము చేసుకోవలెను. తద్వారా ప్రతి అహ్మదీ కుటుంబము ఒక పుణ్య, పవిత్ర సమాజమును స్థాపించునది కావలెను. ఫలితముగా జన్మించు శిశువు, పెరుగు శిశువు సత్యమూర్తులలో చేరవలెను. కావున తమ స్థాయి, అంతస్తును గుర్తించండి. ఒక్క అహ్మదీ మహిళ కూడ ఏదో సాధారణ సమాజ స్త్రీ కాదు. స్వర్గము మీ పాదాల క్రింద గలదని దైవ ప్రవక్త సల్లం శుభవార్త అందించిన తల్లులు మీరు. తన సంతానము ఇహపరలోక స్వర్గములకు వారసులు కావద్దని ఏ తల్లి కోరుకుంటుంది. కావున ఒక క్రొత్త సంకల్పముతో, ధైర్యము, దుఆతో కృషి చేస్తూ తమ పిల్లల శిక్షణ వైపు దృష్టి సారిచండి. దేవుని పవిత్ర ప్రవక్త, పవిత్ర మసీహ్ అలైహిస్సలాం దుఆలు మీకు తోడుగా వున్నందుకు మీరెంతో అదృష్టవంతురాళ్లు. ఓ అల్లాహ్! నువ్వు మాకు సహకరించుము. మా సంతానమును కూడ ఇస్లాంలో కొనసాగించుము. మీ సంతానమునకు సరియైన శిక్షణ అందించు భాగ్యము అల్లాహ్ తఆలా మీరందరికి ప్రసాదించుగాక! వారి హక్కులను చెల్లించువారగుదురు గాక! ఆమీన్.

(స్త్రీల జల్స సాలానా ఇంగ్లాండ్ 2003, అల్‌ఫజ్‌ల్ ఇంటర్నేషనల్ 29 ఆగస్టు 2003)

వ ఆఖిరు దవానా అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు
కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

# ఖిలాఫత్ సురక్షితమైన కోట...

**ఉపన్యాసం: కే తారీఖ్ అహ్మద్ గారు. ఇంచార్జ్ నూరుల్ ఇస్లాం ఖాదియాన్. జల్సా సాలాన ఖాదియాన్**

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం

"నేను నిశ్చయముగా ప్రపంచమునకు ఒక ప్రతినిధిని పంపనున్నాను" అని నీ ప్రభువు దేవదూతలతో అనినప్పుడు వారిట్లనిరి. " ప్రపంచములో నీవు అస్తవ్యస్త పరిస్థితిని, రక్తపాతమును కలిగించు వానిని పుట్టింతువా? నీ మహిమను మేము కీర్తించెదము. నీ పవిత్రతను ప్రస్తుతించెదము" అతడిట్లనెను, " మీకు తెలియనిదంతయు నిశ్చయముగా నేనెరుగుదును." (బఖ్రాహ్: 31)

صدق سے میری طرف آؤ اسی میں خیر ہے
ہیں درندے ہر طرف میں عافیت کا ہوں حصار

హజ్రత్ సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు:

"నేటి కాలపు రక్షణకోటను నేను. నాలో ప్రవేశించిన వారు దొంగలు, ధోపిడి దారులు, కౄరుల నుండి తమను తాము రక్షించుకుంటారు. కాని ఎవరైతే నా కోట గోడల నుండి దూరంగా ఉంటారో వారిని నలువైపుల నుండి మరణం ఆవహిస్తుంది. చివరికి అతని మృతదేహం కూడ లభించదు. " (ఫతహ్ ఇస్లాం , పుట 34)

గౌరవనీయులైన సభాధ్యక్షులకు, శ్రోతలకు అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్కాతహు. నా ఉపన్యాస శీర్షిక పేరు "ఖిలాఫత్ రక్షణ కోట" ను మీరు విన్నారు.

శ్రోతలారా! హజ్రత్ ఆదం (అ) ఖిలాఫత్ ప్రారంభములో సృష్టికర్త మరియు దేవదూతల మధ్య జరిగిన ఈ సంభాషణల పరం ఒక విషయాన్ని ఎంతో స్పష్టముగా తెలియజేస్తుంది. అదేమనగా శాంతిప్రదాతగా నిలిచే ఖలీఫా వెంట హింస, రక్తపాతం, అలజడుల మేఘాలు నల్లగా అలముకోవడాన్ని చూసి ఈ విపత్తుకు కారకులు ఎవరు? మరి ఈ ప్రపంచం నుండి ఈ దౌర్జన్యం, దుర్మార్గంను రూపుమాపు వారు ఎవరు? అనే విషయాన్ని వాస్తవానికి దేవదూతలు కూడ గ్రహించలేక పోయారు. కాని అల్లాహ్ తాలా యొక్క సంక్షిప్త సమాధానం **ఇన్ని అలము మాలా తఅలమూన్** అనగా మీకు తెలియని విషయాలన్నింటిని నిశ్చయముగా నేను బాగుగా ఎరుగుదును అనునది మాత్రం దేవదూతలను మౌనంగా ఉండునట్లు చేసింది.

ప్రపంచ చరిత్ర ఇచ్చిన సాక్ష్యమేమనగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క విధి, తన అత్యంత శక్తిసామర్థ్యములతో, చిత్ర విచిత్రమైన ప్రదర్శనలతో ఖిలాఫత్ రక్షణ కోట అనే శీర్షికను చాలా స్పష్టంగా మరియు ప్రకాశవంతంగా వ్యక్తపరిచింది, అప్పుడు జిన్నాతులు మరియు మానవులు తమ అజ్ఞానమును అంగీకరిస్తూ సాష్టాంగంగా పడిపోయారు.

ఈ శీర్షిక ఒక్క కథ గాదు, ఇది నిరంతరాయంగా కొనసాగుతు ఉంటుంది . దీనికి ముగింపు లేదు. అల్ హందులిల్లాహ్. మనం ఎంతో అదృష్టవంతమైన జమాఅత్ సభ్యులము. ఖిలాఫత్ శుభములను, అనుగ్రహాలను, దాని వలన లభించు రక్షణకు చెందిన విశ్వాస భరిత దృశ్యాలకు మనం ప్రత్యక్ష సాక్షులము. అంతేగాకా అనుక్షణం మనం ఆయా సంకేతాలను చూస్తూనే ఉన్నాము.

اِحسان اس کے ہم پہ ہیں بے حدو بیکراں
جو گن سکے اُنہیں نہیں ایسی کوئی زباں

ఖిలాఫత్ వ్యవస్థ చాలా శుభప్రదమైన వ్యవస్థ, దీని ద్వారా ప్రవక్తత్వం యొక్క సూర్యుడు స్పష్టంగా అస్తమించిన తర్వాత, అల్లాహ్ తఆలా ప్రవక్తుత్వ చంద్రుడి యొక్క ఉదయానికి ఏర్పాట్లు చేస్తాడు. అంతేగాకా ప్రవక్త మరణం వలన ఒక నూతన సమాజాన్నికి కలిగే తీవ్రబాధ మరియు వాటి ప్రభావాల నుండి కాపాడుతాడు.

ఖిలాఫత్ వ్యవస్థను అల్లాహ్ తాలా విశ్వాసుల సమాజానికి వారి ఆధ్యాత్మిక పరిజ్ఞానం మరియు పురోగతి కోసం అనుగ్రహిస్తాడు. ఇదొక గొప్ప అనుగ్రహం. కాని ఇది విశ్వాసం మరియు సత్కార్యముల ఆచరణల నిబంధనలతో ముడిపడి యున్నది. ఈ దేవుని అనుగ్రహం ఒక దైవత్రాడును పోలినట్లు ఉంటుంది. ఈ త్రాడును గట్టిగా పట్టుకోవడం అనేది విశ్వాసులకు, వారి విశ్వాస ధృవీకరణ వంటింది. అంతేగాకుండా శాంతి సామరస్యతలు మరియు ఆధ్యాత్మిక పురోగతికి హామీ వంటిది.

శ్రోతలారా! నేడు ప్రపంచం ప్రమాదాలు మరియు చిక్కులలో చిక్కుకొని ఉండడాన్ని మనం రోజు చూస్తున్నాము. నేటి కాలపు పరిస్థితులను గూర్చి వివరిస్తూ హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆ రోజులలోనే ఈ విధముగా హెచ్చరించారు.

ఓ యూరోప్ నీవు కూడ సురక్షితముగా లేవు. ఓ ఆసియా నీవు కూడ క్షేమముగా లేవు. ఓ ద్వీపవాసులరా! ఏ కృత్రిమ దేవుడు మీకు సహాయం చేయడు. నగరాలు కూలిపోవడాన్ని నేను చూస్తున్నాను. జనాలను నిర్జనంగా చూస్తున్నాను. ఆ ఏకేశ్వరుడు చాలా కాలం వరకు మౌనంగా ఉండిపోయాడు. అతని కన్నుల ముందే నీచపు పనులు చేయబడ్డాయి. అయినా కూడ అతడు మౌనంగానే ఉన్నాడు. కానీ ఇప్పుడు అతడు తన దైవత్వపు ముఖమును చూపుదలుచుకున్నాడు. వినాలనుకునే వారు వినండి. ఇక సమయం దూరం లేదు. దేవుని అభయంలో అందరిని ప్రోగు చేయడానికి నేను ప్రయత్నించాను. కాని దేవుని ఆకాంక్షకూడ నెరవేరవలసి యున్నది. నేను సత్యమును పలుకుతున్నాను. ఈ దేశ పరిస్థితి కూడ రోజు రోజుకు దిగజారిపోతుంది. నూహ్ కాలము మీ కళ్ళ ముందు కదలాడుతుంది. లూథ్ భూభాగంలో జరిగిన ఘటనలను మీరు మీ కన్నులతో చూస్తారు. కాని దేవుడు కోపగించుకోవడంలో నెమ్మది. ప్రాయశ్చిత్తం చేసుకోండి, ఫలితముగా కరుణించబడుతారు. దేవున్ని మర్చిపోవువాడు ఒక కీటకం లాంటివాడు. అతనికి భయపడని వాడు శవంతో సమానం, సజీవుడు కాలేడు. "

(హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 268)

ఈ రోజు మానవాళి పరిస్థితి కుంతుమ్ అలా షిఫా హుఫ్రతన్ మినన్నార్ ను పోలినట్లు ఉన్నది. నేడు ప్రపంచం ఒక భారీ విపత్తు అంచున నిలబడి ఉంది. నేడు ప్రపంచంలో ఆందోళన మరియు భయం వాతావరణం నెలకొని యున్నది. యుద్ధ మేఘాలు కమ్ముకొని ఉన్నాయి. ప్రపంచ ప్రజలకు నేడు ప్రాపంచిక అవసరాలతో పాటు శాంతి, సామరస్యతలు, శ్రేయస్సుల అవసరం కూడ చాలా ఉంది. ఇలాంటిఅవసరం గతంలో ఎన్నడు రాలేదు. మూడవ ప్రపంచ యుద్ధ ప్రమాదాలు తలెత్తుతున్నాయి. ఇలాంటి పరిస్థితులలో ప్రపంచంలో మానవత్వం, సానుభూతి, అసాధారణమైన మానవ సేవా కార్యక్రమాలతో పాటు, మానవ జాతి మనుగడకు దుఆలు చేయుటకు ఒక పవిత్రమైన ఆకాశ వ్యవస్థగా అహ్మదియ్య ఖిలాఫత్ అందుబాటులో ఉన్నది. నేడు ప్రపంచంలో శాంతి సమారస్యతల కోసం అహ్మదియ్య ఖిలాఫత్ చేస్తున్నటువంటి ప్రయత్నాలకు మరెక్కడ ఉదాహరణలు లేవు. మన ప్రియమైన ఇమామ్ హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మూడవ ప్రపంచ యుద్ధం గురించి ప్రపంచాన్ని నిరంతరం హెచ్చరిస్తూ వస్తున్నారు. శాంతి, సామరస్యతలు, ప్రేమాభిమనాలను పెంపొందించుటకు ఈ ప్రపంచ నాయకుడు ఒక్కరే ప్రయత్నిస్తున్నారు. వారిని విశ్వసించడం మన అదృష్టం. కానీ వారిని నమ్మని వారి కోసం కూడ వారు వారిని నమ్మేవారి మనుగడ కోసం బాధపడుతున్నట్లుగా, ప్రార్థనలు చేస్తున్నట్లుగా బాధపడుతుంటారు, ప్రార్థనలు చేస్తుంటారు. ఎందుకనగా నేటి కాలంలో కేవలం అహ్మదియ్య ఖిలాఫత్ ఒక్కటే రక్షణ కవచంగా నిలిచి యున్నది.

నేడు నాస్తికత్వం పెరుగడం వలన మరియు ప్రజలు తమ సృష్టికర్త మరియు వారి సృష్టికర్త గురించి మర్చిపోవడం వలన, ప్రజలు తమ వ్యక్తిగత మరియు సామూహిక అభద్రత మరియు అశాంతికి గురవుచున్నారు. కాని మన ప్రియమైన ఇమాం ప్రపంచీకులను నిజమైన రక్షణ కోసం అనగా దేవున్ని గుర్తించమని ప్రోత్సహిస్తున్నారు. హుజూర్ అన్వర్ అనేక సమావేశాలలో అసంఖ్యామైన ఖుర్ఆన్

సూక్తులను, మరియు చారిత్రక ఉదాహరణలను వివరిస్తూ దేవుని ఉనికి గుర్తించడం మరియు దేవుని హక్కులను, అతని దాసుల హక్కులను చెల్లించడం ద్వారనే, న్యాయబద్ధతను పాటించడం వలనే ప్రపంచంలో సుస్థిరమైన శాంతి నెలకొంటుందని నిరూపించారు. సయ్యదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు జల్సా సాలాన జర్మనీ 2022 సందర్భములో ఇలా తెలిపారు.

కాబట్టి, ప్రపంచంలో నిజమైన శాంతిని తీసుకురావడానికి, ఈ నమ్మకం మరియు అభ్యాసం ప్రభావవంతంగా ఉంటుంది, ప్రపంచంలో ప్రజలందరూ శాంతితో జీవించాలని కోరుకునే దేవుడు ఉన్నాడని గుర్తించనంత వరకు, ఒక మహోన్నతమైన శక్తిని మనం అంగీకరించనంత వరకు, అతని ప్రేమ మన మనస్సులో పుట్టనంత వరకు నిజమైన శాంతి స్థాపించబడదు. అల్లాహ్ తాలాయే నిజమైన శాంతిని స్థాపించగలడు అనే విశ్వాసాన్ని కేవలం ఇస్లాం మరియు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ప్రవేశపెట్టడం జరిగింది. ప్రజలలో నిజమైన సోదరత్వం జనించనంత వరకు నిజమైన శాంతి భద్రతలు నెలకొనలేవు. మరియు అల్లాహ్ తాలాను విశ్వసించనంత వరకు నిజమైన సోదరభావం నెలకొనలేదు. ”

సయ్యదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ప్రపంచానికి చెందిన అనేక మంది దేశాధిపతులకు శాంతి స్థాపన నెలకొలపాలని లేఖల ద్వారా సూచించారు.

దివి 8 మార్చి 2012న హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు అమెరికా అధ్యక్షుడు బరాక్ ఒబామాను ఉద్దేశిస్తూ ఈ విధముగా లేఖ వ్రాసారు.

“ ప్రపంచంలో శాంతి సామరస్యతలు రోజు రోజుకు కనుమరుగు అవడాన్ని చూస్తుంటే మీకు ఈ లేఖ వ్రాయాలని నాకు అనిపించింది. ఎందుకనగా మీరు యునటైడ్ అమెరికా దేశాలకు అధిపతి. పైగా మీ దేశం సూపర్ పవర్ కల్గిన దేశం. ……. నేను మీతో మరియు ఇతర ప్రపంచ దేశాల అధిపతులతో చేయు విన్నపమేనగా, ప్రపంచంలో శాంతి స్థాపన కోసం మీవంతుగా మీరు కూడ ప్రయత్నం చేయండి. …. అల్లాహ్ తాలా మీకు మరియు ఈ ప్రపంచ నాయకులందరికి ఈ సందేశాన్ని అర్థం చేసుకునే మరియు ఇందుకు అనుగుణముగా నడుచుకునే భాగ్యాన్ని కల్పించుగాకా!. ”

అదే విధముగా సయ్యదినా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ప్రపంచ సంక్షోభ నిర్మూలన ప్రసంగాలలో భాగంగా యార్కు విశ్వవిద్యాలయం ఓంటేర్యా కెనడాలో ఈ విధముగా ప్రసంగించారు.

“ఒకవేళ మనం నిజమైన శాంతిని సుస్థిర పర్చాలనుకున్నచో అందుకు మనం న్యాయబద్ధముగా నడుచుకోవాలి. మనం న్యాయం, ధర్మమునకు ప్రాధాన్యతను ఇవ్వాలి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారు ఎంతో అందముగా ఈ విషయాన్ని ప్రస్తావించారు. అనగా ఇతరుల కొరకు కూడ నీకోసం నీవు ఇష్టపడుదానినే ఇష్టపడుము అని సూచించారు. కావున మనం కేవలం మన ప్రయోజనాల కోసమే కాకుండా విశాల దృక్పథంతో ప్రపంచ ప్రయోజనాలను దృష్టియందుంచుకొని పని చేయాలి. నేటి కాలంలో ఈ విధానం ద్వారనే మనం నిజమైన శాంతిని స్థాపించగలము. ”

(దివి:28 అక్టోబర్ 2016, యార్కు యూనివర్సిటి, ఒంటోరియో, కెనడా)


ఖిలాఫతు ఆధ్వర్యంలో రక్షణ లభించు ఒక ఉదాహరణను నేను ఇక్కడ మీముందు తెలియజేయుచున్నాను. కరోనా మహమ్మారి ప్రబలిన తరువాత, సామూహిక పూజలు చేసే ప్రపంచంలోని చాలా మత సమూహాలు సంకోచనలో పడ్డాయి. అంతేగాకా ఏమిచేయాలో తెలియక దిక్కుతోచని స్థితికి చేరుకున్నాయి. ముసల్మానుల కుటుంబాలలో మస్జిదుకు బదులుగా ఇళ్ళలోనే 5 పూటల నమాజు మరియు జుమా నమాజు చేసుకోను విషయంలో వాధోపవాధనలు జరిగాయి. కొన్ని చోట్ల ఈ వాధనలు ఘర్షణలకు దారి తీసింది. కొందరు ఎంత తీవ్రముగా వ్యవహరించారనగా, మినహాయింపు ఉన్నప్పటికి కూడ బలవంతముగా మస్జిదులోకి ప్రవేశించి ఎలాంటి జాగ్రతలు పాటించకుండా సామూహికముగా నమాజులు సల్పడం ప్రారంభించారు. తప్పనిసరిగా ప్రకటించారు. ఫలితముగా నష్టాన్ని చూడవలసి వచ్చింది. మరికొందరు జాగ్రతల పేరుతో నమాజులు చేయడమే మానివేశారు. కాని అహ్మదియ్య జమాఅతు ఇమాం గారు 27 మార్చి 2020న తమ కార్యాలయం నుండి ప్రసారం చేసిన ప్రత్యేక సందేశంలో ప్రపంచ వ్యాప్తముగా ఉన్నటు వంటి అహ్మదీయులకు ఈ మహామ్మారి దృష్ట్యా తమ తమ ఇళ్ళలోనే నమాజులు మరియు జుమా నమాజును చదువుకోవచ్చని పలు సూచనలు చేశారు. అందుకు వర్తమాన ఖలీఫా గారికి కుడి, ఎడమ భుజాలుగా నిలుచునట్టి జమాఅతు వ్యవస్థలు ముందుకు వచ్చి సాధ్యమైన అన్ని మార్గల ద్వారా అహ్మదీయులకు తమ తమ ఇళ్ళలో నమాజులు సల్పుకోవడం కోసం తగిన అన్ని విధానాలను, పద్దతులను నేర్పించడం జరిగింది. ఫలితముగా అహ్మదీయుల ఇళ్ళులో ఆటంకాలు లేకుండా నమాజుల పరంపర కొనసాగింది. కాని వర్తమాన ఇమాంను విశ్వసించని వారి పరిస్థితిని చూసినచో వారు రకరకాల సమస్యలలో చిక్కుకోవడాన్ని మనంచూడవచ్చును. అంతేగాకా ఈ పరిస్థితులలో ఖిలాఫతు శుభముల వలన భయాందోళనలు దూరమవడమే గాకుండా విధిగావించబడిన బాధ్యతలను కూడ ఎలాంటి ఆటంకం లేకుండా నిర్వహించడం జరిగింది. ఇలా ఎందుకు జరుగదు. ఖిలాఫతు రక్షణ కోటయే కదా!.

మొత్తానికి ఖిలాఫత్ వ్యవస్థ ఒకవైపు విశ్వాసం అనే దృఢమైన శిలను పునాదులుగా మార్చుకోగా, మరోవైపు దాని కోట గోడలు సకల లోకాల సంరక్షకుడి సింహాసాన్ని తాకుచున్నది. అక్కడి నుండియే అల్లాహ్ తాలా యొక్క సహాయ సహకారాలు, మరియు సురక్షణ చర్యల వెలుగులు ఎల్లవేళల ప్రకాశిస్తూనే ఉన్నాయి.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి దుఆల ఫలితంగా మరియు వారు ఇస్తున్నటు వంటి ఓదార్పు మరియు ప్రోత్సాహకరమైన మాటల ద్వారా, జమాఅతు సభ్యుల హృదయాలు సంతృప్తితో నిండిపోతుంటాయి. పైగా వారికి శాంతి మరియు భద్రతకు హామీ చేకూరుతుంది. హుజూర్ అన్వర్ గారి ప్రైవేట్ సేక్రటరి గౌ॥ మునీర్ జావేద్ గారు ఇలా తెలిపారు.

“మే 4, 2006 గురువారం, హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తన పర్యటనలో భాగంగా ఫజీలోని నానిది ప్రాంతంలో ఉన్నారు. రాత్రి సుమారు 2గంటల 30 నిమిషాలకు రబ్వా, లండన్, మరియు ప్రపంచ వివిధ దేశాల నుండి ఫోన్‌లు రావడం ప్రారంభమైనాయి. ఆ సమయంలో టీ.విలో ఒక వార్త ప్రసారమవు చున్నది. ఆ వార్త ప్రకారం చాలా పెద్ద సునామి తూఫాన్ ఫిజి దేశానికి ప్రక్కనే ఉన్నటు వంటి దీవులను అతులాకుతులం చేస్తుంది. ఈ తూఫాన్ శక్తి పరంగా చూసినచో ఇండోనేషియాలో వచ్చిన సునామి కంటే ఎన్నో రెట్లు ఎక్కువది. ఆ సునామియే లక్షలాది మందిని నీటిలో సమాధి చేసింది. ప్రపంచానికి చెందిన అనేక దేశాలలో విధ్వసం సృష్టించింది. కావున నేను కూడ టీ.వి చూడగా ఈ తూఫాన్ క్రమక్రమంగా చాలా వేగంగా, బలంగా విస్తరిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఉదయం వరకు ఫిజిలోని నానిది ప్రాంతం మొత్తం నీట మునిగే ప్రమాదం ఉన్నదని తెల్పుచున్నాయి. ఉదయం నాలుగు గంటల 30 నిమిషాలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఫజర్ నమాజ్ సల్పుటకు వచ్చినప్పుడు హుజూర్ అన్వర్ గారికి ఈ తూఫాన్‌ను గూర్చి తెల్పడం మరియు నివేధికలను సమర్పించడం జరిగింది. ఫోన్‌ల ద్వారా సమాచారం తెలుసుకుంటున్న వారిని గూర్చి కూడ హుజూర్ అన్వర్ గారికి తెలిపారు. హుజూర్ అన్వర్ ఫజర్ నమాజ్ చదువించారు. చాలా పెద్ద సాష్టాంగం చేయించారు. దేవుని సన్నిదిలో అభ్యర్థించారు. నమాజును ముగించిన తరువాత మసీహ్ గారి ఖలీఫా



జమాఅతు సభ్యులను ఉద్దేశించి ఆందోళన చెందవలసిన అవసరం ఏమియు లేదు. అల్లాహ్ తాలా అనుగ్రహిస్తాడు. ఎలాంటి నష్టం వాటిల్లదు అని ధైర్యానిచ్చారు. ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బిన్రస్రిహిల్ అజీజ్ గారు తిరిగి వసతి గృహానికి వెళ్ళారు. ఆ తరువాత మేము మామా వసతి గృహాలకు వచ్చి టీ.వీలు చూడగా ఆ తూఫాన్ యొక్క ఉధృక్తి తగ్గిందని, నెమ్మది నెమ్మదిగా ఆ సునామి అంతరించిపోతుందని వార్తలు ప్రసారం కాసాగాయి. ఆ తరువాత సుమారు 2 నుండి 2 గంటల 30 నిమిషాల వ్యవధిలోనే ఆ తూఫాన్ నామరూపాలు లేకుండా పోయిందనే వార్తలు ప్రసారమయ్యాయి. మొత్తానికి ప్రపంచం ఆ సమయంలో ఒక అద్భుత దృశ్యాన్ని చూచింది. కొన్ని గంటలలో లక్షలాది మందిని నీటిలో ముంచివేసే తూఫాన్, చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో విధ్వంసం సృష్టించునట్టి ఆ తూఫాన్ వర్తమాన ఖలీఫా గారి దుఆల వలన కొన్ని గంటలలోనే నామరూపాలు లేకుండా పోయింది. ఆ రోజు ఫిజి వార్త పత్రికలలో సునామి అంతరించిపోవడం అద్భుతం అని పెద్ద పెద్ద శీర్షికలతో కథనాలను ప్రచురించాయి. ”

అన్నూర్ అధ్యాయపు 56వ సూక్తి ఇస్తఖ్లాఫ్ సూక్తిలో అల్లాహ్ తాలా ఖిలాఫత్ యొక్క ఏయే అనుగ్రహాలను గూర్చి ప్రస్తావించినాడో అక్కడే ఈ విషయాన్ని గూర్చి ప్రస్తావించాడు. అనగా వారి భయాందోళన స్థితి తరువాత తప్పకుండా శాంతియుత స్థితికి మార్చుతాడు. అనగా అల్లాహ్ తాలా ఈ వాగ్దానం కూడ చేశాడు. ఈ వైభవోపేతమైన అనుగ్రహాల శుభములతో మరొక అనగా మూడవ అనుగ్రహం ఈ విశ్వాస జమాఅతుకు అనుగ్రహించాడు. ఎప్పుడు కూడ వారికి ఏదైన ఆందోళనకల్గించు స్థితి ఏర్పడినచో అల్లాహ్ తాలా ఆ స్థితిని కూడ శాంతి, సామరస్యములతో కూడిన వాతవరణంగా మార్చును. ఈ క్రమంలోనే హాలాండ్‌కు చెందిన ఒక ఘటనను మీ ముందు వినిపిస్తాను.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బిన్రస్రిహిల్ అజీజ్ తమ జుమా ప్రసంగం 9 డిసంబర్ 2011లో ఇలా తెలిపారు.

“ కొన్ని రోజుల క్రితం నేను యూరప్ పర్యటనకు వెళ్ళాను. అక్కడి నుండి తిరిగి వచ్చు క్రమంలో హాలెండ్‌లో ఒక జుమా నమాజు చదువించాను. అక్కడ నేను ఒక రాజకీయ నాయకుడితో పార్లమెంట్ సభ్యుడితో మరొక పార్టీకి చెందిన నాయకుడు ఖైరత్ విల్డర్‌కు జుమా ప్రసంగం ద్వారా ఒక సందేశాన్ని ఇచ్చాను. ఆ సందేశమేమనగా మీరు ఇస్లాంకు వ్యతిరేకముగా మరియు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కు వ్యతిరేకముగా తెలిసి తెలిసి శత్రుత్వమును పెంచుకొంటున్నారు. నీచమైన, దుర్భాషమైన పదాలను పలుకుతున్నారు. శత్రుత్వంలో హద్దులు దాటి వెళ్ళుచున్నారు. ఇట్టి చర్యల నుండి బయటికి రండి. లేనిచో అలికిడి రాని దేవుని కర్రకు భయపడండి. అది దాని సమయానుగుణముగా మీలాంటి వారందరిని నాశనం చేస్తుంది. మిమ్ములను పట్టుకొని మట్టుబెట్టు శక్తిని అల్లాహ్ కల్గియున్నాడు. నేను ఈ విషయాన్ని కూడ ప్రస్తావించాను. మా వద్ద ఎలాంటి అధికారం లేదు. మేము దుఆలతో మీలాంటి వారిని ఎదుర్కొంటాము. ఈ జుమా సారంశంను ప్రెస్ రిలీజ్‌గా తయారు చేసి మన ప్రెస్ సెక్షన్ వారు పంపించారు. వారి ఇంచార్జ్ ఈ ప్రెస్ రిలీజ్ తయారు చేసి నా వద్దకు తీసుకవచ్చినప్పుడు మిగిలిన పదాలను వారు వ్రాసారు. కనా ఈ పదాలను వారు వ్రాయలేదు. అందుకు నేను వారితో మీరు ఆయా పదాలను కూడ తప్పకుండా జోడించండి. అనగా మా వద్ద ప్రాపంచిక ఆయుధాలు ఏమియు లేవు. ఇదే విషయాన్ని నేను ప్రస్తావించాను. కాని మేము దుఆలు చేస్తాము. నీవు నీలాంటి వారందరు నాశనమైపోతారు. వాస్తవం కూడ ఇదే. మన శత్రువులందరితో , మన వ్యతిరేకులందరితో మనం ఆధారాల ద్వారా లేదా అన్నింటిని మించి దుఆల ద్వారా పోరాడుతాము. మొత్తానికి ఈ ప్రెస్ రిలీజ్ రాజకీయ నాయకుడైన ఖైరత్ వల్డర్ వరకు చేరింది. అతడు కూడ దానిని చదివాడు. ఆ తరువాత తన ప్రభుత్వానికి ఒక లేఖ వ్రాసాడు. ఈ క్రమంలో ప్రభుత్వాన్ని, హెూం మినిష్టరును కొన్ని ప్రశ్నలు అడిగాడు. ఈ ప్రశ్నలు అక్కడి ప్రెస్‌లో ప్రచురించగానే అక్కడి జమాఅత్ సభ్యులు అతడు ఇలాంటి ప్రశ్నలను సంధించాడు అని నాకు లేఖ వ్రాసారు. జమాఅతు వారికి కొద్దిపాటి భయం పట్టుకున్నట్లు నాకు అనిపించింది. అందుకు నేను వారితో ఒకవేళ హెూం కార్యాలయము నుండి మిమ్ములను అడిగినచో మీరు భయపడకండి. చింతించకండి. స్పష్టముగా మన అభిప్రాయాన్ని తెలియజేయండి అని తెలిపాను. ఆ వ్యక్తియే ముందు ప్రారంభించాడు. అతడే తప్పుడు చేష్టలకు పాల్పడుతున్నాడు. అతడే ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పై తప్పుడు సినిమాలను రూపొందిస్తున్నాడు. చాలా దుర్భాషలాడుచున్నాడు. ఇస్లాంకు తలవంపులు తీసుకవస్తున్నాడు. మేము కేవలం సమాధానం మాత్రమే ఇచ్చాము. అందులో మేము కేవలం ఈ విధముగానే పేర్కొన్నాము. అల్లాహ్ తాలా తన ప్రవక్త పట్ల పౌరుషాన్ని కల్గియున్నాడు. అతడు పట్టుకుంటాడు. అల్లాహ్ తాలాకు భయపడాలి.

మొత్తానికి అతడు తన ప్రభుత్వానికి ఈ క్రింది ప్రశ్నలను పంపించాడు. అతడు ప్రశ్నలు పంపించిన కొన్ని రోజుల తరువాత అక్కడి ప్రభుత్వం కూడ అతనికి సమాధానాలను పంపించింది. ఆయా సమాధానాలను వార్తల వారు ప్రచురించారు.

విల్డర్ అడిగిన మొదటి ప్రశ్న ఏమిటనగా, హాలాండ్ రాజకీయ నాయకుడైన ఖైరత్ వల్డర్‌కు ప్రపంచ ముస్లిం మార్గదర్శకులు హెచ్చరిక అనే శీర్షికను బహుశా మీరు చదివేఉంటారు. అనగా హాలాండ్ హెూంమినిష్టర్ కు తెలుసునా?. అందుకు హెూం మినిష్టర్ కార్యాలయం నుండి అవును మాకు ఆ విషయం తెలుసు అని సమాధానంను ఇచ్చారు. ఆ శీర్షికను నేను కూడ చదివాను.

ఆ తరువాత మరల అతడు( నా పేరును తీసుకొని ) మిర్జా మస్రూర్ అహ్మద్ ఇలా అన్నారు. మీరు వినండి! మీ పార్టీ మరియు మీలాంటి వారు అందరు చివరికి అంతరించిపోతారు. ఈ పదాలను విల్డర్ హెూం మినిష్టర్‌కు వ్రాసాడు. ఆ తరువాత అతడే ఈ వాక్యాన్ని విశ్లేషిస్తూ ఇలా వ్రాసాడు. ఇలాంటి అలజడులను సృష్టించు ప్రసంగాలపై హెూం మినిష్టర్ కార్యాలయం వారు ఇస్లామీయ వ్యవస్థలకు వ్యతిరేకముగా ఎలాంటి చర్యలు తీసుకోవాలని చూస్తుంది?. అందుకు డిచ్ హెూం మినిష్టర్ నుండి ఈ విధముగా సమాధానం ఇచ్చారు. ప్రెస్ రిలీజ్ ప్రకారం మిర్జా మస్రూర్ అహ్మద్ ఇలా అన్నారు. అనగా ఇలాంటి వారు, వర్గీయులు ఏదేని అలజడులు, ఇతర సెక్యూలర్ విధానాల ద్వారా కాకుండా కేవలం దుఆల వలన నాశనం అయిపోతారు అని పేర్కొన్నారు. ఈ ప్రస్తావనలో అలజడులు సృష్టించు ఏ అంశం కూడ మాకు కనిపించడం లేదు. లేదా అలజడులను రెపుతుందని కనిపించడం లేదు. అందుకే అహ్మదియ్య ముస్లిం జమాఅతు కు వ్యతిరేకముగా చర్యలు తీసుకోవడానికి నాకు ఎలాంటి కారణం లభించలేదు. ఆ తరువాత అతడు అడిగిన మూడవ ప్రశ్న ఏమిటనగా, అహ్మదియ్య ముస్లిం హాలాండ్ మరియు ప్రపంచ వ్యాప్త అహ్మదియ్య జమాఅత్ ముస్లింకు మరియు మస్రూర్ అహ్మద్‌కు ఉన్న సంబంధం ఏమిటి?. అందుకు డచ్ ప్రభుత్వం ఈ విధముగా సమాధానం ఇచ్చింది. అహ్మదియ్య ముస్లిం హాలాండ్ మరియు అంతర్జాతీయ్య అహ్మదియ్య ముస్లిం జమాఅతు నిజానికి ఒక్కటే. ”

కావున ఖిలాఫత్ ఒక కోటవంటింది. దాని గోడలు భయాందోళనల నుండి కాపాడుతాయి. దాంబికుల వలన కలిగే భయమే గాని, వ్యతిరేకుల వలన కలిగే భయమే గాని యుద్ధానికి చెందిన భయమే గాని, లేదా రాజకీయ పరమైన భయమే గాని. ఏ వర్గము వారి నుండి ఎదురైన, లేక చక్రవర్తుల నుండి ఎదురైన అన్ని సందర్భాలలో ఖిలాఫత్ శాంతినిలయముగా నిలుస్తుంది. పెద్ద పెద్ద రాజ్యాలు కూడ దానికి ఎలాంటి నష్టాన్ని కల్గించలేవు. చరిత్రను చూసినచో ఏ ప్రభుత్వాలు అయితే నిజమైన ఖిలాఫత్‌తో పోటి పడుతాయో ఆయా ప్రభుత్వాలు తునాతునకలైపోయాయి.

ఖిలాఫత్ ఒక జీవాధార వృక్షం లాంటిది. ఎవరతై దీనితో అనుసంధానమై ఉంటారో అనగా లేఖల ద్వారా గాని, హుజూర్ అన్వర్ కోసం దుఆలు చేస్తూ గాని, తమను తాను హుజూర్ సమావేశాలలో భాగంగా చేసుకుంటారో వారందరిని అల్లాహ్ తాలా సురక్షితముగా కాపాడుతాడు.

ఐవరి కోస్ట్‌కు చెందిన ఒక యువకుడు పైలట్‌గా ఉద్యోగం చేస్తున్నాడు. ఒక సంవత్సరం కోర్సుకోసం బెల్జియం వచ్చాడు. ఇక్కడే హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బిన్రస్రిహిల్ అజీజ్ ను కలిసే భాగ్యాన్ని పొందాడు. ఈ క్రమంలోనే ఆ యువకుడు ఇలా తెలిపాడు. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలాదుఆల వలనే అతడు అతడు పైలట్‌గా ఎన్నుకోబడ్డాడు.

ఘటన ఈ విధముగా గలదు. కొన్ని సంవత్సరాల క్రితం అతడు ఐవరికోస్ట్ జల్సా సాలానకు వచ్చినప్పుడు అక్కడ అతని మిత్రుడు ఒకరు వారితో ఇలా అన్నాడు. ఐవరికోస్ట్ ప్రభుత్వం అక్కడి ప్రజలకు ఉద్యోగ అవకాశాలను కల్పించడం కోసం ఒక పరీక్షను నిర్వహిస్తున్నది. కాని అప్లికేషన్ సమర్పించు సమయం ముగిసిపోయింది. మరల వారు ఇలా తెలిపారు. సమయం గడిచిపోయినా కూడ నేను హుజూర్ అన్వర్ గారి సన్నిధికి దుఆల కోసం లేఖ వ్రాసాను. ఆ తరువాత నేను అప్లికెషన్‌ను

సమర్పించాను. కొన్ని రోజుల తరువాత నాకు ఒక సమాధానం వచ్చింది. నిజానికి నీవు సమయం దాటిని తరువాత అప్లికేషన్ ను పంపించావు. అయినా కూడ మేము మీకు అనుమతిని ఇస్తున్నాము. మీరు ఈ పరిక్షను వ్రాయవచ్చును. ఆ తరువాత పోటి పరిక్షను నిర్వహించారు. అలా వెయ్యి మంది అభ్యర్థులలో నుండి కేవలం 15 మందిని మాత్రమే ఎన్నుకున్నారు. వారిలో నేను ఒకడిని. మరల వారు ఇలా తెలిపారు. ఇదంతయు హుజూర్ అన్వర్ గారి దుఆల వలనే సాధ్యమైనది. (అల్ ఫజల్, ఇంటర్నేష్నల్, 25 అక్టోబర్ 2019, పుట 20)

జర్మనీ నుండి ఒక బాలుడు ఈ విషయాన్ని తెల్పినాడు. నేను నా ప్రియమైన ఖలీఫా సన్నిధికి ఒక దుఆతోకూడిన లేఖను వ్రాసాను. ఆ లేఖలో అల్లాహ్ తాలా నా కుటుంబ సభ్యులందరిని అన్ని రకాలా సమస్యల నుండి, అన్ని రకాల ఇబ్బందుల నుండి కాపాడమని వ్రాసాను. మరల ఇలా తెలిపాడు. ఆ సమయంలో మా మామగారు ఒకరు పాకిస్తానులోనే ఉన్నారు. బంధువులందరు ఇతర దేశాలలో స్థిరపడిపోయారు. కావున వారు చాలా సమస్యలలో చిక్కుకున్నారు. వారి చుట్టు ప్రక్కల వారికి తెలిసిన వారు ఎవ్వరు కూడ లేరు. ఈ కారణంగా అనుక్షణం చింతించేవారు. ఆ సమయంలో నేను హుజూర్ సన్నిధికి వారి కోసం దుఆ లేఖ వ్రాసాను. పరిస్థితులు ఒక్కసారిగా మారిపోయాయి. కొన్ని రోజుల తరువాతయే మామ గారికి నార్వే నుండి సంబంధం కుదిరింది. ఆ సంబంధం కుదరడంతోనే మామ గారు కూడ నార్వేకు చేరుకున్నారు. నేడు వారు నార్వేలో తమ భార్య పిల్లలతో సంతోషంగా ఉన్నారు. ఇది కూడ ఖిలాఫత్ శుభములలో ఒక శుభమే. ఇది మనస్సుకు ప్రశాంతతను కల్పిస్తుంది.

కెనడాకు చెందిన దుర్హాం జమాఅతు ఒక వివాహిత ఒక మురబ్బికి తన సంఘటనను గూర్చి తెలిపారు. ఈ ఘటన చాలా ఆశ్చర్య కరముగా ఉంటుంది. వారు ఇలా తెలిపారు. కొన్ని సంవత్సరాల క్రితం వరకు మా వైవాహిక జీవితంలో చాలా సమస్యలు ఎదురైనాయి. ఇరువురు మధ్య గల విభేదాలు తీరస్థాయికి చేరుకున్నాయి. అతనితో జీవించడం కష్టము కావున ఇక విడిపోవాలని నిశ్చయించుకున్నాను. ఈ మధ్య కాలంలోనే హుజూర్ కెనడా పర్యటనకు వచ్చారు. హుజూర్ కెనడాకు చేరుకున్నారు. నేను కూడ హుజూర్ అన్వర్‌ను కలవడం కోసం అభ్యర్థన సమర్పించాను. ఆ తరువాత హుజూర్ ను కలిసాను. ఆ సమయంలో నేను హుజూర్ కు అన్ని విషయాలను వివరముగా తెలిపాను. పరిస్థితులను గూర్చి వివరించాను. పిల్లల కోసం దుఆ చేయమని విన్నవించు కున్నాను. ఆ తరువాత హుజూర్ కు నా నిర్ణయాన్ని గూర్చి తెలిపాను. నేను విడిపోవాలను కుంటున్నాను అని తెలిపాను. అందుకు హుజూర్ అన్వర్ ఇందుకు నీ భర్త ఏమి అంటున్నాడు? అని అడిగారు. అందుకు నేను అతడు రాజిపడుదాం అంటున్నాడు. కాని నేను చివరి నిర్ణయం తీసుకున్నాను. రాజిపడే అవకాశం లేదు, తిరిగి వెళ్ళలేను అని తెలిపాను. అందుకు హుజూర్ గారు ఆ సమయంలో నాతో ఒకవేళ రాజిపడుతున్నప్పుడు నీవు కూడ రాజిపడి చూడవచ్చును కదా? అన్ని సర్దుకుంటాయి ఇన్షా అల్లాహ్ అని నచ్చజెప్పారు. మరల ఇలా తెలిపారు. ఇది చాలా విచిత్రం. నేను నిర్ణయం తీసుకున్నాను. అన్ని అయిపోయాయి. కాని హుజూర్ మాత్రం లేదు లేదు రాజి పడి చూడు అన్ని సర్దుకుంటాయి ఇన్షా అల్లాహ్ అని తెలిపారు. మరల ఇలా తెలిపారు. హుజూర్ ఆదేశాన్ని పాటించడం తప్ప నా ముందు మరెలాంటి మార్గం లేదు. కావున నేను హుజూర్‌ను కలిసి బయటికి వచ్చిన వెంటనే స్వయముగా భర్తకు ఫోన్ చేశాను. అతనితో రాజి పడ్డాను. అల్లాహ్ తాలా హుజూర్ అన్వర్ పదాల ద్వారా ఎంతటి మనశ్శాంతిని కల్పించడానగా, ఆ పదాల ద్వారా చాలా శు భములను అనుగ్రహించాడు. అలా రాజిపడిన తరువాత మా జీవితం పూర్తిగా మారిపోయింది. ఇప్పుడు మా మధ్యలో ప్రేమానురాగాలు, అత్మాభిమానాలతో కూడిన జీవనం కొనసాగుతుంది. ప్రతి రోజు మా వివాహం జరుగుతున్నట్లుగా ఉన్నది. కావున ఖిలాఫత్ యొక్క ఈ శుభముల నుండి దూరంగా ఉన్నవారు ఈ విషయాన్ని గ్రహించినచో అనగా ఇలాంటి సమయంలో వారికి ధైర్యం చెప్పేవారు, మంచిని తెలిపేవారు, సంతృప్తిని కల్గించేవారు , వారికోసం దుఆలు చేయువారు ఎవరు లేకున్నను అహ్మదీయుల కోసం వారి ఖలీఫా ఉన్నాడు. ఒక గొప్ప అనుగ్రహంగా భావించబడుతారు. ఇది ఇస్లామీయ అహ్మదియ్య ఖిలాఫత్‌యొక్క అనుగ్రహం. ఈ అనుగ్రహమే మనశ్శాంతికి కారణముగా నిలుస్తుంది.

శ్రోతలారా! హుజూర్ అన్వర్ అయ్యదల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ప్రపంచంలోని అనేక దేశాలలో పర్యటిస్తూ ఆయా పార్లమెంట్‌లలో ఇస్లాం యొక్క శాంతియుత బోధనలను గూర్చి ఎంతో ప్రభావంతముగా సందేశాన్ని ఇస్తూ వస్తున్నారు. ఫలితముగా హుజూర్ అన్వర్‌కు శాంతి దూత అనే బిరుదును ప్రధానం చేయడమైనది. హుజూర్ అన్వర్ శుభప్రదమైన నోటి నుండి వెలువడు ఇస్లాం పరిచయ పదాలను విన్నప్పుడు హుజూర్ పిలుపు మా మనస్సులోకి చొచ్చుకపోతున్నాయి, మా మేదస్సు, మనస్సు ఇస్లాం బోధనల ముందు మోకరిల్లుతున్నాయి అని అసంఖ్యాక ప్రజలు అంగీకరిస్తున్నారు. వాటిలో నుండి ఒకరి అభిప్రాయాన్ని మీ ముందు ప్రస్తావించుతాను.

2012లో హుజూర్ అన్వర్ గారు బెర్సల్జ్‌లోని యురోపియన్ పార్లమెంట్‌లో ప్రసంగించారు. ఆ సమయంలో బిషఫ్ డా॥ అమన్ హొవర్డ్ స్వీర్జర్లాండ్‌కు చెందిన జెనివా నుండి హుజూర్ గారి ప్రసంగాన్ని వినడాకి వచ్చారు. వారు తమ అభిప్రాయాన్ని ఈ క్రింద పదాలలో వెల్లడించారు. ఆయా పదాలు వినవలసినవి. వారు ఇలా తెలిపారు.

“వీరు మాంత్రికులు కారు కాని వీరి ప్రతి పదం మాంత్రికత్వంను కల్గియున్నది. మృదువుగా మాట్లాడినప్పటికివారి నోటి నుండి వెలువడు పదాలు అసాధారణమైన శక్తిని, వైభవాన్ని, ప్రభావాన్ని కల్గియున్నాయి. ఇలాంటి ధైర్యవంతుడిని నేను నా జీవితంలో ఇంతకు ముందెన్నడు చూడలేదు. హుజూర్ వలే ముగ్గురు మహొన్నతులు ఈ ప్రపంచానికి లభించినచో ప్రపంచ శాంతి స్థాపనలో వీరు చాలా విప్లవాత్మక పరిణామాలను నెలలో గాకుండా కేవలం రోజులలోనే తీసుకరాగలరు. ఈ ప్రపంచం శాంతి, సామరస్యలతో కూడిన నిలయముగా మారిపోతుంది. ”(అహ్మదియ్య గెజిట్, కెనడా, మే 2018, పుట 20)

ఖిలాఫత్ యొక్క వైభవోపేతమైన శుభములలో కొన్నింటిని మాత్రమే ఇక్కడ ప్రస్తావించగలము. ఖిలాఫత్ యొక్క అనుగ్రహం కృతజ్ఞతలు తెల్పుటకు సాధ్యంకానంత గొప్పది. ఇంతగొప్ప రక్షణ కోట నుండి అనుగ్రహంను పొందుటకు మనం అందరం మన మన ప్రాంతాలలో చిన్న చిన్న శాంతిదూతలను తయారు చేయవలసి యున్నది. హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ జుమా ప్రసంగాలలో, ఉపన్యాసాలలో మనకు వ్యక్తి గతముగా, సామూహికముగా అల్లాహ్ తాలా హక్కులను, అతని దాసుల హక్కులను చెల్లించమని పదే పదే ఆదేశిస్తున్నారు. హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి బైఅత్ లక్ష్యాలను నెరవేర్చాలని , తమలో పవిత్రమైన మార్పును కల్పించుకోవాలని, తమ కుటుంబ సభ్యులతో ఉత్తమముగా వ్యవహరించాలని, తమ రాబోయే తరాల వారి ఉజ్వల భవిష్యత్తుకోసంఅన్ని రకాలు సత్కార్యములు చేయాలని పదే పదే మనలను సూచించుతున్నారు. కావున ఒకవేళ మనం అందరం స్వచ్ఛ మైన సంకల్పంతోఆయా హితోపదేశాలను ఆచరించుటకు ప్రయత్నించినచో అల్లాహ్ తాలా తప్పకుండా మన ప్రయత్నాలను ప్రేమగా చూస్తు మనకు వాటిపై ఇంకా గొప్పగా ఆచరించు భాగ్యాన్ని కల్పిస్తాడు. ఫలితముగా మనందరం మన మన పరిదిలో, మన మన కుటుంబాలలోనిజమైన శాంతి భద్రతలను నెలకొల్పువారలము కావలెను. ఏ సమాజపు పునది ఐకమత్యంపై ఉన్నదో అనగా ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను అర్థం చేసుకొని ఉన్నత సుగుణాలను అలవర్చుకున్నచో సమాజపు గుణగణాల ప్రామాణికం కూడ ఉన్నత శిఖరాలను చేరుకుంటుంది. ఫలితముగా నిజమైన విప్లవాన్ని సాధించిన వారము అవుతాము. అప్పుడు ఆ సమాజం మొతం శాంతి భద్రతల నిలయముగా మారుతుంది. అందులో నివసించే ప్రతి ఒక్కరు సురక్షితముగా ఉంటారు.

అల్లాహ్ తాలా మనకు ఖిలాఫత్ యొక్క అంతం గాని అనుగ్రహాలకు కృతజ్ఞతలు తెలియజేయు భాగ్యాన్ని కల్పించుగాకా!. వర్తమాన ఖలీఫాకు నిజమైన అనుసరులయ్యే భాగ్యాన్ని కల్పించుగాకా! ఆమీన్.

ہماری جاں خلافت پر فدا ہے
یہ روحانی مریضوں کی دوا ہے
اندھیرا دل کا اس سے مٹ گیا ہے
یہی ظلمات میں شمعِ ھُدیٰ ہے
حصارِ امن و ایمان و یقیں ہے
کنارِ عافیت حبلُ المتیں ہے

వ ఆఖిరుద్దావాన అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్.

# ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్‌తోనే ముస్లిముల ఐక్యత, ప్రపంచ శాంతి స్థాపన సాధ్యమగును

**ఉపన్యాసం: గౌ॥ కరీమొద్దీన్ షాహిద్ గారు, ఉపన్యాసం జల్సా సాలాన ఖాదియాన్.**

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

وَاعۡتَصِمُوۡا بِحَبۡلِ اللّٰہِ جَمِیۡعًا وَّلَا تَفَرَّقُوۡا وَاذۡکُرُوۡا نِعۡمَتَ اللّٰہِ عَلَیۡکُمۡ اِذۡ کُنۡتُمۡ اَعۡدَآءً فَاَلَّفَ بَیۡنَ قُلُوۡبِکُمۡ فَاَصۡبَحۡتُمۡ بِنِعۡمَتِہٖۤ اِخۡوَانًا

(ఆలె ఇమ్రాన్:104) అనగా మీరందరు కలిసికట్టుగా అల్లాహ్ సూత్రమును పట్టుకొనుము. మీలో మీకు విభేదములుండరాదు. అల్లాహ్ మీకు చేసిన ఉపకారమును జ్ఞాపకమందుంచుకొనుము. మీరు పరస్పరము శత్రువులగానున్నప్పుడు అతడు మీ హృదయములను ప్రేమతో ఏకమొనర్చెను.

గౌ॥ శ్రోతలారా! ఈ పవిత్ర సూక్తిలో ముస్లిం సమాజ ఐక్యత, ప్రపంచ శాంతి స్థాపన కొరకు అనుభవ పూరిత ఒక సూత్రమును అల్లాహ్ తఆలా తెలిపెను. అనగా మీరు ఏకము కాదలచినచో, మీరు పరస్పర విభేదములు, కలహములను విడిచి వర్గ పోరుతో మోక్షము పొందదలచినచో, మీరు స్వయముగా కూడ సుఖశాంతులతో యుంటూ ప్రపంచములో శాంతి, సంధికి నాయకులు కాదలచినచో దీనికి ఒక్కటే మార్గము గలదు. అదేమనగా మీరు అల్లాహ్ సూత్రమును గట్టిగా పట్టుకొనుము. ఇదే మిమ్ములను విభేదము, కలహము నుండి రక్షించును. మీ హృదయముల నుండి కోపము, అసూయ, పరస్పర శత్రుత్వ భావములను తొలగించి మీ హృదయములలో ఆప్యాయత, అనురాగ భావమును ఏర్పరచి మిమ్ములను సోదరులుగా మార్చివేయు మార్గము ఇదొక్కటే. తద్వారా మీ ఐక్యత కొనసాగును. మీలో జాతీయ, సామాజిక ఐక్యత ఏర్పడును. ఈ ఐక్యతయే ఏకైక సమాజము, ప్రపంచ శాంతి స్థాపనకు ఆధారమగును.

శ్రోతలారా! అల్లాహ్ సూత్రమనగా పవిత్రఖుర్ఆన్ ఇస్లాం, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం విధేయత, విశ్వాసుల సమూహమును అనుసరించుట అని పవిత్ర ఖుర్ఆన్ విశ్లేషకులు వెల్లడించినారు. కాని ఈ విషయములన్నిటితో పాటు వాస్తవానికి ప్రవక్తృత్వము, ఖిలాఫత్ ఉనికియే అల్లాహ్ సూత్రము. ఎందుకనగా ప్రవక్తృత్వము లేనిదే అల్లాహ్ శాసనము, దాని విధేయత సాధ్యము కాదు. విశ్వాసుల సమూహమును కూడ అనుసరించరాదు. ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందిన తరువాత ప్రవక్తృత్వ విధానముతో ఏర్పాటైన ఖిలాఫతే అల్లాహ్ సూత్రము. దాని ద్వారనే సమాజ ఐక్యత ముడిపడియున్నది.

హజ్రత్ అబూదర్ద రజియల్లాహు అన్‌హు ఇట్లు ఉల్లేఖించిరి.

"اِقۡتَدُوۡا بِالَّذِیۡنَ مِنۡ بَعۡدِیۡ اَبِیۡ بَکۡرٍ وَّعُمَرَ فَاِنَّہُمَا حَبۡلُ اللّٰہِ الۡمَمۡدُوۡدُ فَمَنۡ تَمَسَّکَ بِالۡعُرۡوَۃِ الۡوُثۡقٰی الَّتِیۡ لَا انۡفِصَامَ لَہَا"۔

(తఫ్సీర్ అద్దుర్రుల్ మన్సూర్ భాగము 1 పుట 584 ముద్రణ దారుల్ కుతుబుల్ ఇల్మియ్యా బేరూత్)

అనగా నా తరువాత అబూబకర్ రజి, ఉమర్ రజిను అనుసరించుము. ఎందుకనగా వీరిద్దరు అల్లాహ్ పొడుగాటి త్రాళ్లు. వీరిద్దరిని అనుసరించిన వారు ఎన్నడు విరగని కడియంను పట్టుకున్నట్లే.

దీనితో స్పష్టమైనదేమనగా ప్రవక్తృత్వము తరువాత ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్ పరంపర ద్వారనే ముస్లిముల ఐక్యత, మానవ జాతి కొరకు ప్రపంచ శాంతి స్థాపన సాధ్యమగును.

ఇదొక చరిత్రాత్మక వాస్తవికత. అనగా మానవజాతికే మచ్చ తెచ్చిన అవిశ్వాసము, దుర్మార్గము అధర్మము, మార్గభ్రష్టము, హింస, దౌర్జన్యము తీవ్ర స్థాయికి చేరిన సమయములో అల్లాహ్ తఆలా క్రీ.శ. 610లో అరబ్‌లోని మహా నగరము మక్కాలో హజ్రత్ అఖ్దస్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ద్వారా ఇస్లాంను ప్రారంభించెను. అరబ్ జాతి మూర్ఖ, పశువుల లక్షణములు గల, సద్గుణములు లేమితనము, అన్ని రకాల దుష్ప్రవర్తనలు, నిర్లజ్జతపై గర్వము పడేవారు. అహంకారము, తిరుగుబాటు స్వభావము కలిగిన జాతిగా యుండెను. వారి బానిసత్వమును అవలంభించి, అల్లాహ్ సూత్రమును గట్టిగా పట్టుకున్నారు. కనుక వారి పరిస్థితి పూర్తిగా మారిపోయినది. వారు మూర్ఖుల నుండి మానవులు, మానవుల నుండి ప్రవర్తనలు గల మానవులు, ప్రవర్తనలు గల మానవుల నుండి దైవము గల వారిగా దైవము గల వారి నుండి దైవ స్వరూపులుగా మారిరి.

ఒకరు మరొకరి రక్త పిశాచులుగా యున్నవారు రక్త సంబంధములు కూడ తెల్లబడేలా పరస్పరం సోదరులుగా మారి పోయిరి. చిందర వందరమైన, అహంకారము గల జాతి శీశమును కరిగించిన గట్టిన గోడ వలె ఏకమైరి. అంతర్జాతీయ అహ్మదియ్యా జమాఅత్ స్థాపకులు సయ్యద్నా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో గొప్పగా ఇట్లనిరి.

کہتے ہیں یورپ کے ناداں یہ نبی کامل نہیں
وحشیوں میں دیں کو پھیلانا یہ کیا مشکل تھا کار

پر بنانا آدمی وحشی کو ہے اک معجزہ
معنئ راز نبوّت ہے اسی سے آشکار

ఇంకను ఇట్లనిరి.

"అరేబియా ఎడారుల్లో ఒక విచిత్ర సంఘటన జరిగింది. వందల, వేల సంఖ్యలో మృతులు తిరిగి కొన్ని రోజులలోనే పునర్జీవితులైనారు. తరతరాల నుంచి అవినీతి పరులైన వారికి దివ్యమైన రూపం లభించింది. అంధులు తిరిగి చూడగలిగినారు. మూగవారి నాలుకల నుంచి దైవజ్ఞానం వెలువడింది. ప్రపంచంలో ఇలాంటి విప్లవాన్ని ఇంత వరకు ఏ కన్నూ చూడలేదు. ఏ చెవి వినలేదు. ఈ విచిత్రం మీకు తెలుసునా? ఇదంతా కటిక చీకటిలో ఒకడు చేసిన ప్రార్థనల వల్ల జరిగింది. అతడు సంపూర్ణముగా దేవుని ధ్యానంలో నిమగ్నుడై ప్రపంచంలో ఒక మహా విప్లవాన్ని తెచ్చి, ఒక నిరక్షరుడు, నిస్సహాయుడు అయిన వ్యక్తికి ఈ అద్భుత చర్య అసాధ్యమైనను అతడు దీన్ని సాధించినాడు."

(బరకాతుద్దుఆ – రూహాని ఖజాయిన్ సంపుటి 6 పుట 10,11)

మొదటి కాలపు గౌ॥ అనుచరులలో ప్రపూర్ణ జీవనుడు, స్వయంభువు, సర్వస్థితి కారణుడు ఏకైక అల్లాహ్ పట్ల సజీవ విశ్వాసము, నమ్మక నిధి కలిగియుండుటయే వారి ఆచరణ శక్తి రహస్యము. వారి విజయము, సఫలమునకు అసలు కారణము వారి ధార్మిక, ప్రవర్తన, ఆధ్యాత్మిక గొప్పతనమే. అల్లాహ్ సూత్రమును గట్టిగా పట్టుకోవడమే అన్నిటి కంటే గొప్ప విషయము.

ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము ప్రకారమే ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్‌నే ముస్లిములు ఆశ్రయించిరి. అప్పటి అతి దృఢమైన ప్రభుత్వములైన ఈరాన్, రోమ్‌ను జయించినటువంటి ఐక్యత వారిలో ఏర్పడినది. ఖులఫాల పేరు వినగానే ఖైసర్, కిస్రాల వెన్నులో కూడ వణుకు పుట్టేది. వారి ఆదేశములను తూచ పాటించడం తమ కర్తవ్యముగా భావించేవారు. కాని కాలము గడుస్తున్న కొద్ది ముస్లిములు తమ ఈ విశిష్టతలను వీడసాగినారు. ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్‌ను అంతమొందించినప్పుడు వారిలో బాహ్యాంతర క్షీణత మొదలైనది. ఖిలాఫతె రాషిదహ్‌లోని మూడవ ఖలీఫా హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అమరత్వము తరువాత ముస్లిం సమాజములో ప్రారంభమైన కుట్రల పరంపర తరువాతి ఐదు సంవత్సరములలో జరిగిన యుద్ధములు, రక్తపాతము వలన ఖిలాఫత్‌ను అంతమొందించినది. ఇస్లాం ప్రపంచము ఎంతటి విభేదమునకు గురైనదనగా ముస్లిం సమాజము వర్గముల రూపంలో ముక్కలైనది. వారి విశ్వాసములు, అభిప్రాయములు కూడ మారిపోయినవి. రక్తపాతము, పరస్పర ద్వేషముల బాధాకరమైన పరంపర మొదలై నేటి వరకు తగ్గే సూచన లేదు. ఇటువంటి గాఢాంధాకార కాలము గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేసిరి. దానిని హుజైఫ రజియల్లాహు అన్‌హు ఇట్లు తెలిపిరి.

అనువాదము: "ప్రవక్తృత్వము అల్లాహ్ కోరినంత కాలము వరకు మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. అనంతరం ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫతె (రాషిదహ్) ఏర్పడును. అల్లాహ్ కోరినంత కాలము వరకు అది మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. అనంతరం కఠినమైన రాజరికము ఏర్పడును. అల్లాహ్ కోరినంత కాలము వరకు అది మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. అనంతరం క్రూరమైన రాజరికము ఏర్పడును. అల్లాహ్ కోరినంత కాలము వరకు అది మీలో కొనసాగును. అనంతరం దానిని అల్లాహ్ రద్దు చేయును. ఆ తరువాత ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్ ఏర్పడును. ఆ తరువాత వారు మౌనము వహించిరి".

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 5 పుట 404)

అనగా ముహమ్మదీయ సమాజములో ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడు ఖిలాఫత్ రెండు కాలముల గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభవార్తనందించిరి. వాటి మధ్య కాలములో ప్రాపంచిక రాజరికము ఏర్పడును. మొదటి కాలపు ఖిలాఫత్ హజ్రత్ అబూబకర్ రజి ద్వారా ఏర్పడినది. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరో భవిష్యవాణి الخلافة ثلاثون سنةً (మిష్కాత్:436)

అనగా ఖిలాఫత్ 30 సంవత్సరములు నడుచును ప్రకారము 30 సంవత్సరముల తరువాత హిజ్రి 40వ సం॥లో హజ్రత్ అలి కరముల్లాహ్ వజ్‌హహు అమరత్వముతో ఈ ఖిలాఫతె రాషిదహ్ ముగిసినది. అనంతరం హిజ్రి 41వ సం॥ నుండి హజ్రత్ అమీర్ ముఆవియా రజి ద్వారా బనూ ఉమయ్యాహ్ ప్రభుత్వము ఏర్పడినది. అనంతరం హిజ్రి 132 సం॥లో మర్వాన్ సాని తరువాత అబుల్ అబ్బాస్ అబ్దుల్లాహ్ బిన్ సఫాహ్ ద్వారా బనూ అబ్బాస్ ప్రభుత్వము ఏర్పడినది. దీని పరంపర హిజ్రి 656 సం॥ వరకు కొనసాగి అల్‌ముతసిమ్ బిల్లాహ్ హయాంలో ముగిసినది. ఈ విధముగా ఖిలాఫత్ రాజరికములో మారి క్రూర, కఠిన ప్రభుత్వముల ఒక సుదీర్ఘ, ఇబ్బందులతో కూడిన కాలమునుగడుపుచు ముహమ్మదీయ సమాజము ఈ చివరి కాలమునకు చేరినది. ఇందులో అల్లాహ్ తఆలా తన ప్రత్యేక నిర్ణయము, ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము మసీహ్ మౌవూద్, మహ్ది మాహూద్ అలైహిస్సలాంను పంపి మరొక్కసారి ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్ పరంపరను హజ్రత్ ఇమామ్ మహ్ది అలైహిస్సలాం మరణము తరువాత క్రీ.శ. 1908 లో స్థాపించెను. ఈ క్రమంలో ఏప్రిల్ 2003 సం॥ నుండి అహ్మదియ్యా జమాఅత్ ఐదవ ఉత్తరాధికారి సయ్యద్నా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారున్నారు. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ మౌనముతో ముహమ్మదీయ సమాజములో ప్రవక్తృత్వ విధానములో ఏర్పడిన ఖిలాఫత్ ఈ ద్వితీయ కాలము శాశ్వతమైనదని సంజ్ఞ చేసినట్లు మా విశ్వాసము. అహ్మదియ్యా జమాఅత్ స్థాపకులు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ తమ రచన అల్ వసియ్యత్ పుట 7 లో ఇది శాశ్వతమైనదని శుభవార్తనిచ్చుచు ఇట్లనిరి.

''కనుక ఓ చిరంజీవులారా! అల్లాహ్ పద్ధతి ఆది నుండి కొనసాగుచున్నదేనగా అల్లాహ్ తఆలా రెండు పద్ధతులను చూపుచున్నాడు. తద్వారా వ్యతిరేకుల రెండు సంతోషములను తిరస్కరించి చూపును. ఇప్పుడు అల్లాహ్ తఆలా తన ప్రాచీన పద్ధతిని వీడుట సాధ్యము కాదు. కనుక నేను మీకు తెలిపిన ఈ విషయము వలన బాధ పడకుము. మీ హృదయములు ఆందోళన చెందకూడదు. ఎందుకనగా మీరు ద్వితీయ నిర్ణయమును దర్శించుట కూడ తప్పనిసరి. దాని రాక మీ కొరకు మంచిదే. ఎందుకనగా అది శాశ్వతమైనది. దాని పరంపర ప్రళయ దినము వరకు అంతము కాదు. నేను వెళ్లిపోనిదే ఆ ద్వితీయ సాంప్రదాయము రాలేదు. కాని నేను వెళ్లిపోయిన తరువాత అల్లాహ్ తఆలా ఆ ద్వితీయ సాంప్రదాయమును మీ కరకు తీసుకొచ్చును. అది సదా మీతోనే యుండును''.

శ్రోతలారా! పవిత్ర ఖుర్‌ఆన్‌లోని నూర్ అధ్యాయపు ప్రవక్తృత్వ సూక్తిలోని దైవ వాగ్దానము, చివరి కాలములో ప్రవక్తృత్వ విధానములో ఖిలాఫత్ మరల ఏర్పడు గురించి ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశము మేరకు నేటి కాలములో ముస్లిం సమాజ ఐక్యత, కేంద్రీకము ఈ గొప్ప బహుమానముతోనే ముడిపడియున్న విషయము విధితమే. ఖిలాఫత్ వ్యవస్థ ఏర్పాటు, ధృఢత్వము తప్ప మరే ఇతర ప్రాపంచిక ఉద్యమము, ఉపాయము ముస్లిముల ప్రస్తుత క్షీణత, దుర్భర స్థితి, విభేదము, విచ్ఛలవిడితనమును దూరము చేయుటలో, ఇస్లాం వైభవము, విజయమును నిరూపించుటలో సఫలము కాజాలదు. ఇటువంటి కాలము గురించే భవిష్యవాణి రూపంలో ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ఉపదేశము గలదు. దానిని హజ్రత్ హుజైఫ రజి ఉల్లేఖించినారు. ముస్లిముల క్షీణతను ప్రస్తావించుచు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి.

''పీడనముతో కూడిన సంధి కాలము వచ్చును. జమాఅత్ వర్గములకు గురి అగును. అప్పుడు మహా వైభవోపేతుడైన అల్లాహ్ ఖలీఫా అప్పుడు భూమిపై యుండి, నిన్ను వీపుపై కొట్టి, నీ ధనము తీసుకున్నను నీవు అతని మాట విని అతని పట్ల విధేయత వహించుము, ఎవరు లేకున్నచో వృక్షపు మొదలు పట్టుకొని యుంటూ మృతి చెందుము. (శాశ్వతముగా అందరితో విడిపొమ్ము)''. (ముస్తద్‌రక్ ఇమామ్ హాకిమ్ కితాబుల్ ఫితన్ అల్‌మలామిమ్ భాగము 4 పుట 432, 433)

ఇంకను ఇట్లనిరి.

فان رأيت يومئذ خليفة الله فى الأرض فالزمه وان نُهك جِسمُك وأُخذ مالُك

(ముస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 5 పుట 3,4)

అనగా ఇటువంటి విభేదము, క్షీణత సమయమున నీవు భూమిపై అల్లాహ్ ఖలీఫాను చూచినచో నీ శరీరము గ్రుచ్చిన, నీ ధనము లాక్కున్నా అతనితో గట్టి సంబంధము ఏర్పరచుకొనుము. అనగా ప్రాణ, ధన త్యాగము సమర్పించుచు ఆ దైవ వరమును గౌరవించుచు దానితో ముడియుండుము''.

శ్రోతలారా! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఈ హదీసులు ఒక గొప్ప భవిష్యవాణి కలిగియున్నవి. నేటి ఇస్లాం ప్రపంచ ఆందోళన, అశాంతి, వర్గ పోరు, పరస్పర రక్తపాతమును సూచించుచున్నవి. దీని ఏకైక చికిత్స ప్రవక్తృత్వ విధానములో ఏర్పడు ఖిలాఫత్‌తో కలిసియుండుటయే అని నిర్ణయించిరి. ఈ ఉద్దేశము కొరకే ముస్లిం ఉలమాలు, పండితులు, మేధావులు కూడ పదే పదే ముస్లిములకు ఈ విషయమును సూచించుచు వచ్చినారు.

ఇస్లాం మేధావి మౌలానా అబ్దుల్ మాజిద్ దరియాబాది ఇట్లు వ్యాఖ్యానించిరి.

''ఇంత విభేదము, వర్గ పోరు ఏర్పడినను ఇరాక్ ముఖము ఎటున్నది, సీరియా ముఖము ఎటున్నదో, ఈజిప్టు ఎటు, హిజాజ్ ఎటు, యమన్ గమ్యం ఏది, లిబనాన్‌ది ఏదో ఎవరికి ఆలోచన కలగడం లేదు. ఒక్క ఖిలాఫతె ఇస్లామియ నేడు యుండినచో ఇంత చిన్న చిన్న ముక్కలలో ముస్లిం రాజ్యమెందుకు విడిపోయేది. ఖిలాఫత్ రద్దు శిక్షను తుర్కీ ఇతర పాలకులు నేటి వరకు అనుభవించుచున్నారు. ఖిలాఫత్‌ను వీడి చిన్న చిన్న జాతుల ఏ రాగమును షైతాన్ ఊదినదో దానిని తమ ఆలోచనల నుండి తొలగించడం లేక పోతున్నారు''. (అఖ్బార్ సిద్ధె జదీద్ లఖ్నో క్రీ.శ. 1 మార్చి 19874)

మౌలానా సయ్యద్ అబుల్‌హసన్ అలి నద్వీ ''15వ శతాబ్దిలో ఇస్లాం ప్రపంచ పది సూత్రముల కార్యక్రమము'' శీర్షికన ఇట్లు వ్రాసినారు.

''ఏ ముస్లిం ఖిలాఫత్ అనివార్య సంస్థ, పవిత్ర వ్యవస్థను స్థాపించాలని ముస్లిములు ఆదేశించబడిరో దానినే నేడు వారు కోల్పోయినారు. దానిని పోగొట్టుకొనిన నష్టపరిహారమును విభిన్న రకాలుగా వారు చెల్లించుచున్నారు''. (అఖ్బార్ తామీరె హయాత్ లఖ్నో క్రీ.శ. 25 అగస్టు 1988)

అహ్లె సున్నత్ వల్ జమాఅత్ అధికారిక పత్రిక ''జిద్దో జహద్'' లాహోర్ డిసంబర్ 1960 తేదీన ఇట్లు అభిప్రాయపడెను. ''ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్ పరంపరను ముగించి ముస్లిములు తమ స్వార్థము కొరకు తమ పై అన్నిటికంటే పెద్ద దౌర్జన్యము చేసుకున్నారు. వెళ్లి గడ్డి తిని తమ కడుపు నింపుకొమ్మని ముస్లిం సమాజమును గొర్రెల వలె అరణ్యములోకి నెట్టినారు. ముస్లిములు వడిపోకుండా వారిని ఒక కేంద్రముపై కూడబెట్టే, ఒక లక్ష్యము నియమించి వారి సంస్థాపరమైన శక్తిని రక్షించేందుకు ఖిలాఫత్ ఏకైక మార్గముగా యుండెను''.

''తన్జీమ్ అహ్లె హదీస్'' వారపత్రిక లాహోర్ సంపాదకులు ఇట్లు వ్రాసిరి.

''జీవితములోని ఈ చివరి క్షణాలలో కదా ఒక్క సారి ప్రవక్తృత్వ విధానములో ఏర్పడిన ఖిలాఫత్ దృశ్యమును చూచినచో ముస్లిం సమాజ అదృష్టము చక్కదిద్దే అవకాశము రావచ్చును. కలత చెందిన అల్లాహ్ మరల రాజీ పడవచ్చును. సుడిగుండములో చిక్కుకున్న ముస్లిం సమాజ ఈ పడవ బహుశ దాని పిడికిలి నుండి బయట పడి సురక్షిత ఒడ్డుకు చేరవచ్చును. లేనిచో ప్రపంచములోని ప్రతి అధికారమునకు సానుకూలంగా ప్రయత్నించినారు, కాని ఇస్లాం విజయము, పవిత్ర ఖుర్‌ఆన్ అధికారము కొరకు ఏమి చేసినారని అడుగును''

(తన్జీమ్ అహ్లె హదీస్'' వారపత్రిక లాహోర్ 12 సెప్టెంబర్ 1969)

''ఇస్లామిక్ దావా సెంటర్'' ఇట్లు వ్రాసెను.

''ముస్లిములు నేడు అన్ని విధాలా అవిశ్వాసుల అధీనములో యున్నారు. యుగొస్లావియాలో ముస్లిములు బహిరంగంగా హతమవడం లేదా ఇథోపియా, సోమాలియాలో కరువు, పాకిస్తాన్‌లో బహిరంగ రక్తపాతం లేదా కశ్మీర్ సమస్యలు కావచ్చును. ... నలు వైపులుగా ముస్లిములు నేడు ఆపదలో యున్నారు. ఈ సమస్యలన్నిటికి ఒక్కటే పరిష్కారము గలదు. అదే ఖిలాఫత్ స్థాపన. ఖిలాఫత్ స్థాపన, వారికి ఒక్క ఖలీఫా నియమితుడగుట ప్రపంచవ్యాప్త ముస్లిములందరి బాధ్యత. దానిని వీడుటను గొప్ప వైభవోపేతుడైన అల్లాహ్ నిషేధించెను. ఇది ఎటువంటి బాధ్యతనగా ఒక ముస్లిం ఇష్టము, అయిష్టముతో దీనికి సంబంధము లేదు. ఈ బాధ్యతను పూర్తి చేయుటలో నిర్లక్ష్యము, సోమరితనము, అశ్రద్ధ పనికిరాదు. అల్లాహ్ తఆలా ఖిలాఫత్‌కు ఎంత ప్రాధాన్యత ఇచ్చెననగా ఇందులో నిర్లక్ష్యము వలన అల్లాహ్ కఠినమైన శిక్ష విధించును''. (నిదాయె ఖిలాఫత్ 29 సెప్టెంబర్-12 అక్టోబర్ 1992)

గౌ॥ శ్రో॥ ముస్లిం ఉలమాలు, మేధావులు ఖిలాఫత్ కోరిక వరకే పరిమితం కాక ఏదో ఒక రకంగా ముస్లిం సమాజములో ఐక్యత ఏర్పడాలని శత విధాలా ప్రయత్నములు చేసినారు. కాని అసఫలము, పరాజయము వారికి ఎదురైనది. వారి ప్రయత్నముల నిరాశ కలిగించిన ఫలితముల గురించి అల్లామా సయ్యద్ సులేమాన్ నద్వీ సమాజ ఐక్యతపై అనుభవాలను ప్రస్తావించుచు ఇట్లు వ్రాసిరి.

"ముస్లిముల రాజకీయ విభేదము ఇప్పుడు దాగియున్న విషయము కాదు. మనము గతములో ముస్లిం లీగ్‌ను ఏర్పాటు చేసినాము. ఆ తరువాత ఖిలాఫత్‌ను ఏర్పాటు చేసినాము. మరల జమ్ఇయ్యత్‌ను నెలబెట్టినాము. అనంతరం ముస్లిం కాన్ఫరెన్స్‌ను స్థాపించినాము. ఆ తరువాత ఇహ్రార్ మైదానములోకి వచ్చినది. వారిలోని ప్రతి ఒక్కరు ముస్లిముల రాజకీయ ప్రతినిధిగా ప్రకటించుకున్నారు. ప్రతి ఒక్కరు జాతి మొత్తానికి వ్యాఖ్యాతగా ప్రకటించుకొనెను. ఇటువంటి స్థితిలో ఇప్పటి వరకు ముస్లిముల ఏ కార్యక్రమము కూడ ఆచరణకు నోచుకోలేదు, ఇక ముందు కూడ నోచుకోదు. ముస్లిములకు సంస్కరణ ఆహ్వానము ఇచ్చే ముందు ఈ చిక్కుముడులను ఓడించడం, విఫలం చేయవలసిన అవసరమున్నది. వాటిలోని కొన్నిటిని సమాధి చేయవలెను, మరి కొన్నిటి ఉద్దేశములను మార్చివేయవలెను. ఒక్క సంస్థను మాత్రమే కొనసాగించవలెను". (రిసాలా మఆరిఫ్ సెప్టెంబర్ 1993)

యదార్ధమేమనగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశము ప్రకారము ముస్లిముల విద్యావంతులు ఆకాశము క్రింద నీచమైన ప్రాణులుగా మారినప్పుడు వారితో సమాజ ఐక్యతను ఆశించుట అవివేకమగును. ఎందుకనగా హృదయములను కలుపుట, వారిలో పరస్పర ప్రేమానురాగము, ఆప్యాయత కల్పించుట, అనంతరం మొత్తం సమాజములో ఐక్యత, ఏకీభావమును సృష్టించుట అల్లాహ్ తఆలా అవతారులు, సందేశహరులు చేయుదురు. ఇందుకు అల్లాహ్ తఆలా పదునాలుగవ శతాబ్ద ఆరంభములో అల్లాహ్ ఖలీఫా మహ్ది, మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను పంపెను. ఆ మహా గొప్ప ఖలీఫాను اِجۡمَعُوۡا مَنۡ فِی الۡاَرۡضِ مِنَ الۡمُسۡلِمِیۡنَ لِیَجۡتَمِعُوۡا عَلٰی دِیۡنٍ وَّاحِدٍ (తజ్కిరహ్:490) అనగా భూమిపై నున్న ముస్లిములందరిని ఒక్క ధర్మముపై సమావేశపర్చుమని ఆదేశించెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"ప్రపంచములోని వివిధ ప్రాంతములలో అనగా యూరప్ అయినను, ఆసియాలో నివసించుచున్నను సత్యస్వభావము కలగిన ప్రజలందరిని దైవ ఏకత్వము వైపు ఆకర్షించుట, అతని దాసులందరిని ఒక్క ధర్మముపై కూడబెట్టాలని అల్లాహ్ తఆలా ఆదేశించుచున్నాడు. ఇదే అల్లాహ్ తఆలా ఉద్దేశము. ఇందుకే నేను పంపబడినాను". (అల్ వసియ్యత్)

ఇదే విధముగా మరో చోట వారిట్లనిరి. "ఈ కాలపు సురక్షితమైన కోటను నేను. నాలో ప్రవేశించిన వాడు దొంగలు, దోపిడీదారులు, కఠినులు, క్రూరుల నుండి తన ప్రాణమును రక్షించుకొనును. కాని నా గోడల నుండి దూరముండదలచిన వానికి నలు వైపుల నుండి మరణము వచ్చే అవకాశమున్నది. అతని శవము కూడ సురక్షితముగా యుండదు". (ఫతహ్ ఇస్లాం:34)

కనుక నేడు ముస్లిం సోదరులకు మేము చెప్పదలచినదేమనగా ఐక్యతను స్థాపించు ఖిలాఫత్, ధర్మమును పూర్తి చేయగల ఖిలాఫత్, ఇస్లాం ద్వితీయ వైభవము, ఇస్లాం అంతర్జాతీయ విజయమునకు ఆధారమైన ఖిలాఫత్ మానవుని చేతుల మీద కాక అల్లాహ్ చేతుల ద్వారా స్థాపించబడినది. దానిని అహ్మదియ్య ఖిలాఫత్ రూపంలో అల్లాహ్ తఆలా ప్రారంభించెను. దీని నీడన నిలబడి ప్రస్తుత కాలంలో దజ్జాలీ కుట్రలు, కుతుంత్రాల నుండి మోక్షము పొందవచ్చును.

సయ్యద్నా హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహు తఆలా ఇట్లు ఉపదేశించిరి.

"మీ ఐక్యత ఖిలాఫత్‌తో ముడిపడియున్నదని గుర్తుంచుకొనుము. ఒక్క సమాజమును సిద్ధము చేయు కార్యము అహ్మదియ్య ఖిలాఫత్‌నకు అప్పగించబడెను. ఇది మరెవ్వరితో సాధ్యము కాదు. ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బానిసలను ఏకైక సమాజముగా సిద్ధము చేయు కార్యమును ఈ కాలములో అల్లాహ్ తఆలా అహ్మదియ్య ఖిలాఫత్‌నకు అప్పగించెనని అల్లాహ్ ప్రమాణము చేసి ఈ మస్జిదులో ప్రకటించుచున్నాను. దీనితో సంబంధము తెంచుకున్న వ్యక్తి ఒకే సమాజము నుండి తన బంధమును తెంచుకొనును. పుణ్యము పేరున చేసినను అతని ఏ ప్రయత్నము ఎన్నడు సఫలము కాదు". (ఖుత్బా జుమా 16 జూలై 1993 మస్జిద్ ఫజల్ లండన్)

మన ప్రస్తుత ఇమామ్ సయ్యద్నా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీపతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ వార్షిక ఇజ్తిమా 2016 సందర్భమున తన సందేశములో ఇట్లు తెలిపిరి.

"ఇప్పుడు మీరు ఖిలాఫత్‌తో ముడిపడి యుంటెనే ధార్మిక, ప్రాపంచిక ప్రగతి, అభివృద్ధి పొందగలరని సదా గుర్తుంచుకొనుము. దీని ద్వారా మీరు ఐక్యతతో యుండగలరు. మీలో పరస్పరం ప్రేమ వృద్ధి చెందును. ... వాస్తవానికి ఖిలాఫత్ అల్లాహ్ తఆలా తరపున అందించబడిన ఒక గొప్ప వరము. అల్లాహ్ తఆలాయే ఖలీఫాను నియమించును. ఇరు వైపుల ప్రేమను కూడ అల్లాహ్ తఆలాయే ఏర్పరచును. ఇతరులెవరైనా చూడదలచినచో అతనికి ఈ సాక్ష్యమే సరిపోవును. అనగా ప్రతి శుక్రవారము రోజున ఇటు లండన్‌లో నా ఖుత్బా జరుగుచుండగా అటు ప్రపంచవ్యాప్త అహ్మదీయులందరు పూర్తి ఏర్పాట్లతో టి.వి. ముందు కూర్చొని ఎమ్.టి.ఏ. ద్వారా ప్రత్యక్షముగా దానిని వింటుంటారు. ఇంకా గృహములలో, మస్జిదులలో ఖుత్బా గురించి చర్చించుకుంటారు. ఇలా తమ ధార్మిక, ఆధ్యాత్మిక ప్రగతికి తగు ప్రయత్నములు చేయుదురు. ఇస్లాం ఈ ఐక్యతనే తన విశ్వాసులలో పుట్టించదలచెను. ఈ ఉద్దేశము అహ్మదియ్య ఖిలాఫత్ ద్వారా అద్భుతంగా పూర్తగుచున్నది".

కనుక ప్రస్తుత కాలములో ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్ ద్వార మాత్రమే ప్రపంచ ముస్లిముల ఐక్యత, ముస్లిం సమాజనేకీబావము ముడిపడియున్నది. ఇక ముందు ప్రపంచ శాంతి స్థాపన కూడ అల్లాహ్ తఆలా ఏర్పాటు చేసిన ఖిలాఫత్‌పైనే ఆధారపడియున్నది. మేమి విషయమును ఎంతో గట్టిగా, నమ్మకముతో చెప్పగలము. ఎందుకనగా శాంతి స్థాపన కొరకు ప్రపంచములో నేటి వరకు చేయబడిన ప్రయత్నములన్నియు ఎన్నడు సఫలం కాలేదు. భవిష్యత్తులో కూడ ఈ ప్రయత్నములు ఐక్య రాజ్య సమితి స్థాయిలో జరిగినను, ప్రాంతీయ స్థాయిలో జరిగినను ఎన్నడు సఫలము కావు. ఎందుకనగా ప్రపంచములో శాంతి స్థాపన కొరకు చేయబడు ప్రతి కృషి స్వార్థము, అన్యాయము, అధికారమును కొనసాగించుటకు జరుగుచున్నది. వారి యుద్ధములు శాంతి స్థాపన కొరకు కాక వనరులను ఆక్రమించుకొనుటకు, తమ లాభముల రక్షణ, హద్దులు దాటి ప్రతీకారము తీర్చుకొనుట లేదా తమ వ్యతిరేకులను అవమానించి సర్వ నాశనం చేయుటకు జరుగుచున్నవి. వారి నాయకులు తమ గృహములో మాత్రము శాంతిని కోరుచున్నారు. కాని ఇతరుల గృహములలో రగిలిన అగ్ని పట్ల వారికి ఎలాంటి శ్రద్ధ లేనే లేదు.

ఈ పరిస్థితులకు అనుగుణంగా నేడు సంపూర్ణ న్యాయము, నిస్వార్థ మార్గదర్శనము చేయగల పిలుపు ఏదైనా యున్నదంటే అది అల్లాహ్ తఆలా ఈ కాలములో పంపిన న్యాయమూర్తి, నిర్ణయాధికారి పిలుపే. అతడు మాత్రమే న్యాయముతో విభేదాలను తీర్మానించును. ఏ చలాకీతనము, తెలివితేటలు తుదకు సత్య ప్రయత్నములు కూడ అంతర్జాతీయ సంక్షోభము నుండి ప్రపంచమును కాపాడుటలో సఫలము కాజాలవు. న్యాయమూర్తి, నిర్ణయాధికారి అయిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తరువాత వారి పిలుపు ఇప్పుడు వారి ఉత్తరాకాధికారి పిలుపే. ఆ చెలిమ నుండే దాహము తీర్చుకొని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తీసుకొచ్చిన ఆ కాంతితోనే చూచును. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"అల్లాహ్ తఆలా ఖిలాఫత్ స్థాపన వాగ్దానమును పూర్తి చేసినట్లే కేవలం ఖిలాఫత్ ద్వారనే ప్రపంచములో శాంతి స్థాపన అను ఈ వాగ్దానమును కూడ పూర్తి చేయునని మేము విశ్వసించు చున్నాము. ఒక ధార్మిక మార్గదర్శకుని అనర్థ కోరికగా మీరు దీనిని భావించవచ్చు. కాని ఈ విషయము పూర్తి అగునట్లు ప్రపంచము ఒక రోజు చూడునని నేను నమ్ముచున్నాను. ఇన్ షా అల్లాహ్." (ఖితాబ్ మన్‌హాయిమ్ జర్మని 2010)

ప్రస్తుత సంక్షోభము గురించి హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా వివిధ ప్రాంతములలో విభిన్న కోణములో ప్రపంచమునకు మార్గదర్శనము చేసిరి. శాంతి స్థాపన కొరకు ఇస్లామీయ బోధనలను స్పష్టము చేసినారు. ఈ సంక్షోభ కారణాలు, దీని పరిధి, దీని ఫలితములు, దీని నుండి మోక్షము పొందు మార్గములను వివరముగా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా తెలిపిరి. వారు కేవలం మార్గదర్శనము చేయడమే కాక ఆచరణాత్మక చర్యలు కూడ చేపట్టిరి. ఈ సంక్షోభము, దీని భయంకర ఫలితముల నుండి పదే పదే ప్రపంచ నాయకులను హెచ్చరించిరి. నేటికి నాలుగు సంవత్సరముల క్రితం 2012 సం॥ లో ప్రపంచ సంక్షోభము, అణు యుద్ధపు ప్రమాదముల గురించి తెలుపుటకు ప్రపంచ నాయకులకు ఉత్తరములు వ్రాసిరి. వీరిలో ఈరాన్, సవూది అరబ్, ఇస్రాయీల్, కెనడా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్, అమెరికా, జర్మని నాయకులు కూడ యుండిరి. ఈ మార్గదర్శనము స్వార్థము కూడినది కాదు, భయముతో కాదు కేవలం ప్రజా శ్రేయస్సు, కరుణతో కూడినది.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. "నేను ఏ ఏ నాయకులకు ఉత్తరములు వ్రాసినానో, వారు ఉత్తరములకు ప్రాధాన్యతనిస్తారా లేదో నాకు తెలియదు. వారి ప్రతిస్పందన ఎలా యున్నా. ఖలీఫా, ప్రపంచములోని లక్షల మంది అహ్మదీయుల ఆధ్యాత్మిక మార్గదర్శకునిగా ప్రపంచ భయంకర స్థితి గురించి మనోభావాలు, అభిప్రాయలను

వారికి తెలుపుటకు ప్రయత్నించినాను. నా స్వంత భయము వలన నేనీ మనోభావాలను తెలుపక కేవలం ప్రజల పట్ల నిస్వార్ధ ఆప్యాయత వలన తెలిపినానని స్పష్టము కావలెను. ఈ ప్రజా ప్రేమను మానవజాతులందరికి దయామయులుగా పంపబడిన ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలు ప్రతి నిజమైన ముస్లింలో పుట్టించి, పెంచెను". (పీస్ కాన్ఫరెన్స్ క్రీ.శ. 2012)

శ్రోతలారా! ప్రపంచ ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ప్రత్యేకంగా సీరియా, ఇరాక్, యమన్ తీవ్ర క్లిష్ట పరిస్థితుల దృక్పథంలో రష్యా, అమెరికా జోక్యము వలన మూడవ ప్రపంచ యుద్ధము మన తలలపై రుద్దబడుచున్నదని తెలుస్తున్నది. రష్యా, అమెరికా, యూరప్, సవూదియ, ఈరాన్, ఇతర వివిధ అరబ్ దేశములు సీరియా వాసుల ఆపదను పూర్తిగా మరచిపోయి తమ తమ స్వార్థముల కొరకు ఏదో ఒక వర్గమునకు సహకరించుచున్న విషయము కూడ ఒక బహిరంగ వాస్తవమే. సీరియా గురించి మార్గదర్శనము చేయుచు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి.

"సీరియాలో ఏమి చేయవలెను ? హింస, దౌర్జన్యము కొనసాగుచున్నట్లు ప్రపంచము చూచినచో, సీరియా ప్రజలు సహాయము కొరకు అలమటించుచున్నచో పొరుగు దేశములు కలిసి ఆ హింస, దౌర్జన్యమును నివారించవలెను. తమ స్వంత, రహస్య లాభములను పొందుటకు ప్రయత్నించే బదులు స్థానిక ప్రజల శాంతి, సంతోషమును మాత్రమే దృష్టిలో యుంచుకోవలెను. సీరియా పరిస్థితులలో ఏ చర్యలు చేపట్టవచ్చునో ఈ మధ్యనే ఇస్రాయీలి అధ్యక్షులు షమ్‌వూన్ పీర్స్ గారొక వివేకవంతమైన అభిప్రాయమును వెల్లడించిరి. వారిట్లనిరి. ప్రభుత్వమును తొలగించేందుకు యూరప్ దేశముల జోక్యము బదులు ఐక్య రాజ్య సమితి ఆధ్వర్యములో అరబ్ సైన్యముతో కూడిన శాంతి సైన్యము మాత్రమే పంపవలెను. ... ఇంకా వారిట్లనిరి. అరబ్ లీగ్ స్థానిక సంస్థ కూడ యున్నది. సీరియాలో న్యాయబద్ధమైన ప్రభుత్వము ఏర్పాటు చేయుటకు అది క్రియాశీల పాత్ర పోషించవలెను. వివేకంతమైన విషయము లేదా అభిప్రాయము ఎక్కడి నుండి లభించినా తీసుకోవాలని ఆంహుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధించినారు. ... కాని శాంతి మార్గములో స్వయాన అరబ్ దేశములలో గల పూర్తి లేదా పాక్షిక అన్యాయము ఒక పెద్ద అడ్డంకిగా మారినది. వారు కనీసం తమ పౌరుల పట్ల న్యాయముతో వ్యవహరించనపుడు ఇతర దేశములలో ఎలా న్యాయమును స్థాపించగలరు". (పీస్ కాన్ఫరెన్స్ 2013)

ఈ విశ్వవ్యాప్త సంక్షోభ ఫలితము ఎలా యుండుననే విషయాన్ని స్పష్టమైన పదాలలో హుజూరె అన్వర్ ఇట్లు తెలిపిరి. "ప్రపంచము ఎంతో వేగంగా ఒక ప్రపంచ యుద్ధము వైపు పరుగెడుచున్నదని నేను ఎన్నో సంవత్సరముల నుండి హెచ్చరించుచున్నాను. ... ఈ యుద్ధమును నివారించుటకు ఇప్పటికి మన దగ్గర కొంత సమయము గలదని నేను భావించుచున్నాను. నేనింతకు ముందు చెప్పినట్లు తమ స్వార్థములను వీడి నీతి, నిజాయితితో వ్యవహరించుటయే దీని పరిష్కారము. ఉగ్రవాద సంస్థలకు ఆర్థిక, ఇతర మార్గముల ద్వార సహాయమును నిలుపుదల చేయవలసిన అవసరమున్నదని గట్టిగా చెప్పినాను. కాని ఈ కోణంలో పూర్తిగా కృషి చేయబడుచున్నదని చెప్పలేము. ఇప్పుడే వాల్ స్ట్రీట్ జనరల్‌లో ఒక నివేదిక ప్రచురితమైనది. చాలా భారీ మోతాదులో ఇరాక్ కేంద్ర బ్యాంక్ నుండి వేలంలో దాయిష్ డాలర్లను పొందుచున్నది. ఈ డాలర్లు అమెరికన్ ఫెడరల్ రిజర్వ్ నుండి నేరుగా ఇరాక్ చేరుచున్నవి. .... ఇదే విధముగా వివిధ దర్గములు నూనె కొనుగోలు చేయడమే కాక తుదకు ప్రభుత్వములు కూడ దాయిష్ నుండి నూనె కొనుగోలు చేయుచున్నట్లు అందరికి తెలిసిన విషయమే. ఈ వ్యాపారము ఎందుకు ఆగలేదు ? ఇటువంటి వ్యాపారము గురించి కఠినమైన ఆంక్షలు ఎందుకు విధించలేదు ? నూనె కొనుగోలు చేసేటప్పుడు ప్రవర్తనల సూత్రములను విస్మరించుచున్నారని అర్థమగుచున్నది". (పీస్ కాన్ఫరెన్స్ 2016)

గౌ॥ శ్రోతలారా! ప్రస్తుత భయంకరమైన పరిస్థితులు చాలా వేగంగా మూడవ ప్రపంచ యుద్ధమును ఆహ్వానించుచున్నాయని గత అనేక సంవత్సరముల నుండి హుజూరె అన్వర్ ప్రపంచానికి సూచించుచున్నారు. ఇప్పుడైతే ప్రపంచము మూడవ ప్రపంచ యుద్ధము వైపు వెలుచున్నదని వివిధ సైన్య, రాజకీయ నాయకులు కూడ అంగీకరించుచున్నారు. సీరియాలో భూ సైన్యమును దింపడం మూడవ ప్రపంచ యుద్ధమునకు కారణము కావచ్చునని ఈ సంవత్సరం ఫిబ్రవరిలో రష్యా హెచ్చరించినది. ఇంగ్లాండ్ పత్రికలు కూడ ఇప్పుడు మూడవ ప్రపంచ యుద్ధమును ప్రస్తావించుచున్నాయి. మూడవ ప్రపంచ యుద్ధమును నివారించుటకు హుజూరె అన్వర్ ఇచ్చిన సలహాలలో చాలా ముఖ్యమైనది ఏమనగా ఇస్లామీయ సూత్రముల అనుసారము ప్రపంచములో న్యాయము, నిజాయితిని స్థాపించుట. నీతి, నిజాయితిని ఎలా స్థాపించాలి, ఇస్లాం దీని గురించి ఎటువంటి పరిష్కారమును చూపినది అను విషయమును హుజూరె అన్వర్ గత సంవత్సరం జాపాన్ పర్యటన సందర్భంగా టోక్యోలో చేసిన ఉపన్యాసములో ఇస్లాం ఈ మార్గదర్శక సూత్రములను ప్రస్తావించినారు.

"భౌగోళిక, రాజకీయ, ఆర్థిక, సహజ వనరులను ఆక్రమించుటకు యుద్ధము చేయుట ఎట్టి పరిస్థితిలో సమంజసము కాదని ఇస్లాం బోధించును. యుద్ధ కాలములో నేరమును బట్టి శిక్ష యుండవలెను, కాని హద్దులు దాటకూడదని అన్నహ్‌ల్ అధ్యాయములోని 127వ సూక్తిలో పవిత్ర ఖుర్ఆన్ తెలిపెను. యుద్ధము తరువాత క్షమించుట, సహనము పాటించుట అధిక మేలైన విషయమని పవిత్ర ఖుర్ఆన్ సూచించెను. ఇంకా రెండు దేశముల మధ్య సంబంధములు బెడిసికొట్టి యుద్ధ సన్నాహాలు జరుగుచున్నప్పుడు ఒక పక్షము శాంతిని కోరినచో ఆ ప్రతిపాదనను వ్యతిరేక పక్షము తప్పక అంగీకరించాలని అన్ఫాల్ అధ్యాయములోని 62వ సూక్తిలో సూచించెను. అల్లాహ్‌పై నమ్మకముంచుకోవలెను. ఇటువంటి స్థితిలో దాని ఉద్దేశము, వినమ్రత గురించి అనుమానించక శాంతియుతంగా పరిష్కరించుకొనుటకు ప్రయత్నించాలని పవిత్ర ఖుర్ఆన్ సూచించెను. ... అల్‌మాయిదహ్ అధ్యాయములోని 9వ సూక్తిలో అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. ఏ జాతి శత్రుత్వము కూడ మిమ్ములను నీతి, నిజాయితితో కూడిన సూత్రముల నుండి దూరము చేయుటకు కారణము కాకూడదు. ఎంతటి కష్టతరమైన పరిస్థితులు ఎదురైనను న్యాయబద్ధమైన సూత్రములను పాటించాలని ఇస్లాం బోధించును. వాస్తవానికి న్యాయము ద్వారనే సంబంధములు మెరుగై యుద్ధ కారణాలను ముగించవచ్చును. ... శాంతి స్థాపన కొరకు ఒక మహా గొప్ప సూత్రము అల్ హుజరాత్ అధ్యాయములోని 10వ సూక్తిలో ప్రస్తావించబడెను. అనగా దేశములు లేదా పక్షముల మధ్య వివాదము ఏర్పడినచో మూడవ పక్షము ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుటకు కృషి చేయవలెను. ఏకాభిప్రాయము కుదిరిన తరువాత ఏదేని పక్షము ఒప్పందమును ఉల్లఘించినచో ఇతర దేశములు కలిసి, అనివార్యమైనచో శక్తిని ఉపయోగించి కూడ క్రూరున్ని నివారించవలెను. కాని క్రూరుడు శాంతించగానే అనవసరముగా అతన్ని ఇబ్బంది పెట్టక ఒక స్వతంత్ర దేశము, సమాజము వలె అభివృద్ధి చెందనివ్వవలెను. నేటి కాలములో ఈ సూత్రము ప్రత్యేకంగా పెద్ద శక్తులు, ఐక్య రాజ్య సమితి వంటి అంతర్జాతీయ సంస్థలకు ఎంతో ముఖ్యము. వారీ విషయములను పాటించినచో ప్రపంచములో నిజమైన శాంతి, న్యాయమును స్థాపించవచ్చును. అనవసర ఆందోళనలు వాటంతట అవే అంతమైపోవును".(ఖితాబ్ టోక్యో 2015)

మరల ఇట్లనిరి. "ఇస్లాం సూత్రానుసారము మొత్తం ప్రపంచమును సంఘటితం చేయుటకు మనము కృషి చేయవలెను. ఆర్థికంగా ప్రపంచమును సంఘటితం చేయవలెను. వ్యాపారము, లావా దేవీల పరంగా ప్రపంచమును సంఘటితం చేయవలెను. ప్రయాణము గురించి స్వతంత్రత, ప్రస్థానము గురించి ఏకాభిప్రాయము, కార్యాచరణ రూపొందించవలెను. అనగా విభేదముల బదులు ఐక్యత ఏర్పడేందుకు దేశములు పరస్పరం సహకరించుకోవలెను. ఇలా చేసినచో అతి త్వరలో ప్రస్తుత వివాదములు అంతమై వాటి బదులు శాంతి, పరస్పర గౌరవము ఏర్పడిటన్లు మీరు చూచెదరు. కాని న్యయబద్ధంగా వ్యవహరించుట, ప్రతి దేశము తన బాధ్యతను గ్రహించుట తప్పనిసరి". (ఐరోపా పార్లమెంట్‌తో ఉపన్యాసము 2012)

నేడు ప్రపంచములో శాంతి గురించి ఇస్లాం సూత్రములను ప్రవేశపెట్టి ప్రపంచమునకు సరియైన మార్గదర్శనము చేయు అనుగ్రహము ఎవరికైనా లభించుచున్నదంటే అది కేవలం అహ్మదియ్య జమాఅత్ ఐదవ ఖలీఫా హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ అయ్యదహుల్లాహు తఆలా గారికే లభించుచున్నది. వారు తమ దైవ ప్రసాదిత వివేకము, దూరదృష్టితో శాంతి స్థాపన కొరకు రాత్రింబవళు కృషి చేయుచున్నారు. ప్రవక్తృత్వ విధానముతో ఏర్పడిన ఖిలాఫత్ ద్వారనే భవిష్యత్తులో ప్రపంచములో శాంతి స్థాపించబడినట్లు ప్రపంచము చూడునని మా నమ్మకము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఎంతో గొప్పగా ఇట్లనిరి.

آگ ہے پر آگ سے وہ سب بچائے جائیں گے — جو کہ رکھتے ہیں خدائے ذوالعجائب سے پیار
اب اسی گلشن میں لوگو راحت و آرام ہے — وقت ہے جلد آؤ اے آوارگان دشت خار

అనగా అగ్నియే కాని మహిమలు గల అల్లాహ్‌ను ప్రేమించువారందరు ఆ అగ్ని నుండి రక్షింపబడుదురు. ఇక ఈ తోటలోనే ప్రజలకు సుఖ సంతోషాలు లభించును. ఓ మార్గభ్రష్టులారా! ఇంకా గడువు యున్నది. కనుక తొందరగా రాగలరు.

## హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ దుఆ ఆమోదము గురించి విశ్వాసభరిత సంఘటనలు, దుఆల గురించి హుజూరె అన్వర్ పిలుపులు, ఉపదేశములు

ఉపన్యాసం : గౌ॥ అతా ఉల్ ముజీబ్ లోన్ సాహెబ్, సదర్ మజ్లిస్ అన్సారుల్లాహ్ భారత్ మరియు ప్రిన్సిపల్ జామిఅ అహ్మదియ్య ఖాదియాన్.

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ

یٰۤاَیُّهَا الَّذِیۡنَ اٰمَنُوا اسۡتَجِیۡبُوۡا لِلّٰهِ وَلِلرَّسُوۡلِ اِذَا دَعَاكُمۡ لِمَا یُحۡیِیۡكُمۡ ۚ
وَاعۡلَمُوۡۤا اَنَّ اللّٰهَ یَحُوۡلُ بَیۡنَ الۡمَرۡءِ وَقَلۡبِهٖ وَاَنَّهٗۤ اِلَیۡهِ تُحۡشَرُوۡنَ

(అల్ అన్ఫాల్:25) అనగా ఓ విశ్వాసులారా! మిమ్ము బ్రతికించుటకు పిలుచునపుడు మీరు అల్లాహ్‌ను అతని ప్రవక్త సందేశమును వినుము. అల్లాహ్ మానవునిలో అతని హృదయములో ఉన్నా డని, మీరు బ్రతికింపబడి అతని వద్దకే తిరిగి పంపబడుదురని తెలిసికొనుము.

గౌరవనీయులైన సభాధ్యక్షులు మరియు ప్రియమైన శ్రోతలారా! నా ఉపన్యాస శీర్షిక "హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ దుఆ ఆమోదము గురించి విశ్వాసభరిత సంఘటనలు, దుఆల గురించి హుజూరె అన్వర్ పిలుపులు, ఉపదే శములు" అని మీరిప్పుడే విన్నారు. నేను పఠించిన పవిత్ర ఖుర్ఆన్ సూక్తిలో అల్లాహ్ తఆలా తన అవతారుని ప్రభవ ఉద్దేశము ఆధ్యాత్మిక మృతులను జీవింపజేయుటని తెలిపెను. అల్లాహ్ తఆలా ద్వారా అవతరించిన ప్రవక్త వివిధ మార్గముల ద్వారా తనను విశ్వసించేవారికి జీవితము ప్రసాదిస్తుంటాడు. వాటిలోని ఒక ముఖ్యమైన మార్గము దుఆలు. తనను నమ్మేవారి కొరకు దుఆలు చేస్తుంటాడు. అల్లాహ్ తఆలా వాటిని ఆమోదిస్తు ప్రజల ఆధ్యాత్మిక జీవితము కొరకు తగిన ఏర్పాట్లు చేస్తాడు.

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి.

مَا كَانَتِ النُّبُوَّةُ قَطُّ اِلَّا تَبِعَتْهَا خِلَافَةٌ (కన్జుల్ ఉమ్మాల్ సంపుటి 1) అనగా ప్రపంచములో ఎప్పుడైనా ప్రవక్త అవతరించినచో అతని పనిని కొనసాగించుటకు ఖిలాఫత్ వ్యవస్థ ప్రారంభమగుతుంది.

హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాం పరమపదించిన తర్వాత అల్లాహ్ తఆలా వాగ్దానముల మేరకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం శుభవార్తల ప్రకారము అహ్మదియ్య జమాఅత్‌లో ఖిలాఫత్ వ్యవస్థ స్థాపించబడెను. అల్లాహ్ తఆలా ఖిలాఫత్‌తో జోడించిన శుభములన్నిటితో ఖిలాఫత్ విధేయులు ప్రయోజనము పొందుతున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తర్వాత జారీ అయిన ఖిలాఫత్ ద్వారా ఆధ్యాత్మికంగా జీవనము పొందినవారిలో చేరి జీవిస్తున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దుఆ ఆమోదము ద్వారా తమను విశ్వసించేవారిని ఆధ్యాత్మికంగా జీవింపజేసిన విధంగానే వారి (అ) తర్వాత వారి ఉత్తరాధికాదిత్వములో ప్రతి ఖలీఫా తమ హయాంలో జీవింపజేస్తున్నారు. ఇప్పటికి ఈ వ్యవస్థ ఐదవ ఖిలాఫత్‌లో పూర్తి వైభవముతో కొనసాగుతున్నది.

హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ దుఆ ఆమోద కొన్ని సంఘటనలు మీకు వినిపించే ముందు దుఆ ప్రాముఖ్యత, ప్రాధాన్యత, దాని శుభముల గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పలు పంక్తులను ప్రవేశపెట్టెదను. ఎందుకనగా ఈ కాలములో వారొక్కరు మాత్రమే దుఆ గురించి ప్రతి అంశమును వివరంగా తెలపడమే కాక ప్రతి అహ్మదీయుని హృదయములో ఈ వ్యాసమును ఎంతగా నూరిపోసినారనగా ఇప్పుడు ప్రతి అహ్మది జీవితము దుఆ మాత్రమే అయినది. ఈ ఆహారముతోనే అతడు తన ఆధ్యాత్మిక జీవితమును కొనసాగిస్తున్నాడు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

"దుఆ ఒక అద్భుతమైన శక్తి, దీనితో కఠినాతి కఠినమైన సమస్యలు పరిష్కారమైతాయి. కష్టమైన లక్ష్యములను మానవుడు చాలా సులభంగా దాటుతాడు. ఎందుకనగా అల్లాహ్ తఆలా వెలువడే శక్తి, శుభమునందించు కాలువను దుఆ ఆకర్షిస్తుంది. అధికంగా దుఆలలో నిమగ్నమయ్యే వ్యక్తి తుదకు ఆ శుభమును పొందుతాడు. అల్లాహ్ తఆలాతో సహాయము పొంది తమ లక్ష్యములకు చేరుకుంటాడు. .... దుఆ చాలా పెద్ద సంపద అని నిశ్చయముగా గుర్తుంచుకోండి. దుఆను వీడని వ్యక్తి ధర్మము, ప్రాపంచికపరంగా ఆపదను ఎదుర్కోడు. ఆయుధములు ధరించిన సైనికులు చుట్టుప్రక్కల కాపలా కాస్తున్న సురక్షితమైన కోటలో అతడుండును. కాని దుఆల పట్ల నిర్లక్ష్యము వహిస్తున్న వ్యక్తి నిరాయుధంగా వున్న వ్యక్తిని పోలి వుండును. వణ్య ప్రాణులు, క్రూర మృగాలతో నిండి వున్న అడవిలో బలహీన మావుడు ఏ విధంగాను సురక్షితంగా లేడని అతడు అర్థము చేసుకోవచ్చును. ఒక్క క్షణంలో అతడు ఆ క్రూర మృగాల వేటకు బలైపోవును. అనంతరం అతని ఉనికితో పాటు ఎముకలు కనిపించవు. అందుకే మానవుని గొప్ప సత్కారము, అతని రక్షణకు అసలు మార్గము దుఆయే అని గుర్తుంచుకోండి."

(మల్ఫూజాత్ సంపుటి 7 పుట 192-193 ప్రచురణ లండన్ 1984)

దుఆ ఆమోద స్థితిని వివరిస్తు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

'దుఆ వాస్తవికత ఏమిటనగా అదొక పుణ్య దాసునికి అతని పోషకుడైన అల్లాహ్ మధ్య ఆకర్షిక బంధము. అనగా మొదట దేవుని రహ్మానియ్యత్ దాసుణ్ణి తన వైపు ఆకర్షించును. అనంతరం దాసుని సత్య ఆకర్షణముల వలన అల్లాహ్ తఆలా అతనికి దగ్గరవుతాడు. దుఆ స్థితిలో ఆ అనుబంధము ఒక ప్రత్యేక స్థాయికి చేరుకొని తన విచిత్ర విశిష్టతలను సృష్టించుకుంటుంది. ఏదైనా కష్ట కాలమును దాసుడు ఎదుర్కొంటున్నప్పుడు అల్లాహ్ తఆలా వైపు సంపూర్ణ నమ్మకము, పూర్తి ఆశ, పరిపూర్ణ అభిమానము, పూర్తి విశ్వాసముతో, సంపూర్ణ ధైర్యముతో మోకరిల్లినప్పుడు ఎంతో ఉత్తమ రీతిలో జాగరూకుడై, నిర్లక్ష్య తెరలను చీల్చుతు, త్యాగ మైదానములలో ముందుకు వెళ్లినప్పుడు అక్కడ దైవ ఆస్థానము వున్నట్లు, అతనికి సమానంగా మరెవరు లేనట్లు అతడు తిలకిస్తాడు. అప్పుడు అతని ఆత్మ అల్లాహ్ ఆస్థానములో తల వంచుతుంది, అతనిలో పెట్టబడిన ఆకర్షణ శక్తి అల్లాహ్ తఆలా అనుగ్రహము లను తన వైపు ఆకిర్షంచుతుంది. అప్పుడు వైభవోపేతుడైన అల్లాహ్ తఆలా ఈ పనిని పూర్తి చేయుటకు దృష్టి సారిస్తాడు. ఇందుకు అవసరమున్న బాహ్య కారణాలపై ఆ దుఆ ప్రభావము పడుతుంది. అనగా ఈ పని పూర్తి అగుటకు తప్పక అవసరమున్న మార్గములు సుగమం అగును. ఉదా॥ వర్షము పడుటకు దుఆ చేయబడినచో దుఆ ఆమోదించబడిన తర్వాత దుఆ ప్రభావము వలన వర్షము కొరకు తప్పక అవసరమున్న బాహ్య కారణములు పూర్తి అగును. ఇలాగే కరువు కొరకు దుఆ చేయబడినచో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వ్యతిరేక మార్గములను సృష్టిస్తాడు. అందుకే ఒక సంపూర్ణ వ్యక్తి దుఆలో ఆదేశ శక్తి కలుగుతుందని దైవవాణి, దివ్యస్వప్నములు పొందు వారి దృష్టిలో ఎంతో అనుభవముతో రుజువైనది. అనగా అల్లాహ్ తఆలా ఆదేశముతో సంపూర్ణ దాసుని దుఆ భూమ్యాకాశములలో వ్యాపించును. పని పూర్తి అగుటకు ఆకాశ నక్షత్రములలో, మానవుల హృదయములలో ప్రేరణ కలుగుతుంది."

(బరకాతుద్దుఆ-రూహానీ ఖజాయిన్ సంపుటి 6 పుట 9-10)

గౌరవనీయ సభికులారా! ఇప్పుడు నేను హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి అనన్య దుఆ ఆమోద సంఘటనల నుండి సమయభావము వలన కొన్నిటిని మాత్రమే ప్రవేశపెట్టెదను.

(1) అహ్మదియ్య ఖిలాఫత్ ఒక వరము. ఇది ఒక వైపు దాహముతో వున్న వారి దాహమును తీర్చును. మరో వైపు బంజరు భూములను సైతం సశ్యశామలం చేయును. వార్షిక జల్సా 2012లో రెండవ రోజు ఉపన్యాసము చేస్తుండగా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఆఫ్రికా ఖండములో బహిర్గతమగు వేలాది సంకేతములలోని ఒక సంకేతమును ప్రస్తావిస్తు ఇట్లనిరి.

"మాలీ అమీర్ గారిట్లు వ్రాసిరి. గత సంవత్సరం అతి కొద్దిగా వర్షము పడినందున చాలా కష్టములు ఎదురయ్యెను. దుఆ కొరకు వారు నాకు కూడ ఉత్తరము వ్రాసిరి. ఇస్తిస్ఖా నమాజ్ చదువు కోవాలని నేను వారికి వ్రాసి వుంటిని. అల్లాహ్ తఆలా కరుణించెను. మన ఒక ముఅల్లిమ్ ఇట్లు తెలిపిరి. ఒక పాఠశాల ఉపాధ్యాయుడు నా వద్దకు వచ్చి ఇట్లు తెలిపిరి. నేను క్రమం తప్పకుండా అహ్మదియ్య రేడియో వింటున్నాను. కాని జమాఅత్‌తో ఎలాంటి సంప్రదింపులు లేకుండెను. జమాఅత్ ఖలీఫా ఈ ప్రాంతములో వర్షము పడుటకు ప్రత్యేకంగా దుఆ చేశారని ఒక రోజు నేను విన్నాను. మాలీ జమాఅత్ అమీర్ తన ప్రాంతమునకు వస్తున్నారని వారు వినిరి. కావున తాను స్వయంగా వెళ్ళి భేటీ కావాలని ఆలోచించిరి. కనుక కార్యక్రమము నిర్వహించబడుతున్న ఫరాకు (FARAKO) గ్రామానికి వారు

చేరుకొనిరి. ఈ ప్రాంతములో వర్షము కురవాలని ఖలీఫతుల్ మసీహ్ దుఆ చేశారని అక్కడ కూడ వారు వినిరి. అనంతరం ప్రత్యేక నమాజ్ చదివించిరి. ఈ సంవత్సరం అసాధారణ వర్షము కురిసినచో అది దుఆ ఫలితమే అగునని వారు భావించుకొనిరి. వర్షా కాలము వచ్చినపుడు ప్రతి రెండవ, మూడవ రోజు చాలా వర్షము పడుతున్నట్లు వారు చూసిరి. గత పది సంవత్సరముల నుండి ఇటువంటి వర్షము పడలేదని వారు సాక్షిగా వుండిరి. కావున వారు అహ్మదియ్యత్‌లో చేరుటకు నేడు వచ్చిరి. ఎందుకనగా అల్లాహ్ ఖలీఫాకు తోడుగా వున్నాడు. అల్‌హందులిల్లాహ్. ఇప్పుడు ఆ గ్రామములో అధిక సంఖ్యలో ప్రజలు అహ్మదియ్యత్‌లో చేరుతున్నారు.”

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 3 ఆగస్టు 2018 పుట 18)

ఈ సంవత్సరం రీవ్యూ ఆఫ్ రిలీజియన్స్ ఆధ్వర్యములో నిర్వహించబడిన God Summitలో హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ తమ ప్రత్యేక సందేశములో కొన్ని సంఘటనలను ప్రస్తావించారు. వాటిలోని కొన్నిటిని ప్రవేశపెట్టుతున్నాను.

(2) హుజూర్ ఇట్లనిరి. ఆయిరికోస్ట్‌లోని ఒక సంఘటనను మన ముఅల్లిమ్ ఇట్లు వ్రాసిరి. అక్కడ ఒక వినమ్రులైన అహ్మదీ అబ్దుల్లాహ్ మియాం గారున్నారు. వారి గురించి ఇట్లు వ్రాసిరి. నా సోదరుణ్ణి పోలీసులు పట్టుకొని బంధించారు. మత్తు పదార్థాల విక్రయ నేరము క్రింద న్యాయస్థానము అతనికి 20 సంవత్సరముల కారాగార శిక్ష విధించెను. వారిట్లు తెలిపిరి. నా సోదరుణ్ణి రక్షకభటులు ఇలా పట్టుకొని వెళ్లినందున నేను చాలా బాధకు గురైతిని. అతడు నేరస్తుడు కాడు. ఈ బాధాకర పరిస్థితిలో వారు ఇక్కడికి లండన్ నాకు ఉత్తరము వ్రాసిరి. దుఆ కొరకు నేను ఖలీఫతుల్ మసీహ్‌కు ఉత్తరము వ్రాసి స్వయంగా నేను కూడ నా సోదరుని విడుదల కొరకు దుఆ చేయడం మొదలు పెట్టితిని. అయినను విడుదలకు ఎలాంటి మార్గము కనిపించడం లేదు. ఒక రోజు నేను స్వప్నములో ఇట్లు చూసితిని. వారు నాకు వ్రాస్తున్నారు. వారు ఖలీఫతుల్ మసీహ్‌ని చూసిరి. మిమ్మలను చూశాను. ఆందోళన చెందకండి, సహనము పాటించండి, మీ సోదరుడు త్వరగా విడుదలగునని నేను అన్నాను. ఉదయం నిద్ర లేచిన తర్వాత చాలా సంతృప్తి కలిగెను. ఇన్‌షాఅల్లాహ్. అల్లాహ్ తఆలా ఏదో మహిమ చూపించునని, నా సోదరుడు తప్పక విడుదలగునని నమ్మకముండెను. కాని సోదరుడు విడుదలవ్వడం అటుంచితే పైగా కొన్ని రోజుల తర్వాత వారి తల్లి కూడ అనారోగ్యమునకు గురయ్యెను. వారిని నగరములోని పెద్ద ఆసుపత్రిలో చేర్పించవలసి వచ్చెను. అక్కడ వారు వారిని చేర్పించుకొనిరి. వారిట్లు తెలిపిరి. ఇంతకు ముందే ఒక బాధలో వున్నామంటే ఇప్పుడు మరొక ఆపద వచ్చి పడెను. తల్లి గారు వ్యాధి బారిన పడిరి. చాలా ఇబ్బందికర పరిస్థితి వచ్చెను. చాలా నిస్సహాయ స్థితి ఎదురయ్యెను. సమస్యలు పెరిగిపోతున్నందున చాలా ఇబ్బంది కలుగుతుండెను. అప్పుడు మరల నేను దుఆ చేసితిని. వారిట్లు తెలిపిరి. రాత్రి నేను నిద్ర పోగా వారు నన్ను స్వప్నములో చూసితిరి. లేచి, వెళ్లి తలుపు తెరువుమని నేను చెప్పితిని. వారిట్లు తెలిపిరి. కావున నేను నిద్ర లేచితిని. ఒక్కసారిగా లేచితిని. నేను కండ్లు తెరువగా ఎవరో తలుపు కొట్టుతుండిరి. వెళ్లి నేను తులుపు తెరువగా అక్కడ నా పెద్ద సోదరుడు వుండెను. పోలీసులు నన్ను నేడు విడుదల చేశారని అతడు తెలిపెను. ఇదంతా అల్లాహ్ తఆలా అనుగ్రహముతో దుఆల శుభముతో మహిమ జరిగెను. వర్తమాన ఖలీఫాతో అనుబంధ మహిమ ఇది.”

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 27 మే 2022)

(3) ఇంకా గేంబియాలోని ఒక సంఘటనను తెలుపుతు హుజూర్ ఇట్లనిరి. ఉమర్ గారనే ఒక మిత్రులు 2017వ సం॥లో కుటుంబ సమేతంగా జైఅత్ చేసిరి. వారి భార్యకు యుటెరస్ క్యాన్సర్ అనగా గర్భ సంచి క్యాన్సర్ వుండెను. 7 సంవత్సరముల క్రితం బాలుడు జన్మించెను. ఆ తర్వాత క్యాన్సర్ అయ్యెను. దీనికి చికిత్స లేదు, ఇకముందు సంతానము కలిగే అవకాశము లేదని వైద్యులు తేల్చి చెప్పిరి. వారి భార్య దీని వలన చాలా బాధపడుతుండేవారు. ఒకటి అనారోగ్యము వుండగా సంతానము కలుగదని. జీవన్మరణ సమస్య వచ్చెను. జీవిస్తారో లేదో తెలియదు. చిన్న బాలుడున్నాడు, అతని సంతోషములను చూస్తారో లేదో. జైఅత్ తర్వాత వారి భార్య ఒక లీఫ్ లెట్ తీసుకొనిరి. దానిపై నా చిత్రముండెను. ఆ చిత్రమును చూచిన తర్వాత నా హృదయములో ఆలోచన కలిగెను, మనశ్శాంతి లభించెను. నేను దుఆ కూడ చేస్తుంటిని. మరింత సంతృప్తి కలుగాలని అల్లాహ్ తఆలాతో దుఆ చేస్తూ పోతిని. అనంతరం వారు నాకు ఉత్తరం వ్రాసిరి. తమ వ్యాధితో పాటు సంతానము కలుగవలెనని కోరిక తెలిపిరి. అల్లాహ్ తఆలా ఎలా కరుణించెననగా కొంత కాలము తర్వాత గర్భము దాల్చిరి. వైద్యులు, నర్సులు పరిశీలించి ఆశ్చర్యానికి గురైరి. ఈ మహిళకు మరల పిల్లలు పుట్టే అవకాశము వైద్యపరంగా లేదని మేము ఇంతకు ముందే చెప్పివుంటిమి. వారు గర్భ పరీక్ష తర్వాత రెండవ సారి కాన్సర్ టెస్ట్ చేయగా పూర్తిగా నెగెటివ్ వచ్చెను. ఇందుకు వైద్యులు చాలా ఆశ్చర్యానికి గురైరి. నువ్వు ఏ మందు వాడినావు, తద్వారా క్యాన్సర్ పూర్తిగా అంతమవడమే కాక మీ బాధ కూడ దూరమైనది, వైద్యపరంగా ఇది నమ్మశక్యం కాదని వైద్యులు ఆ క్రొత్త అహ్మదీ స్త్రీని ప్రశ్నించిరి. ఆమె ఇట్లు సమాధానమిచ్చె ను. నేను ఎలాంటి మందులు వాడలేదు. నేను వర్తమాన ఖలీఫాకు దుఆ కొరకు వ్రాసినాను. నేను స్వయంగా కూడ దుఆలు చేస్తుంటిని. ఇది దుఆల శుభమే. ఇదే చికిత్స. దీని వల్లనే అల్లాహ్ తఆలా అనుగ్రహించెను.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 27 మే 2022)

(4) హుజూర్ ఇట్లనిరి. భారత దేశములోని బంగాల్ రాష్ట్రములో మాల్దాకు చెందిన ఒక ముఅల్లిమ్ గారి మూత్రపిండాలు చెడిపోయెను. ఇది 2005వ సం॥ విషయము. చికిత్స చేయుటకు వైద్యులు ప్రయత్నించిరి. కాని ఎలాంటి స్వస్థత కలుగలేదు. ఇక ఏమి చేయలేమని వైద్యులు చెప్పిరి. 2005వ సం॥లో నేను ఖాదియాన్‌కు వెళ్లగా అక్కడి కుటుంబముతో సహా భేటి అగుటకు వచ్చిరి. వారు తమ వ్యాధి ప్రస్తావించి, ముఅల్లిమ్ గారు దుఆ కొరకు మనవి చేసిరి. దాని కొంత కాలము తర్వాత మరల చెకప్‌కు ఆసుపత్రి వెళ్లగా మూత్రపిండాలు అసాధారణ రీతిలో మంచిగైనాయని వైద్యులు ఆశ్చర్యపడిరి. అనంతరం వారు అల్లాహ్ తఆలా కృపానుసారము పూర్తి ఆరోగ్యముగా వున్నారు. ఇది అల్లాహ్ తఆలా శుభమే. దుఆ గురించి ఇట్లనబడును.

అసాధ్యమును ఇది సుసాధ్యము చేస్తుంది.

(అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 27 మే 2022)

నాకు వకాలతె తబ్షీర్ లండన్ నుండి వకాలతె తామీల్, తన్ఫీజ్ (భారత్, నేపాల్, భూటాన్) ద్వారా అందిన హుజూరె అన్వర్ దుఆ ఆమోద కొన్ని సంఘటనలను ఇప్పుడు వినిపించెదను.

(వకాలతె తబ్షీర్ లండన్ లేఖ ద్వారా: WTT-46979/25-9-22, T-9313-19=/14-9-22)

(5) మహారాష్ట్రలోని చందర్ పూర్ జిల్లా నుండి ముబల్లిఘ ఇంచార్జి గారిట్లు వ్రాసిరి.

అహ్మదియ్యా జమాఅత్ బల్లార్‌పూర్‌కు చెందిన ఒక విధేయులైన నవయువకులు ఇంజనీరు మునవ్వర్ అలీ గారు చాలా రోజుల నుండి ఉద్యోగము కొరకు వివిధ కంపెనీలలో ఇంటర్వ్యూ మొద॥ ఇస్తుండిరి. కాని ఎక్కడ సఫలము లభించలేదు. ఇంతలోనే హుజూర్ మస్జిద్ బైతుల్ ఫుతూహ్ మరమ్మతు కొరకు పిలుపునిచ్చిరి. వారొక పెద్ద మొత్తంలో వాగ్దానము రూపములో వ్రాయించిరి. అప్పుడు వారికింకా ఉద్యోగము కూడ లభించలేదు. దీనికి తోడుగా వారు హుజూరె అన్వర్‌కు దుఆ కొరకు ఉత్తరములు కూడ వ్రాస్తుండిరి. అల్లాహ్ తఆలా తప్పక సహకరిస్తాడని నాకు నమ్మకముండెను. కనుక అల్లాహ్ తఆలా ఎలా కరుణించెననగా వారికి ఖతర్‌లో ఉద్యోగము లభించినది. ఎంత నగదు వాగ్దానము రూపములో వ్రాయించిరో అంతే జీతము వారికి నిర్ణయించబడెను.

(6) బుర్కీనాఫాసు అమీర్ గారిట్లు వ్రాసిరి.

జియాలు అబ్దుర్రహ్మాన్ అఫ్సర్ జల్సా సాలానా బుర్కీనాఫాసు ఈ సంవత్సరంలో మార్చిలో హుజూరె అన్వర్‌తో భేటి అయిరి. అప్పుడు వారక్కడ ఇట్లు మనవి చేసిరి. మా సభ నిర్వహించబడుతుంది. కాని అక్కడ అధిక ఉష్ణోగ్రత వుంటుంది. బదులుగా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లడిగిరి. “అయితే వర్షము పడాలని మీరు కోరుకుంటున్నారా?” దీనికి జవాబుగా అవును హుజూర్! అని చెప్పిరి. బదులుగా సరే అని హుజూర్ తెలిపిరి. తర్వాత జల్సా జరిగినప్పుడు మొదటి రోజు 42 సెంటీమీటర్ల ఉష్ణోగ్రత వుండెను. కాని అస్ర్ తర్వాత వాతావరణ చల్లబడడం మొదలయ్యెను. కొద్దిపాటు చినుకులు కూడ పడెను. అనంతరం రాత్రి 8 గం॥లకు కుండ పోత వర్షము కురిసెను. రాత్రి 11 గం॥ల తర్వాత వర్షము ఆగిపోయెను. తర్వాత గాలి వీచడంతో ప్రాంగణం మొత్తం ఎండిపోయెను. ఇలా ఉదయం నిర్ణీత కార్యక్రమము ప్రకారము తహజ్జుద్ సలుపబడెను. నాకు 20 సంవత్సరముల అనుభవము గలదు. జమాఅత్‌లోని పెద్ద వయస్సులైన సభ్యులను కూడ అడిగి తెలుసుకున్నాను. జల్సాలో ఎన్నడు వర్షము పడలేదని అందరు చెప్పిరి. ఈ నెలలో ఇటువంటి వర్షము కురవడం ఒక అత్యంత అసాధారణ సంఘటన. అఫ్సర్ జల్సా సాలానా సభికులందరికి హుజూర్‌తో భేటి కావడం, జల్సాలో వర్షము పడాలని కోరడమును వివరించిరి. తద్వారా ఎంతో గద్గద పరిస్థితి ఏర్పడెను. దుఆ ఆమోదము, అహ్మదియ్యా ఖిలాఫత్ పట్ల

ప్రేమాభిమానము, వినయముతో అందరి హృదయములు నిండిపోయెను. అల్లాహు అక్బర్ నినాదాలతో ఆకాశాన్నంటెను.

(7) కాంగో బ్రాజీల్‌లోని ఒక నగరము పాయింట్ నవార్ ముబల్లిఘ్ ఇట్లు వ్రాసిరి.

కాంగో బ్రాజీల్‌లోని ఒక నగరము పాయింట్ నవార్‌లో 2015వ సం॥లో అహ్మదియ్య మిషన్ స్థాపించబడిన తర్వాత ఒక రోజు బజారులో పాకిస్తాని స్నేహితులు ముహమ్మద్ ఇఖ్బాల్‌తో భేటి జరిగెను. మొదట చాలా సంతోషముతో కలిసి ఫోన్ నంబరు కూడ తీసుకొనిరి. నేను అహ్మదీ అని చెప్పగా వారి ప్రవర్తనలో అకస్మాత్తుగా మార్పు వచ్చెను.

సమయము గడిచిపోయిన కొద్ది నేను ఎప్పుడు సంప్రదించి మిషన్ హౌస్ రావాలని ఆహ్వానించినా ఏదో ఒక సాకు చెప్పి తప్పించుకునేవారు. 2017వ సం॥లో అనుకోకుండా వారి ఉద్యోగము ఊడిపోయెను. చాలా పెద్ద మొత్తంలో డబ్బులు ఆగి పోయినవి. ఇంతలోనే పాస్‌పోర్ట్ గడువు ముగిసి పోయింది. వారు చాలా ఆందోళనకు గురై, ప్రతి చోట ప్రయత్నించిరి. కాని ఎలాంటి పరిష్కారము లభించలేదు.

అనంతరం జనవరి 2018 లో ఒక రోజు అనుకోకుండా నేను మిమ్ములను కలవడానికి మిషన్ హౌజ్ వస్తున్నానని ఎంతో ఆందోళనతో వారి ఫోన్ నాకు వచ్చెను. ఇక్కడికి చేరుకొని వారు తమ ఇబ్బందిని వ్యక్తపరచి, ఇట్లనిరి. మీరు నాకు పాస్‌పోర్ట్ ఇప్పించండి. అహ్మదియ్య జమాఅత్ మాత్రమే నీకు సహకరించగలదని అందరు నాకు చెప్పారు.

కావున ఆన్‌లైన్ ద్వారా వారి పాస్‌పోర్ట్ దరఖాస్తు పంపబడెను. కొన్ని రోజులలోనే వారి పాస్‌పోర్ట్ తయారై వచ్చినది. పాస్‌పోర్ట్ వచ్చిన తర్వాత జమాఅత్ పట్ల వారి ప్రవర్తన మెత్తబడెను. వారు తరచుగా మిషన్ హౌజ్ రావడం, కలిసి చాయె మొద॥ త్రాగడం ప్రారంభించిరి. అనంతరం వార్షిక సభ కాంగో 2018 లో కూడ వారు పాల్గొనిరి. వారి ఉద్యోగము ఊడినందున చాలా భారీ నగదు చేతికి రాకుండా నిలిచి పోయినది. అది లభించే స్థితి కనబడడం లేదు. ఇదే ప్రయత్నములో 15 నెలలు గడిచిపోయినవి. కాని వారి ఇబ్బంది పెరుగుతూనే పోయినది.

ఒక రోజు మిషన్ హౌజ్‌లో కూర్చొనగా వారు చాలా బాధకు గురై ఇట్లనిరి. మీరు మీ జమాఅత్ ఖలీఫా గారికి నా తరపున దుఆ ఉత్తరము వ్రాయండి. ఇలా పదే పదే చెప్పబడిరి. నేను వారికిట్లు స్పష్టముగా చెప్పితిని. సరే మనము ఇప్పుడే హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారికి దుఆ ఉత్తరము పంపుదాము. కాని మీరు అహ్మదీగా మారినను మారకున్నను ఈ దుఆ ఆమోదము మీ కొరకు అల్లాహ్ తఆలా తరపున అహ్మదియ్య జమాఅత్ సత్యమునకు ఒక సంకేతమగును. ఎందుకనగా మీకు మీ నగదు లభించే అవకాశము లేదు. ఇలా అదే రాత్రి దుఆ ఉత్తరము ఫ్యాక్స్ ద్వారా పంపబడెను. అల్లాహ్ తఆలా త్వరగా అనుగ్రహించాలని నిరీక్షించసాగిరి.

అల్లాహ్ తఆలా కూడ గొప్ప వైభవముగలవాడు. అతనికి కూడ తన ఖలీఫాతో చాలా ప్రేమ గలదు. అల్లాహ్ తఆలా కరుణించెను. తుదకు నాలుగు రోజుల తర్వాత వారు నవ్వుకుంటూ మిషన్ హౌజ్ వచ్చి ఇట్లనిరి. ఏ రాత్రి మేము ఖలీఫా గారికి ఫ్యాక్స్ పంపినామో, దాని మరుసటి రోజునే నాకు కార్యాలయము నుండి ఫోన్ వచ్చెను. మీరు వచ్చి మీ ఉద్యోగము చేసుకోండని చెప్పిరి. ఆగిపోయిన నగదు కూడ లభించునని నమ్మకముగా చెప్పిరి.

నేను అల్‌హందులిల్లాహ్ చదివి ఇట్లంటిని. చూడండి అల్లాహ్ తఆలా తన కరుణతో తన ప్రియమైన ఖలీఫా దుఆలను విని మీ కొరకు అహ్మదియ్యత్ సత్యమును మహిమాన్వితంగా ఎలా చూపించెను. తద్వారా వారు అహ్మదియ్యత్‌కు చాలా దగ్గరైరి. అల్లాహ్ తఆలా వారు మార్గదర్శనము పొందుటకు అనుగ్రహించుగాక! ఆమీన్.

(వకాలతె తబ్షీర్ లండన్)

(8) జర్మనీ నుండి అబ్రార్ అహ్మద్ గారిట్లు వ్రాసిరి.

నేను జర్మనీ వచ్చిన తర్వాత బర్గర్‌కింగ్ (ఫాస్ట్ ఫుడ్ రెస్టోరాంట్)లో పని చేయడం మొదలు పెట్టాను. ఒక రోజు వారు బులెటిన్‌లో హుజూరె అన్వర్ ఆదేశము చదివి వినిపించిరి. "పంది మాంసము, మత్తు పదార్థాల వ్యాపారములో పని చేస్తున్న వారితో చందా తీసుకోకండి." హుజూరె అన్వర్ ఈ ఆదేశమును చదివి నేను హతాశుడనైతిని. రాత్రి మొత్తం ఎంతో ఆందోళన, నఫిల్ చదువుతూ గడిచినది. ఓ అల్లాహ్! నీకు నా పరిస్థితి తెలుసు. ఇంతలోనే హుజూరె అన్వర్‌కు కూడ దుఆ కొరకు క్రమం తప్పకుండా ఉత్తరములు వ్రాయడం మొదలు పెట్టితిని. ఇంత చిన్న పట్టణములో ఎవరు నాకు ఉద్యోగం ఇస్తారని నేను ఆలోచించసాగితిని. మాకు వసియ్యత్ గురించి చెప్పేవాడివి. ఇప్పుడు నీ వసియ్యత్‌ను ఎలా కాపాడుకుంటావు? అని ప్రజలు నాతో అన సాగిరి.

ఇదే సమయములో హుజూరె అన్వర్ ద్వారా నాకు సమాధానము వచ్చినది. హుజూరె అన్వర్ ఇట్లు వ్రాసిరి. "అల్లాహ్ తఆలా మీకు తప్పక శుభప్రదమైన పని ఇప్పించును. బాగా దుఆ చేయండి."

కావున నేను వెంటనే లేచి ఇవ్వాల నా చివరి రోజని మయజానికి చెప్పాను. డబ్బులు ఇవ్వము, చాలా కష్టమగునని యజమాని బెదిరించెను. కాని నేను రాజీనామా ఇచ్చి ఇంటికి తిరిగి వచ్చేశాను. ఇంటికి వచ్చి లెటర్ బాక్స్ తెరిచి చూడగా తపాలా శాఖ నుండి ఉత్తరము వచ్చెను. రేపటి నుండి పనికి రాగలరని అందులో వ్రాసి వుండెను. వెంటనే దేవుని ఆస్థానములో సాష్టాంగము చేశాను. ఒక రోజు ముందు పని వదులుకోగా మరుసటి రోజు క్రొత్త పని లభించెను. ఇప్పుడు అల్లాహ్ తఆలా వాహనము కూడ ప్రసాదించెను. తద్వారా వసియ్యత్ కార్యదర్శిగా వసియ్యత్‌ల క్రొత్త లక్ష్యమును పూర్తి చేయుటకు అనుగ్రహము లభించెను. అల్‌హందులిల్లాహ్.

గౌరవనీయ సభికులారా! ఈ సంఘటనలను విని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పదములలో హృదయము నుండి ఇట్లు ఆకాంక్ష వెలువడుతుంది.

ప్రకృతి ద్వారా తన ఉనికి సత్యమని సాక్ష్యమిచ్చును. కనిపించని ఆ అదృశ్య శక్తికి నిదర్శనమిది.

నేను తప్పక చేస్తానని చెప్పిన విషయమును తప్పక చేసి తీరుతాడు. అతని దైవత్వము ఇదే.

అసాధ్యమును సుసాధ్యము చేస్తాడు, ఓ తత్వజ్ఞానులారా దుఆ శక్తిని తిలకించండి.

తల్లిదండ్రుల కంటే ఎక్కువ సానుభూతి గల, దుఆలు చేయు ఖలీఫా గల జమాఅత్ అల్లాహ్ తఆలా కృపానుసారము ప్రపంచవ్యాప్తంగా ఏకైక జమాఅత్ అహ్మదియ్య జమాఅత్ మాత్రమే. రాత్రి అందరు నిద్రపోయాక కూడ వారు జాగారము చేస్తారు. ప్రపంచవ్యాప్తంగా నివసిస్తున్న అహ్మదీయుల కొరకు తమ అల్లాహ్ ఆస్థానములో దుఆ చేస్తుంటారు. తమ వారే కాకుండా ఇతరులు కూడ ఈ విషయమును గమనిస్తున్నారు.

గౌరవనీయ శ్రోతలారా! ఇప్పుడు నేను దుఆ గురించి హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యద హుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారి పిలుపులు, ఆదేశముల ఆధారంగా కన్ని పంక్తులను ప్రవేశ పెట్టుతాను.

2004 మే 21 వ తేదీనాటి ఖుత్బా జుమాలో హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ గారిట్లనిరి.

"గుర్తుంచుకోండి! అల్లాహ్ సత్యమైన వాగ్దానముల వాడు. అతడు ఇప్పటికి తన ప్రియమైన మసీహ్ యొక్క ఈ ప్రియమైన జమాఅత్‌కు సహకరిస్తున్నాడు. అతడు మమ్ములను ఎన్నడు వీడడు, ఎన్నడు వీడడు, ఎన్నడు వీడడు.

అతడు నేడు కూడ తన మసీహ్‌తో చేసిన వాగ్దానములను గత ఖిలాఫత్ కాలములలో పూర్తి చేసినట్లు పూర్తి చేస్తున్నాడు. గతములో తన శుభములతో అనుగ్రహించిన విధంగానే ఈనాడు కూడ తన దయ, కరుణతో అనుగ్రహిస్తున్నాడు, అనుగ్రహించును. ఇన్షాఅల్లాహ్.

కావున దుఆలు చేస్తుండండి! అతని ఆస్థానములో మోకరిల్లుతు, అతని శుభమును యాచిస్తు ఎల్లప్పుడు అతని ఆస్థానములో పడి వుండండి. ఆ కడియమును చాలా గట్టిగా చేతితో పట్టుకోండి. తర్వాత మరెవ్వరు మీకు నష్టము కలిగించలేరు. అల్లాహ్ తఆలా మీరందరిని ఇందుకు అనుగ్రహించు గాక!" (2004 మే 21 ఖుత్బా జుమా: అల్ ఫజల్ ఇంటర్నేషనల్ 4 జూన్ 2004 పుట 9)

హుజూరె అన్వర్ ఇట్లనిరి.

"ఎక్కడెక్కడ అహ్మదీయులు హింసకు గురవుతున్నారో వారు గుర్తుంచుకోండి. షైతాన్‌తో ఇది చివరి యుద్ధము. అల్లాహ్ తఆలా ప్రీతి కొరకు ఈ కాలపు ఇమామ్ సిద్ధము చేసిన ఈ సైన్యములో మీరు చేరినారు. కావున తమ విశ్వాసములను దృఢపరచుకుంటూ, స్థిరత్వము, నిలకడను అల్లాహ్ తఆలాతో యాచిస్తు ఎల్లప్పుడు, అనుక్షణం సహనము, ఉత్సాహమును ప్రదర్శించండి. ఇంకా అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లండి. తుది విజయము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం జమాఅత్‌కే లభించును. ఈ షైతానీయ, దుష్ట శక్తులను ఓడించుటకు ఈ సంస్థను అల్లాహ్ తఆలా స్థాపించినాడని వారు (అ) తెలిపిరి. కాని బయటి షైతాన్‌ను ఓడించుటకు మనము మనలో వున్న షైతాన్‌ను వశపరచుకోవలెనని గుర్తుంచుకోండి. మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంతో

ముడిపడి వున్నందున మన విజయము బాహ్యా వస్తువులతో కాక దుఆల వలన సాధ్యమగును. దుఆల ఆమోదము కొరకు తమను తాము అల్లాహ్ తఆలా ప్రీతికి అనుగుణంగా నడుచుకొనువారిగా చేసుకోవలెను. ఇందుకు ఆత్మతో యుద్ధము చాలా ముఖ్యము.”

(ఖుత్బా జుమా 6 మార్చి 2009)

మరొక సందర్భమున హుజూరె అన్వర్ ఇట్లనిరి.

“అల్లాహ్ తఆలా దాసునికి అతి సమీపమునకు వచ్చి అతడు, దాసుడు పరస్పరం విలీన మైనప్పుడు దాసుడు దుఆ చేయగా ఇటువంటి పరిస్థితిలో చేసిన దుఆ చిత్ర విచిత్ర మహిమలను చూపును. వాటిని ఒక మానవుడు ఊహించలేడు. కావున ఇటువంటి పరిస్థితి కల్పించుకోవలసిన అవసరమున్నది. ఈ విషయమును హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రస్తావించారు. ప్రపంచములో కూడ చూడండి! బాధలో వున్నప్పుడు ప్రత్యేక శ్రద్ధతో అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లును, అప్పుడు ప్రపంచములోని ప్రతి వస్తువుతో విసుగు చెందుతారు, ప్రపంచము వైపు ఏ మాత్రం శ్రద్ధ వుండదు. కష్టములో చిక్కుకొని వుంటాడు, బాధలో బంధించబడుతాడు, కనుక అల్లాహ్ తఆలా వైపు మాత్రమే మోకరిల్లుతాడు. కేవలం అల్లాహ్ తఆలా ఉనికి మాత్రమే కనిపిస్తుంది. బాధలలో అతనికి ఒక ప్రత్యేక పరిస్థితి ఏర్పడుతుంది. ఇటువంటి పరిస్థితిలో దుఆ చేయువారు దుఆ ఆమోదమును తిలకిస్తారు.

కావున మానవుడు అల్లాహ్ తఆలా దయాగుణమును ఎల్లప్పుడు గుర్తుంచుకొని అతనికి సమీపములో చేరుటకు ప్రయత్నించవలెను, ఒక పని అయిన తర్వాత, ఒక బాధ దూరమైన తర్వాత అతనికి దగ్గరయ్యే కృషిని విడిచి పెట్టకూడదు. తద్వారా అల్లాహ్ తఆలా శాశ్వతంగా దుఆ ఆమోద దృశ్యములను చూపించును. దుఆ స్వీకరించబడు దృశ్యములను చూపిస్తాడు. అల్లాహ్ తఆలా అనుగ్రహములు ఎల్లప్పుడు కలుగుటకు అల్లాహ్ తఆలాకు అత్యంత సమీపములో చేరుటకు ప్రయత్నించ వలెను. ఇటువంటి స్థితిలో మానవుడు దుఆ చేసినచో ప్రాపంచిక మార్గములను, ప్రపంచములోని వస్తువులన్నిటిని అతని అవసరాలను తీర్చు పనిలో నిమగ్నము చేస్తాడు. భూమ్యాకాశ వనరులన్నిటిని తన దాసుని సహాయమునకు నిలబెట్టును. ఒక్కోసారి అల్లాహ్ తఆలా దాసుని దుఆను ఆమోదిస్తు మేఘాల నుండి వర్షమును కురిపించును. ఒక్కోసారి తన దాసుని శాపమును వింటూ శత్రువును కరువు, ఆపదలకు గురి చేయును. ఒక విశ్వాసి హృదయములో దుఆ ఆమోదము కొరకు చక్కటి పరిస్థితి ఏర్పడవలెను, ఇటువంటి స్థితినే ప్రతి అహ్మదీ తన హృదయములో కల్పించుకోవలెను.”

(ఖుత్బా జుమా: 22 సెప్టెంబర్ 2006)

మరొక చోట హుజూరె అన్వర్ ఇట్లనిరి.

“నేడు మనము కేవలం మన మనుగడ కొరకు, తమ ఉనికి మనుగడ కొరకు, తమ కుటుంబ మనుగడ కొరకు మాత్రమే కాక అహ్మదియ్యా జమాఅత్ అభివృద్ధి కొరకు దుఆల వైపు శ్రద్ధ చూపవలెను. అంతేకాక ముస్లిం సమాజము, అంతకు మించి మొత్తం మానవత్వ మనుగడ కొరకు దుఆల వైపు శ్రద్ధ చూపవలెను. నేడు దీని అవసరం ఎంతో వున్నది. కావున ప్రతి అహ్మదీ ఈ రోజులలో (ఈ రోజులు అనగా నా ఉద్దేశము ఎల్లప్పుడు), పరిస్థితులు దిగజారుతున్న ఈ రోజులలో ప్రత్యేకంగా తన అల్లాహ్ ఆస్థానములో మోకరిల్లుతు దుఆలు చేయవలెను. అలమటిస్తు అతణ్ణి స్మరించండి. వ్యాకులతతో అతణ్ణి పిలవండి. నేడు ముస్లిం సమాజము ఏ స్థితిని ఎదుర్కొంటుందో, ముస్లిం దేశములు ఏ ఏ ఇబ్బందులలో చిక్కుకొని వున్నారో అందుకు పరిష్కారము దుఆ తప్ప మరొకటి లేదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ప్రస్తావించిన దృఢమైన సురక్షిత కోట నేడు అహ్మదీ తప్ప మరెవరు లేరు. అల్లాహ్ తఆలా బాహ్యాంతర కుట్రల నుండి ముస్లిం సమాజమును రక్షించాలని దుఆలు చేయండి. నేటికి 14 వందల సంవత్సరముల క్రితం ముస్లిం సమాజమునకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చిన సందేశమును అర్థము చేసుకొనుటకు అల్లాహ్ తఆలా వీరిని కరుణించుగాక! ప్రపంచము నుండి హింసను అంతమొందించాలని కూడ దుఆ చేయండి. మానవుడు తన సృష్టికర్తను ఆశ్రయించు గాక! అతణ్ణి గుర్తించి తన మొండితనము, గర్వముతో కూడిన వల నుండి బయటికి వచ్చును గాక! దేవుని అసంతృప్తి, ఆగ్రహము నుండి తప్పించుకొనక అతని వైపు మోకరిల్లుగాక! ఈ దైవ సందేశమును అర్థము చేసుకొందురు గాక! నా వైపు రండి, స్వచ్ఛతతో నన్ను పిలవండి, నేను మీ దుఆలను విని ఈ ప్రపంచము తాత్కాలికమైనది, కొన్ని రోజులది, అయినను సర్వము ఇదే అని మీరు భావిస్తున్నారు, దీనిని నేను శాంతినిలయముగా మార్చెదను, అనంతరం మీ కర్మల వలన మిమ్ములను నా శాశ్వత స్వర్గమునకు వారసులుగా చేయుదనను ఈ సందేశమును గ్రహింతురు గాక!

ఇలాగే నేను చెప్పినట్లు ఈ ప్రపంచము కొరకు, మానవత్వము కొరకు కూడ దుఆలు చేయండి. ప్రపంచము ఎంతో వేగంగా తమ అహంకారము, మొండితనము వలన వినాశన గుండము వైపు దూసుకెళ్తుంది. తమ దేవుణ్ణి మరచిపోయినది. ఫలితముగా అల్లాహ్ తఆలా ఆగ్రహమును ఆహ్వానిస్తుంది. దౌర్జన్యము ఎంత పెరిగినదనగా దానినే న్యాయముగా నామకరణం చేశారు, అల్లాహ్‌యే వీరిని కరుణించుగాక!

ఇంతకు ముందే నేను చెప్పాను. తమ కొరకు, జమాఅత్ కొరకు కూడ చాలా దుఆలు చేయండి. అహ్మదియ్యా వ్యతిరేకులను, శత్రువులను అల్లాహ్ తఆలా అసఫలము, విఫలము చేయుగాక! ఆది నుండి దైవ సంస్థలతో ఇలాగే జరుగుతూ వచ్చినది. వ్యతిరేకతలను ఎదుర్కోవలసి వస్తుంది, ఇది కొనసాగుతూనే పోవును, ఇది జరుగుతూ వుంటుంది. అప్పుడే ప్రగతి జరుగును. నిదర్శనములు లేనందున హింసకు దిగుతారు. ఈ వ్యతిరేకతలతో అహ్మదీయులు భయపడరు, భయపడరు కూడ. ఇన్‌షాఅల్లాహ్. ఇదే విషయము విశ్వాస ప్రగతి, జమాఅత్ అభివృద్ధికి కారణమవుతుంది. ఈ విరోధము ఎల్లప్పుడు ఎరువు వలె పని చేస్తుంది. కాని ఈ వ్యతిరేకత వలన విరోధులు దుష్ఫలితమును ఎదుర్కొందురు. మానవ సహకార పేరున మనము ఇటువంటి వ్యక్తుల కొరకు కూడ దుఆ చేస్తాము. అల్లాహ్ తఆలా వారికి తెలివి తేటలు ప్రసాదించుగాక! వీరు తమ దుష్టాంతము కంటే ముందే అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించి దుష్టాంతము నుండి తప్పించుకొందురు గాక! మన తప్పులు, పొరపాట్ల వలన అల్లాహ్ తఆలా మనందరి కొరకు నిర్ణయించిన ఆ బహుమానముల నుండి దూరముంచకూడదని కూడ తమ కొరకు దుఆ చేయవలెను. శత్రువుని ప్రతి నష్టము, ప్రయత్నము మన విశ్వాస ప్రగతి, మేలుకు కారణమగు గాక! మనలోని ప్రతి ఒక్కరు స్థిరత్వమును ప్రదర్శించువారగుదురు గాక! మన మంచి కోరికలు అల్లాహ్ తఆలా ఆస్థానములో ఆమోదస్థాయి పొందుగాక! తద్వారా మనము అల్లాహ్ తఆలా ప్రేమను పొందువారమగుదుము గాక! అల్లాహ్ తఆలా తమ సత్య లక్షణముల శరణములో ఆశ్రమందించుగాక! మనకు తెలిసినను తెలియకపోయినను అల్లాహ్ తఆలా తన సృష్టి యొక్క ప్రతి దుష్టత్వము నుండి మనందరిని రక్షించుగాక! ఆమీన్.”

(ఖుత్బా జుమా: 11 ఆగస్టు 2006)

వ ఆఖిరు దావానా అనిల్ హందులిల్లాహి రబ్బిల్ ఆలమీన్

---

మన జీవిత ఉద్దేశము “మేము విన్నాము, మేము విధేయత వహించినాము”, వినుము, విధేయత వహించుము అని మనము పదే పదే వినియున్నాము.

పవిత్ర ఖలీఫాల ఉపదేశము, సున్నత్ (పద్ధతి) ని అనుసరించమని ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మనకు ఉపదేశమిచ్చిరి. హదీసులో ఇట్లు గలదు.

వారు సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. నా ఆదేశమిట్లు గలదు. అల్లాహ్ భీతిని అవలంభించుము. మీ అధ్యక్షుడు హబషి బానిస అయినను అతని మాటను వినుము, విధేయత వహించుము. ఎందుకనగా నా తరువాత మీలో ఎవరైనా బ్రతికియున్నచో చాలా పెద్ద విభేదమును చూచు కాలము వచ్చును. కనుక మీరు ఆ సున్నితాల్లిలిలలి పరిస్థితులలో నా, నాచే చే మార్గదర్శనము పొందిన పవిత్ర ఖలీఫాల పద్ధతిని అనుసరించుము. దానిని పట్టుకొనుము. దంతములతో గట్టిగా పట్టెకోవలెను. (ముస్నద్ అహ్మద్ సంపుటి 4 పుట 126, అబూదావూద్ కితాబుస్సున్నహ్)

దీని గురించి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

“అల్లాహ్ అతని ప్రవక్త, నాయకుల విధేయత వహించుము. విధేయత ఎటువంటి విషయమనగా నిజమైన హృదయముతో వహించినచో హృదయములో ఒక కాంతి, ఆత్మలో ఒక అభిరుచి, కాంతి ఏర్పడును. విధేయత అవసరమున్నంత ఆసనాల అవసరం లేదు. కాని నిజమైన విధేయత తప్పనిసరి. ఇదే ఒక కష్టమైన విషయము. విధేయతలో తమ మనసు కోరికను బలిదానమివ్వవలెను. ఇది లేనిదే విధేయత వహించరాదు. మనసు కోరికే పెద్ద పెద్ద ఏకారాధకుల హృదయములో విగ్రహము కావచ్చును. అనుచరులు రిజ్వానుల్లాహ్ అలైహిమ్ మీద ఎంతటి శుభము యుండెను. వారెంతగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విధేయతలో లీనమైన జాతిగా యుండిరి. విధేయత సూత్రములను పాటించనిదే ఏ జాతి, జాతిగా అనిపించదు, ఏ సమాజముతో ఐక్యత స్ఫూర్తి ఏర్పడదు”.

(తఫ్సీర్ హజ్రత్ మసీహ్ మవౌద్ (అ). అన్నిసా అధ్యాయము సూక్తి 60 సంపుటి 2 పుట 246)

# పిల్లల శిక్షణ, తల్లుల బాధ్యతలు, దైవ ప్రేమ, నమాజ్, తిలావత్, ఖిలాఫత్ అభిమానము, ఉన్నత సద్గుణములు

ఉపన్యాసం : డాక్టర్ మన్సూరా అలాద్దీన్ సాహెబా, సదర్ లజ్నా ఖాదియాన్.

رَبَّنَا هَبْ لَنَا مِنْ اَزْوَاجِنَا وَذُرِّيّٰتِنَا قُرَّةَ اَعْيُنٍ وَّاجْعَلْنَا لِلْمُتَّقِيْنَ اِمَامًا
(అల్ ఫుర్ఖాన్:75)

మీ ఒడిలో పెరిగి పెద్దగైన వారు సత్యమూర్తులగుదరు గాక!
వారి చేతుల ద్వారా ధర్మమునకు సహాయ సహాకారము లభించుగాక!
ఈ విధంగా మీ గృహములకు దీపముల జ్యోతి వుండును గాక!
వారి ద్వారా ప్రపంచానికే మార్గదర్శనము లభించుగాక!

గౌ॥ సభాధ్యక్షురాలు, ప్రియమైన సోదరీమణులారా!

నా ఉపన్యాస శీర్షిక "పిల్లల శిక్షణ, తల్లుల బాధ్యతలు, దైవ ప్రేమ, నమాజ్, తిలావత్, ఖిలాఫత్ అభిమానము, ఉన్నత సద్గుణములు" అని మీరిప్పుడే విన్నారు.

ఇంతకు ముందు మీరు విన్న పవిత్ర సూక్తి అనువాదమిట్లు గలదు. ఓ మా ప్రభువు! మా భార్యల నుండి, సంతానము నుండి మా కళ్ళకు ఆనందము ప్రసాదించుము. మమ్ము నిష్ఠాపరులకు మార్గదర్శకులుగా చేయుము.

ప్రియమైన సోదరీమణులారా! ఈ కాలపు ఇమామ్‌ను గుర్తించి, అతనిని విశ్వసించు భాగ్యము అల్లాహ్ తఆలా మనందరికి అనుగ్రహించినందుకు మనమెన్ని కృతజ్ఞతలు తెలిపినా తక్కువే. నేటికి ఒక శతాబ్దము క్రితం నలు వైపుల అంధకారమే అలముకొనెను. ఇస్లాం నావ సుడిగుండములో చిక్కు కొని కుదుపులకు గురవుతుండెను. అప్పుడు అల్లాహ్ తఆలా హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాంను ప్రపంచమునకు పంపించెను. వారు అల్లాహ్ తఆలా సహాయముతో వ్యతిరేక రుతుపవనాలను ఎదురిస్తు ఇస్లాం నావను మునిగి పోకుండా రక్షించిరి. దైవ ధర్మము కొరకు తమ ధనము, గౌరవము, సంతానమును త్యాగము చేయునట్టి ఒక జమాఅత్ (సంఘము)ను స్థాపించిరి. నేడు కూడ ఇస్లాం సేవ చేస్తున్న సంఘము ఏదైనా వున్నచో అది అహ్మదియ్య సంఘమని శత్రువు అంగీకరిస్తున్నాడు.

ప్రియమైన సోదరీమణులారా! ఈ సంఘ సభ్యురాళ్లమైన సత్కారము వలన మనపై కొన్ని బాధ్యతలు కూడ పడును. వాటి వైపు దృష్టిసారించాలని నేను నా అక్కాచెల్లెలకు చెప్పదలచితిని.

ఏదేని జాతి అత్యున్నత ప్రగతికి చేరుటలో స్త్రీ తెలివి తేటలు, ధైర్యము, గొప్ప ఆచరణలే కారణమనుట వాస్తవమే, ప్రపంచ చరిత్ర ఇందుకు సాక్ష్యముగా నున్నది. ఇలాగే ఏదేని జాతి క్షీణతకు కారణాలను అన్వేషించినచో వాటిలో సైతం మనకు మహిళ హస్తము కనిపించును. సయ్యిద్నా హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఅలా అన్హు ఇదే యదార్థమును దృష్టియందుంచుకొని మహిళల ధార్మిక, విద్యా ప్రగతి కొరకు లజ్న ఇమాఇల్లాహ్‌ను స్థాపించిరి. వారు రజియల్లాహు తఅలా అన్హు మనసులో స్త్రీల శిక్షణ కొరకు అంతులేని ఆందోళన వుండెను. జమాఅత్ స్త్రీల శిక్షణ కానిదే జమాఅత్ అభివృద్ధి చెందదని వారు దూరదృష్టితో గమనించిరి. వారు (రజి) ఇట్లనిరి.

"పిల్లల శిక్షణ, సంస్కరణయే స్త్రీల నిజమైన బాధ్యత. ఈ బాధ్యత జిహాద్ బాధ్యత కంటే తక్కువే మి కాదు. పిల్లల శిక్షణ మంచిగైనచో జాతి పునాది గట్టిపడును, జాతి అభివృద్ధి చెందును. వారి శిక్షణ మంచిగా జరగనిచో ఏదో ఒక రోజు జాతి నాశనమైపోవును. కావున ఏదేని జాతి అభివృద్ధి, వినాశనము ఆ జాతి స్త్రీలతో ముడిపడి వున్నది. నేటి తల్లులు కూడ తమ పిల్లలను అనుచరురాళ్లు తీర్చిదిద్దినట్లే తీర్చిదిద్దినచో నేడు వారి పిల్లలు కూడ అనుచరురాళ్ల పిల్లల వలె జాతికి త్యాగమూర్తులైన సైనికుల వలె సిద్ధమగుట సాధ్యము కాదా! నేడు కూడ అహ్మదియ్య జమాఅత్‌లో ఏదేని కీడు శంకించినచో దానికి బాధ్యులు కూడ స్త్రీలే అగుదురు."
(అల్‌ఇజ్‌హారు పుట 327)

పిల్లల సంస్కరణ, శిక్షణలో అత్యంత ముఖ్యమైన విషయము తల్లిదండ్రుల దుఆలే. అల్లాహ్ తఆలా జన్మించక ముందే నుండి తుది శ్వాస వరకు సంతానము కొరకు దుఆలు చేయవలెనని ఆదేశించెను. పుట్టక ముందు నుండొ సత్య, పుణ్య సంతానము కలుగుటకు అలావ్హా తఆలా ఇట్లు దుఆ బోధించెను. رَبِّ هَبْ لِيْ مِنْ لَّدُنْكَ ذُرِّيَّةً طَيِّبَةً اِنَّكَ سَمِيْعُ الدُّعَآءِ (ఆలె ఇమ్రాన్:39) అనగా "ఓ నా ప్రభువు! నీవు నాకు కూడ పవిత్రమైన సంతానమును ప్రసాదింపుము. నిశ్చయముగా నీవు ప్రార్థనలను అంగీకరించు వాడవు". అనంతరం సంతానమును పుణ్యవంతులు, కళ్ళకు ఆనందముగా మార్చుటకు కూడ దుఆ బోధించెను. رَبَّنَا هَبْ لَنَا مِنْ اَزْوَاجِنَا وَذُرِّيّٰتِنَا قُرَّةَ اَعْيُنٍ وَّاجْعَلْنَا لِلْمُتَّقِيْنَ اِمَامًا (అల్ ఫుర్ఖాన్:75) అనగా ఓ మా ప్రభువు! మా భార్యల నుండి, సంతానము నుండి మా కళ్ళకు ఆనందము ప్రసాదించుము. మమ్ము నిష్ఠాపరులకు మార్గదర్శకులుగా చేయుము.

కావున దుఆలపై పూర్తి ధ్యానము కేంద్రీకరించుట తల్లుల ప్రథమ బాధ్యత. జన్మించక ముందే అనుక్షణం దుఆల వైపు దృష్టి సారించండి. ఓ అల్లాహ్! నువ్వు ప్రసాదించిన ఈ సంతానమును సరియైన రీతిలో పెంచి పోషించుట, వారికి మంచి శిక్షణ అందించుట మా వల్ల కాని పని. వీరిని సరిగ్గా సంస్కరించుటకు, వారిని నీ ధర్మము కొరకు త్యాగమూర్తులుగా తీర్చిదిద్దుటకు నువ్వే మమ్ములను అనుగ్రహించుము. తద్వారా వీరు మా కళ్లకు ఆనందము కలిగించడంతో పాటు నీ ప్రీతిని కూడ పొందువారగుదురు. పిల్లల శిక్షణ కొరకు దుఆలు చేయవలెనని సయ్యిద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ చాలా గట్టిగా నొక్కి చెప్పిరి. పిల్లలను శారీరకంగా దండించడం, ఎక్కువగా కోపగించుకోవడంను వారు అలైహిస్సలాం ఇష్టపడే వారు కాదు. పిల్లల కొరకు క్రమం తప్పకుండా దుఆలు చేయవలెనని వారు తరచుగా హితబోధ చేసేవారు. వారి ఆచరణాత్మక ఆదర్శం మన ముందున్నది. వారు తమ సంతానము కొరకు దుఆ చేస్తూ తమ పద్య భాగములో వేడుకొనిరి.

వారికి మంచి అదృష్టము ప్రసాదించుము. వారికి ధర్మము, ధనము ప్రసాదించుము.

వారిని స్వయంగా నీవే రక్షించుము, వారిని కరుణించుము.

వారికి సన్మార్గము, మార్గదర్శనము, ఆయువు, గౌరవము ప్రసాదించుము.

ఈ శుభమును ప్రతి రోజు కొనసాగించుము. నన్ను చూస్తున్న దేవుడు పవిత్రుడు.

షైతాన్ నుండి దూరముంచుతు, తమ సమీపములో వారిని చేర్చుకొనుము.

వారి ప్రాణానికి జ్యోతి అందించుము, హృదయములకు ఆనందము కలిగించుము.

నేను నీకు అంకితమైపోవుదును, వీరిని నువ్వు తప్పక కరుణించుము

ఈ శుభమును ప్రతి రోజు కొనసాగించుము. నన్ను చూస్తున్న దేవుడు పవిత్రుడు.

దుఆలతో పాటు పిల్లలకు మంచి విషయములను బోధించుట, ఉపదేశించడమే కాక తమ ఆచరణీయ ఆదర్శము చూపుట కూడ అత్యంత ఆవశ్యకమైనది. హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు హితబోధ చేసిరి.

اَكْرِمُوْا اَوْلَادَكُمْ

అనగా తమ పిల్లలను గౌరవించండి. పిల్లల్లో స్వాభిమానము ఏర్పడుటకు మీరు తమ సంతానమును గౌరవించండని తెలిపి ఇందులో కూడ అదే తత్వము తెలుపబడెను. మనము మన పిల్లలను గౌరవిస్తు ప్రేమానురాగాలతో వారికి పుణ్య విషయముల వైపు ఆసక్తి కలిగించినచో వారు కూడ మనలను తమ శ్రేయోభిలాషులుగా భావింతురు, తల్లిదండ్రులకు విధేయులుగా మారుదురు.

విశ్వాసుల తల్లి హజ్రత్ నుస్రత్ జహాఁ బేగం రజియల్లాహు తఆలా అన్హా ఎంత గొప్ప రీతిలో తమ పిల్లలను సంస్కరించుకొనిరో తెలుపుతు హజ్రత్ నవాబ్ ముబారక బేగం రజియల్లాహు తఆలా అనహా ఇట్లనిరి.

"పిల్లలపై ఎల్లప్పుడు నమ్మకమే కాక సంపూర్ణ విశ్వాసం వ్యక్తపరచి, వారి తల్లిదండ్రుల నమ్మకము, లజ్జత, మర్యాదను జోడించుట వారి అతి పెద్ద సూత్రము. కనుక పిల్లలను నమ్మండి, వారిపై సందేహించకండి. అబద్ధముతో ద్వేషము, స్వాభిమానము, పౌరుషం వారి ప్రాథమిక పాఠాలు వుండేవి. చెప్పిన మాటను వినేటట్లు పిల్లలకు అలవాటు చేయండని వారు మాకు ఎల్లప్పుడు చెప్పే వారు. అనంతరం బాల్య చిలిపితనం వచ్చినను ఎలాంటి భయము లేదు. ఎప్పుడు ఆపినా ఆగిపోవును, సంస్కరణ అగును. చెప్పిన మాటను వినే అలవాటు ఒక్కసారి పడినచో సంస్కరణకు సదా అవకాశ ముండునని చెప్పేవారు. ఇదే వారు మాకు నేర్పించి వుండిరి. తల్లిదండ్రులు లేకున్నను మేము వారి అభీష్టమునకు విరుద్ధంగా ఏదేని పని చేసే ఆలోచన, ఊహ కూడ మాకు వచ్చేది కాదు."

నా పిల్లలు ఎన్నడు అబద్ధము చెప్పరని విశ్వాసుల తల్లి రజియల్లాహు తఆలా అన్హా చెప్పేవారు. ఇదే విషయము మమ్ములను అసత్యము నుండి రక్షించడమే కాక ద్వేషము కలిగేది.

జమాఅత్ మహిళలు, అమ్మాయిల శిక్షణ పట్ల హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్హుకు ఎంత వ్యాకులత వుండేదనగా ఈ అంశమును వివరిస్తు స్త్రీలనుద్దేశించి వారు అనేక ఉప న్యాసములు ప్రసంగించిరి. అవి మనకు దిక్సూచిగా వున్నాయి. వాటిని పదే పదే చదవడం, వాటిని ఆచరించడం మన కర్తవ్యము. వారిట్లు తెలిపిరి.

"తల్లుల వల్లనే జాతికి స్వర్గము లభిస్తుంది. తల్లుల పాదాల క్రింద స్వర్గము గలదని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం బోధించిరి. ఇదెంతటి చక్కటి వాక్యము. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తల్లులకు ఎంతటి ప్రాముఖ్యతనిచ్చారు. తల్లి విధేయత, వినయములో స్వర్గము గలదని సాధారణంగా

ప్రజలు దీని భావము చెప్తుంటారు. ఇది కూడ నిజమే. కాని దీని అసలు భావమేమనగా మంచి తల్లులు వున్నప్పుడే, వారు పిల్లలకు చక్కటి శిక్షణ ఇచ్చినప్పుడే జాతికి స్వర్గము లభిస్తుంది. మంచి తల్లులు లేనప్పుడు సంతానము ఎప్పటికైనను మంచిగా వుండదు. ఏ జాతి సంతానము మంచిగ వుండదో ఆ జాతికి స్వర్గము ఎన్నటికి లభించదు."

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"కావున ఒక చింతనతో సదా సంతానమును సంస్కరించవలెను. అనివార్య పరిస్థితులు తప్ప స్త్రీలు తమ గృహములలోనే సమయము గడపవలెను. పిల్లల శిక్షణ వయసు మించనంత వరకు ఉద్యోగములు చేయవలసిన అవసరం లేదు. చేయదలచినచో తర్వాత చేయండి. కొందరు తల్లులు పిల్లల కొరకు త్యాగాలు చేస్తారు. వాస్తవానికి వారు వృత్తి కలగివుంటారు, వైద్యులు, ఉన్నత చదువులు చదివిన వారు సైతం పిల్లల కొరకు గృహములలోనే వుంటారు. తల్లుల తక్షణ అవసరము లేనప్పుడు పిల్లల శిక్షణ పూర్తి అయినప్పుడు వారు ఉద్యోగములు కూడ చేస్తారు." (స్త్రీల జల్సా సాలానా స్వీడన్ దివి:17 సెప్టెంబర్ 2005, అల్‌ఫజ్ల్ ఇంటర్నేషనల్ 15.5.2015 పుట 16)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 2004వ సం॥లో నైజేరియాలో నిర్వహించిన జల్సా సాలానా సందర్భమున తమ ప్రసంగములో అహ్మదీ మహిళలను ద్దేశించి ఇట్లు ఉపదేశించిరి.

"ఇస్లామీయ సమాజములో స్త్రీలకు ఒక గొప్ప స్థాయి గలదని మహిళలు గుర్తుంచుకోండి. వారు తమ ఈ ఉన్నత స్థాయిని గుర్తించకపోయినచో వారి భావి తరాలు విశ్వాసముపై స్థిరంగా వుంటారనుటకు ఎలాంటి నమ్మకము లేదు. మహిళలు తమకు సమాజములో గల తమ స్థాయిని గుర్తించవలెను. లేనిచో వారు తమ భర్తల, భావి తరాల అవిధేయులుగా, తమ హక్కును చెల్లించని వారిగా భావించబడుదురు. అన్నిటిని మించి వారు సృష్టికర్తతో విశ్వాస ఘాతుకానికి పాల్పడినట్లు అగును. కావున ఇదెంతో ముఖ్యమైన విషయము. ప్రతి అహ్మదీ స్త్రీ తమ సంస్కరణ వైపు శ్రద్ధ వహిస్తుండవలెను. అల్లాహ్ తఆలా తనకు మార్గదర్శనం చేయాలని, తమ భావి తరాలను ఇస్లామీయ బోధనల ప్రకారము పెంచి పోషించుటకు అర్హురాలిగా చేయవలెనని ఎల్లప్పుడు దుఆ చేస్తుండవలెను."

నా ఉపన్యాసములో ఒక భాగమైన పిల్లల శిక్షణ గురించి ఒక తల్లి బాధ్యతల వివిధ కోణములను ఇప్పుడు ప్రవేశపెట్టెదను.

**అల్లాహ్ తఆలా పట్ల ప్రేమ:**

పిల్లల శిక్షణకు అన్నిటికంటే ప్రాథమిక విషయము అల్లాహ్ తఆలాతో ప్రేమ, అతనితో సంపూర్ణ సంబంధము కలిగించుటయే. తన జన్మోద్దేశమును గ్రహిస్తు అల్లాహ్ తఆలా ఆస్థానములో మోకరిల్లుతు తన సంతానమును ఇందుకు అనుగుణంగా తీర్చిదిద్దుట ఒక తల్లి ప్రథమ కర్తవ్యం. పిల్లల మనసులో మొదటి నుండే దైవ ప్రేమ, భక్తి కలిగించవలెను.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. పిల్లలకు నేర్పించవలసిన మొదటి విషయము **లాఇలాహ ఇల్లల్లాహ్**. పిల్లల చెవులలో వినిపించవలసిన మొట్ట మొదటి విషయము దేవుని వైభవము, గొప్పతనము. పిల్లల శిక్షణ ఎంత ముఖ్యము, ప్రధానమైనదనగా అన్నిటికంటే మొదలు శిశువు చెవిలో అజాన్ ఇవ్వవలెనని హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరి.

పిల్లలు పెరుగుతున్న కొద్ది సమయము, సందర్భమును బట్టి పిల్లలకు దైవానుగ్రహములు, ఉప కారముల గురించి చెప్పి అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలిపేవారిగా మార్చుట తల్లుల బాధ్యత. ఈ కోణములో అల్లాహ్ తఆలా ప్రేమను పిల్లల హృదయములలో పుట్టించవలెను. ఉదా॥ భోజనము చేసిన తర్వాత ఈ ఆహారము అల్లాహ్ తఆలా మనకు అందించెనని నచ్చ చెప్పండి. ఇదెంతో కష్టపడిన తర్వాత మన వరకు చేరినందున మనము అల్లాహ్ తఆలాకు కృతజ్ఞతలు తెలుపవలెనని సూచించండి. ఇలాగే నిద్రకు ఉపక్రమించినప్పుడు నక్షత్రములు, చంద్రుడు, ఆకాశము, పగలు దృశ్యములను చూపిస్తు దేవుని ఉనికి వైపు దృష్టి మరల్చుటకు ప్రయత్నించవలెను. మన ప్రియమైన ఇమామ్ హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లనిరి.

"చిన్నప్పటి నుండి అల్లాహ్ తఆలా ప్రేమను మనసులలో పుట్టించండి. దయామయుని దాసులుగా వారిని తీర్చిదిద్దవలెనని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఉపదేశించిరి. చిన్నప్పటి నుండి అల్లాహ్ తఆలా ప్రేమను మనసులలో పుట్టించండి. మాటలు అర్థము చేసుకునే వయసుకు చేరుకోగానే వారికి ఏదేని వస్తువు ఇచ్చినప్పుడు దీనిని అల్లాహ్ తఆలా నీకు అందించెనని చెప్పి ఇవ్వండి. కృతజ్ఞతను అలవాటు చేయండి. అనంతరం అవసరమున్న ప్రతి వస్తువును అల్లాహ్ తఆలాతో అడగవలెనని క్రమ క్రమంగా నచ్చచెప్పండి." (ఉపన్యాసము జల్సా సాలానా ఇంగ్లాండ్ 2003)

ఒక తల్లి బాధ్యతలలో రెండవ ముఖ్యమైన బాధ్యత నమాజ్ సలుపు ప్రేమను హృదయములలో పుట్టించుట. ఓ నా ప్రియమైన అక్కా చెల్లెల్లారా! శిక్షణ ఆచరణతో మొదలవుతుందనే విషయము వాస్తవము. ఉదా॥ మనము విధిగావించిన విషములను పాటిస్తు, నిషేధ విషయముల నుండి దూరము న్నప్పుడు నిశ్చయముగా మన సంతానము కూడ అలాగే చేయును. మనము నమాజ్ సలుపుటకు మస్జిద్‌కు వెళ్లినప్పుడు మన పిల్లలు పరుగెత్తుకుంటూ వెంట వత్తురు. తల్లి ఇంట్లో నమాజ్ చేసినప్పుడు పిల్లలు కూడ ఆమెను అనుకరిస్తు సాష్టాంగములు చేయుదురు. కాని మనమే నమాజ్‌ను పాటించకుండా పిల్లలను నమాజ్ చేయవలెనని చెప్పినచో వారు నమాజ్ సలుపుతారని ఆశించినచో ఇది అపోహ మాత్రమే అగును.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహు తఆలా ఇట్లనిరి.

"నమాజ్ మానవుని జీవితానికి ప్రాణము. నమాజ్ లేనిచో దేవునితో ఎలాంటి బంధముండదు. కావున దీనిని అలవాటు చేయుటకు బాల్యము నుండే శిక్షణ అందించవలసి వుంటుంది. ఈ అలవాటు అకస్మాత్తుగా పడదు. దీనికి పద్ధతిని నేర్పుతు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లు సూచించిరి. ఏడు సంవత్సరముల వయసు నుండే వారిని తమ వెంట నమాజ్‌కు తీసుకెళ్లి చదివించడం మొదలు పెట్టండి. ఆప్యాయతతో ఇలా చేయండి. ఎలాంటి కఠినత్వము అవసరము లేదు. దండించ వలసిన అవసరం లేదు. అనంతరం ఆ బాలుడు 10 సంవత్సరముల వయసు వరకు ప్రేమానురాగ ముతో నేర్చు కోవలెను. 10 నుండి 12 సంవత్సరముల మధ్యలో కొంత కఠినత్వము చూపండి. ఎందుకనగా ఆటల పాటల ఆ యుక్త వయసులో కొంత మేరకు గట్టిగా చెప్పుట పిల్లల శిక్షణకు చాలా అనివార్యమగును."

(ఖుత్బా జుమా 11 ఫిబ్రవరి 2000)

విశ్వాసుల తల్లి హజ్రత్ నుస్రత్ జహాఁ బేగం (రజి) నమాజుల పట్ల చాలా శ్రద్ధ వహించేవారు. ప్రతి రోజు నమాజులను చదివించడమే కాక నిర్ణీత సమయములలో నమాజులను చదివేవారు. ఇతరులకు కూడ ఇదే విషయము చెప్పేవారు. ఈ విషయమును వారెంతగా పాటించేవారనగా నమాజ్ సమయము అవుతున్నచో వుజూ చేసుకొని అజాన్ కొరకు నిరీక్షించేవారు. అజాన్ తర్వాత నేను నమాజ్ చేసుకుంటు న్నాను అమ్మాయిలారా! మీరు కూడ నమాజ్ చదవండని తమ చుట్టు వున్న బాలికలకు చెప్పేవారు.

ఈ విధంగా ఆచరణాత్మకముగా హితబోధ చేసేవారు. చూడండి! ఇదే ఉపదేశమునకు ఉత్తమ మార్గము. బాల్యములోనే తమ పిల్లలకు నమాజ్ అనువాదము కూడ నేర్పించుట తల్లిదండ్రుల కర్తవ్యము. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహు తఆలా ఇట్లనిరి.

"ప్రార్థన అభిమానముతో ముడిపడి వున్నది. ఆచారము కొరకు అనువాదము నేర్పించినచో ప్రార్థన మనసులో చోటు కల్పించుకోలేదు. ప్రార్థనలో హృదయపూర్వకంగా లీనమైన, నమాజ్‌తో అభిమానమున్న తల్లిదండ్రులు పిల్లలతో స్వంత అనుబంధము కలిగివుంటూ అనువాదము నేర్పించి నప్పుడు పిల్లలు తమ తల్లిదండ్రుల కళ్లలో కళ్లు పెట్టి చూస్తారు, వారి హృదయములో వున్నటువంటి అవగాహనను గమనిస్తారు. వారి మనోభావాల వలన పిల్లల్లో సైతం ఒక ఉత్సాహము ఏర్పడుతుంది. వారు అనువాదము నేర్పించినచో నేర్పించే విధానము భిన్నంగా వుండును. నమాజ్ కొరకు ప్రతి అహ్మదీ పని చేయవలెను, శ్రమించవలెను. తమ మనసును చేర్చవలెను. తమ ఉనికిని మొత్తం ఇందులో లీనము చేయవలెను. అప్పుడు దేవుని దృష్టిలో నమాజ్ చదివే తరాలు పుట్టును."

(ఖుత్బా జుమా 8 నవంబర్ 1985)

**పవిత్ర ఖుర్ఆన్ పారాయణం:**

ఇదే విధంగా శిక్షణలో పవిత్ర ఖుర్ఆన్ తిలావత్ (పారాయణం) కూడ ఒక ముఖ్యమైన అంశమే. దీనిని కూడ క్రమం తప్పకుండా పాటించవలెను. ప్రతి రోజు ఉదయం పూట ప్రతి అహ్మదీయుని ఇంటి నుండి పవిత్ర ఖుర్ఆన్ పరాయణ ధ్వని రావలెను, వినిపించవలెను. పవిత్ర ఖుర్ఆన్ చదవడమే కాక పవిత్ర ఖుర్ఆన్ పారాయణం కొరకు ఉత్తమమైన ఘడియను అల్లాహ్ తఆలా కూడ పవిత్ర ఖుర్ఆన్‌లో సూచించెను. అల్లాహ్ తఆలా ఇట్లు నుడివెను. اِنَّ قُرْاٰنَ الْفَجْرِ كَانَ مَشْهُوْدًا (బనీ ఇస్రాయీల్: 79) అనగా ఉదయము ఖుర్ఆన్ చదువుట నిశ్చయముగా అల్లాహ్ సన్నిధి లో స్వీకరించబడు కార్యము.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిహుల్లాహు తఆలా ఇట్లనిరి.

"మన భావి తరాలను అదుపు చేయగలిగినచో పవిత్ర ఖుర్ఆన్ మాత్రమే అదుపు చేయగలదు. పవిత్ర ఖుర్ఆన్ పారాయణం అలవాటు చేయించుట, దాని భావమును గ్రహించుట మన శిక్షణలో ప్రాథమిక అవసరము, శిక్షణకు మూలము. తిలావత్ అలవాటు లేని ఒక్క బాల బాలిక వుండకూడదు. నువ్వు ఉదయం అల్పాహారం తీసుకోకున్నా పరవాలేదు. కాని తిలావత్‌ను మాత్రం విడిచి పెట్టకూడదు. కేవలం తిలావత్ చేయకుండా తిలావత్ చేస్తున్నప్పుడు కొంచెం అనువాదము కూడ చదవండి."

(ఖుత్బా జుమా 7 జూలై 1997)

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"ఇదే విధంగా అహ్మదీ తల్లులు, పిల్లలకు నేను చెప్పదలచినదేమనగా మీరు నమాజుల వైపు శ్రద్ధ వహిస్తున్నప్పుడు పవిత్ర ఖుర్ఆన్ పఠించుటకు.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 18- 25 MAY 2023 Issue No. 20 - 21.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

దానిని అర్థము చేసుకొనుటకు కూడ శ్రద్ధ చూపండి. దీని ద్వారా మీకు అల్లాహ్ తఆలా ఆదేశముల పట్ల అవగాహన కలుగును. తద్వారా మీకు మీ సంతానమును సరియైన రీతిలో చక్కదిద్దుటకు మార్గములు లభించును. కావున అల్లాహ్ తఆలా ఆదేశములను అర్థము చేసుకొనుటకు పవిత్ర ఖుర్‌ఆన్‌ను పఠించుట, దాని అనువాదమును చదువుట చాలా ముఖ్యము."(జల్సా సాలానా మారీషస్ 2005, అల్‌ఇజ్‌హారు భాగము 1 సంపుటి 3 పుటలు 354-355)

కనుక తల్లులమైన మన ముఖ్యమైన బాధ్యత ఏమనగా క్రమం తప్పకుండా మనము పవిత్ర ఖుర్‌ఆన్ పఠించవలెను. దాని అనువాదము, భావమును నేర్చుకొని, అర్థము చేసుకొని, దానిని పాటించ వలెను. తద్వారా తమ పిల్లలకు ఈ అలవాటు చేయించండి. అల్లాహ్ అనుగ్రహించుగాక!

**ఖిలాఫత్ పట్ల అభిమానము:**

ఇదే విధంగా పిల్లల శిక్షణ కొరకు మరొక ముఖ్యమైన కోణము తమలో, తమ పిల్లల్లో ఖిలాఫత్ పట్ల అభిమానము, స్ఫూర్తి కలిగించవలెను. నేడు ప్రపంచవ్యాప్తంగా నివసిస్తున్న ప్రజలలో అహ్మదియ్య జమాఅత్ మాత్రమే ఖిలాఫత్ వ్యవస్థతో అనుసంధానమై రక్షణ కవచంలో ఉన్నది. తద్వారా దాని అనుగ్రహములు, శుభములతో ప్రయోజనము పొందుతుంది. ఈ అనుగ్రహములు, శుభములు తర తరాలుగా కొనసాగాలని మనము ఆశించినచో సంపూర్ణ వినయము, విశ్వాసముతో వర్తమాన ఖలీఫా విధేయత వహించుట మనందరి గొప్ప బాధ్యత. మన నిలబడుట, కూర్చొనుట సర్వము వర్తమాన ఇమామ్ సంజ్ఞలతో జరగవలెను. ఖిలాఫత్ సామీప్యము, దాని శుభములను పొందుటకు ఇదే సరియైన మార్గము. ఇందుకు మనము క్రమం తప్పకుండా హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ మొత్తం ఖుత్బాలు, కార్యక్రమాలను వినవలెను. నిలకడగా హుజూరె అన్వర్‌కు దుఆల కొరకు లేఖలు వ్రాయవలెను. తమ పిల్లల్లో కూడ ఈ అలవాటు వేయవలెను. ఏదేని ముఖ్యమైన నిర్ణయం తీసుకునే ముందు మనము మన ప్రియమైన ఇమామ్‌తో మార్గదర్శనము పొందవలెను. వర్తమాన ఖలీఫాతో భేటి అగుటను కోరవలెను. భేటి అయ్యే అవకాశము లభించినచో దానికి తప్పక ప్రాధాన్యత నివ్వవలెను. ఎమ్.టి.ఏ.తో తమ పిల్లలను జోడించండి. వారితో కలిసి ఆయా ప్రసారాలను దర్శించండి. హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ కొరకు ప్రత్యేకంగా తాము అల్లాహ్ తఆలాతో దుఆ చేస్తూ పిల్లలకు కూడ ఈ అలవాటు చేయించవలెను. తద్వారా హుజూరె అన్వర్‌తో విశ్వసనీయత, అభిమానబంధము దృఢమగుతు పోవును. ఇన్ షాఅల్లాహ్.

ఖిలాఫత్ పట్ల అభిమానము గురించి జల్సా సాలానా తన్జానియా 2005 సందర్భమున ఒక ప్రసంగములో హుజూరె అన్వర్ ఇట్లు తెలిపిరి.

"యుగాండాకు మేము వెళ్లినప్పుడు వాహనము నుండి బయటికి రాగా ఒక మహిళ రెండు రెండున్నర సంవత్సరములున్న తన కుమారుణ్ణి ఎత్తుకొని పరుగెత్తుతుండెను. ఆమె స్వంత చూపులో కూడ గుర్తింపు వుండెను. జమాఅత్‌తో ఒక అనుబంధము కనిపిస్తుండును. విశ్వసనీయ అనుబంధము తొణికసలాడుతుండెను. బాలుని చూపు నా వైపు లేకుండెను. కొద్ది కొద్ది సమయము తర్వాత బాలుని ముఖమును నా వైపు త్రిప్పి చూడమని అంటుండెను. చాలా దూరము వరకు పరుగెత్తుకుంటు వచ్చెను. గుంపు ఎక్కువ వున్నందున ఆమె తోపులాటకు గురగుతుండెను. కాని ఆమె పట్టించుకోలేదు. తుదకు బాలుని చూపు నా మీద పడగా బాలుడు చూసి నవ్వెను, చెయ్యి ఊపెను. అప్పుడు తల్లికి మనశ్శాంతి కలిగెను. బాలుని ముఖపు కాంతి, చిరునవ్వు సంవత్సరముల కొద్ది నన్ను గుర్తించేటట్లు వుండెను. కనుక ఇటువంటి తల్లులు పుట్టుతున్నంత వరకు, వీరి కొంగులో ఖిలాఫత్‌ను ప్రేమించే పిల్లలు పెరుగుతున్నంత వరకు అహ్మదియ్య ఖిలాఫత్‌కు ఎలాంటి ప్రమాదముండదు."

**ఉత్తమ సద్గుణములు:**

పిల్లల శిక్షణలో భాగంగా తమ పిల్లలను ఉత్తమ సద్గుణములతో తీర్చిదిద్దుట తల్లుల బాధ్యత. అబద్ధముతో దూరముండుటయే కాక ద్వేషము కలుగవలెను. మాటల ద్వారా ఉపదేశము సరిపోదు. తాను స్వయంగా కూడ సత్యముతో కూడిన ఆదర్శము చూపవలెను. ఆటలు, హాస్యముగా కూడ ఎన్నడు అబద్ధము మాట్లాడకూడదు. పిల్లల్లో మర్యాద వుండవలెను. పరస్పరం ప్రేమానురాగము, సత్ప్రవర్తనతో వ్యవహరించవలెను, మృదువుగా, పవిత్ర భాషలో మాట్లాడవలెను. సహనము, ఓర్పు కలిగించుకోవలెను. బలమైన సంకల్పము, పేదల సహాకారము, దుఃఖము దూరము చేయు అలవాటు, పెద్దల గౌరవము, వినయ, విధేయత ఈ సద్గుణములన్నియు బాల్యములోనే కలిగించబడవచ్చును. వీటిని అలవర్చుకొనుట తమ ఇండ్ల నుండి ప్రారంభించవలెను. ఎందుకనగా అధికుల ప్రవర్తనలను తల్లిదండ్రులే చెడగొడుతారు. దుష్ప్రవర్తన చాలా ఘోర పాపముగా మారుతుంది. ఎందుకనగా దుష్ప్రవర్తకుల గురించి స్వర్గమును ఊహించలేము.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హు ఇట్లనిరి.

"పిల్లలు సత్సంగము, సత్య సమావేశములను అవలంభించనంత వరకు ఎంత ప్రయత్నించినా తమ పిల్లలను తల్లిదండ్రులు దుష్ప్రవర్తనల దుష్ప్రభావాల నుండి రక్షించలేరు. తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనలను చక్కదిద్దుటకు సత్సంగము చాలా లాభదాయకము, ఉపయోగకరముగా వుండును. నిస్సందేహంగా వారి మంచి శిక్షణతో పిల్లల్లో మంచి ఆలోచనలు కలుగును. పిల్లల ఉత్తమ శిక్షణతో పాటు మంచి మిత్రుత్వము లేనిచో ఆ చెడు మిత్రుత్వ ప్రభావము శిక్షణ ప్రభావమును ఎంత బలహీనపర్చుననగా ఆ శిక్షణ వున్నా లేకున్నా సమానమే అగును. బాల్యములో చెడు మిత్రుత్వము ఎటువంటి అలవాట్లు పుట్టించుననగా భవిష్యత్తులో జీవితాంతం వాటిని వదులుకొనుట అసాధ్యమగును."

(అల్ ఇజ్‌హారు సంపుటి 1 పుట 160-161)

కావున మనము ఆచరణాత్మకమైన ఆదర్శమును చూపడంతో పాటు పిల్లలు చెడు స్నేహమును అవలభిస్తున్నారా లేదా చెడు ప్రవర్తనలు కలిగించే ప్రసారాలను చూస్తున్నారేమోనని పిల్లల పర్యవేక్షణ వైపు శ్రద్ధ వహించుట కూడ తల్లులమైన మన బాధ్యత. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహు ల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

"నిశ్చయముగా అహ్మది బాలికల తల్లులు తమ బాధ్యతలను అర్థము చేసుకున్నవారైనచో, నేడు మీరు తమ కర్తవ్యములను సరిగ్గా నిర్వర్తించు వారైనచో, మీ మాటలు, చేతలలో ఎలాంటి వ్యత్యాసము లేకున్నచో, మీ ప్రతి మాట సృతము, కేవలం సత్యముపై పునాది వేయునదైనచో అహ్మదియ్య జమాఅత్ భావి తరాలు అల్లాహ్ తఆలాతో అనుబంధము కలిగిన తరాలగును. **ఇన్ షా అల్లాహ్**. తమ ఈ స్థాయిని ఎల్లప్పుడు తమ మెదడ్లలో గుర్తుంచుకోండి. తమ ప్రార్థనలు, తమ ఆచరణల గొప్ప ప్రమాణాలను పొందుటకు ప్రయత్నించండి. పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశములన్నిటిని ఆచరించుటకు కృషి చేయండి. సదా పుణ్యములను ఆచరించడంతో పాటు పుణ్యములను బోధిస్తుండండి. చెడులను వీడండి. అనంతరం తమ పరిసరాలలో చెడులను నివారించువారిగా మారండి. సమాజములో కూడ దుష్టత్వములు వ్యాపించకుండా చూడండి. పరస్పరం సత్ప్రవర్తనతో వ్యవహరించండి. తమ వివాదములు, కోపములను మరచిపోండి. సాధారణంగా స్త్రీలు అధిక కాలము వరకు వివాదములను తమ మనసులలో పెట్టుకుంటారని అనబడుతుంది. మీ హృదయములలో కోపము, కుట్రలు పాతుకుపోయినచో ఇటువంటి హృదయములలో అల్లాహ్ తఆలా ఎన్నడు అవతరించ డు. ఇటువంటి హృదయములు గల వారి ప్రార్థన ప్రమాణములు అల్లాహ్ తఆలా ఆశించిన స్థాయికి తగ్గట్టుగా వుండవు." (స్త్రీల జల్సా సాలానా ఆస్ట్రేలియా 2006, అల్‌ఫజ్ల్ ఇంటర్నేషనల్ 12 జూన్ 2015)

కావున నా ప్రియమైన సోదరీమణులారా!

మనమందరము తమ తమ బాధ్యతలను గుర్తించి, నడుము బిగించుకోవలెను. తమ శక్తి యుక్తులను మొత్తం వినియోగిస్తు దుఆలతో పాటు శిక్షణ, సంస్కరణ పనిలో లీనము కావలెను. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె రహిమహుల్లాహు తఆలా ఇట్లనిరి.

"నేడు మీరు తల్లులుగా మారినారు. కావున తమ పరిసరాలలో, తమ పరిధిలో దేవుని ప్రేమ రంగులను పూరించుటకు ప్రయత్నించు శక్తి అల్లాహ్ తఆలా ఇప్పటికి మీకు కల్పించాడు. ఒక వేల మీరు ఇప్పటికి తల్లులుగా కానిచో నేటి నుండే పవిత్ర మార్పులు కల్పించుకోండి. తద్వారా మీరు తల్లులు కాక ముందే దేవునితో ప్రేమ కలిగిన వారిగా మారవచ్చును. మీ కొంగులో పెరుగుతున్న చిన్న బాల బాలికలు, మీ చేతులలో ఆడుతు యవ్వనమునకు చేరుతున్న లేదా చేతులలో పాలు త్రాగి యువ వయసుకు చేరుతున్న వారికి ఈ బాల్య వయసులోనే దేవుని ప్రేమ జోల పాటలు వినిపించండి. దేవుని ప్రేమ వారితో మాట్లాడవలెను. తర్వాతి దశలన్నియు సులభమగును.....మీరు మారనిదే మీ సంతానము మారదు. మీరు దైవ కాంతితో ప్రకాశించనంత వరకు మీ సంతాన యదలు దేవుని జ్యోతితో పూరించబడవు....చూడండి! మీరొక క్రొత్త శతాబ్దపు ఆరంభములో నిలిచి యున్నారు. (9వ పేజిలో చదువుము)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz